శ్రీ జి. వి. సుధాకరరావు:— జైపాల్‌రెడ్డిగారు సమాధానం సరిగ్గా అర్థం చేసుకొన్నట్లు లేదు గ్రెనైట్ వాడే దానికి గ్రెనైట్ వాడుతున్నాము. గ్రెనైట్ అవసరం లేనిచోట్ల నాపరాయి వాడుతున్నాము. సి.ఇ. రిపోర్టు కావాలంటే టేబుల్ మీద పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను.

## MATTERS UNDER RULE 329

re: Widespread attack of pests (Doma Tegulu) for the paddy crop all over the delta areas.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, ఈ తీర్మానం 6వ తేదీన ఇస్తే ఇప్పుడు వచ్చింది. అక్కడ అంతా సర్వనాశనం అయిపోయింది. బతకని బిడ్డ బారెడు అన్నట్లు- ఈ సంవత్సరం రెండవ పంట చాలా బాగుంది. 80 లక్షల టన్నులు వస్తుందని రాజారాంగారు బడ్జెటులో చెప్పారు. చాలా ఆందోళనగా ఉంది. ఈ శాఖ ఉద్యోగులు డైరెక్టరేట్ వారు ఎవరూ పోయి ఇంతవరకు దానిని చూడలేదు. మంత్రి వచ్చి చూశారనుకోండి, పంట అంతా పాడయ్యే పరిస్థితులలో ఉంది, యావత్ మొదటి పంట అంతా తీసుకు వచ్చి ఈ పంటలో పెట్టారు. నగలు కూడ తాకట్టు పెట్టి తీసుకువచ్చి పెట్టారు. ఎవరైనా పోయి చూస్తే తెలుస్తుంది. రెవిన్యూ శాఖ వారు ఇక్కడ పంట పోయిందని అక్కడ జెండాలు కడుతున్నారు, ఒక ప్రక్క రైతులు పంట పాడై పోయిబాధపడుతుంటే రెవిన్యూ మాకు శిస్తులు కట్టండి అంటున్నారు...

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు ఇప్పుడు సభలో లేరు, దీనిని తరువాత తీసుకుందాము.

Sri E. Ayyapu Reddy:--We will answer it tommorrow.

శ్రీ బి. నిరంజనరావు: —(పాడైపోయిన మొక్కల్ని చూపిస్తూ) చూడండి ఎలా నాశం అయిపోయిందో. ఇది చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ పి. సుందరయ్య:— మంత్రి ఎందుకు లేరు ? మీ అనుమతి తీసుకున్నారా? ఏ పరిస్థితులలో అబ్సెంట్ అయ్యారు? దోమ కాటు వల్ల పంట పోతున్నదని ఇది వరకే చెప్పారు వారు ఏ పని ఉండి ఇక్కడకు రాలేదు. వారు ఇలా చేస్తే ఏమి బాగుంది ?

Sri E. Ayyapu Reddy :—Sir, I will get the information within half-an-hour.

Mr Speaker : — We are not lucky.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి - మీకు మా అభ్యంతరం చాలాసార్లు చెప్పాము. There must be some deference.

మిస్టర్ స్పీకర్ :—మీరు అభ్యంతరం తెలుపలేదు. మేమే అభ్యంతరం తెలిపాము దాని గతి కూడా అలాగే ఉంది.

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, మంత్రిగారు లేరు. మేము ఇదివరకు చెప్పినప్పుడు మీరు పాయింట్ అప్హెల్డ్ చేశారు అయినా ఇది కొనసాగుతూనే ఉంది. ఇది అసెంబ్లీకి గౌరవమా? డిగ్నిటీ ఆఫ్ ది హౌస్‌కి ఇది భంగకరము 10-20 a.m.

Mr. Speaker:—Any way we will consider that.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— పాయింటు ఆఫ్ ఆర్డరు సార్. ఇది అపోజిషన్‌కో, రూలింగు పార్టీకో సంబంధించిన సమస్య కాదు. It is concerning to the respect of the House. ప్రతిసారి ఈ విధంగా మంత్రులు -ఇదివరకు ఒకసారి జరిగింది. Yon have to pull up the Ministers and the Government on this basis. ఎందుకంటే ఈ హౌస్ ఎందుకు ఉంది. It is for Members to bring forth their difficulties before this House and get answers for them కాబట్టి దీనిని సీరియస్‌గా మీరు వ్యూ చేసి ఒకసారి మినిస్టర్‌కి వార్నింగు ఇస్తారా? ఇవ్వవలసిందని చెప్పి కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పూల సుబ్బయ్య —అలవాటు అయిపోతే గ్రహపాటు రాకుండా మనము తప్పనిసరిగా పెద్ద చర్య తీసుకోవాలి.

మిస్టరు స్పీకరు :— పొరపాటు, గ్రహపాటు, అలవాటు. అ ల వా టు ఆఖరిది ముందుది కాదు.

శ్రీ పూల సుబ్బయ్య :—మీరు పులవ్ తప్పకుండా చేయాలి.

Smt. T. Lakshmikanthamma .— You are the protector of the rights of the Members of the House

Sri S. Jaipal Reddy —We all support the stand taken by Smt. Lakshmikanthamma.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—లీడర్ ఆఫ్ ది హౌస్‌కి చీమ కుట్టినట్లు లేదు,

... విరేంద్ర రెడ్డి — ... ఫోను ద్వారా ... ఇవ్వాలి. ... మా ... ఆయన ... ఉండటాడు.

Sri E. Ayyapu Reddy:— I have asked that an immediate message to be sent to him to find out

శ్రీ పి. సుందరయ్య — ఆయన హైదరాబాదు సిటీలోనే ఉన్నారా, లేకపోతే బెజవాడ ఆయన నియోజకవర్గానికి వెళ్ళారా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— లేదండి నిన్న నేను హైదరాబాదు సిటీలోనే చూచినట్లు గుర్తు.

శ్రీ పి. సుందరయ్య :— ఇది మరీ అన్యాయం. హైదరాబాదులో ఉంటూ శాసనసభ జరుగుతూ ఉంటే వచ్చి ప్రశ్నలను పేపర్లు చూసుకోకుండా .

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఆయనను కూడా విన్న తరువాత ... ఏ కారణాల వల్ల ...

శ్రీ పి. సుందరయ్య :— మేము వినవలసిన అవసరం లేదు. స్పీకరు అనుమతి లేకుండా, మీ అనుమతి లేకుండా .. .. ...

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal Reddy:—If this has happened for the first time we can give benefit of doubt to the accused. The Minister now is an accused, is in the dock, ofcourse he is not present; he is in the dock, in absentia. ఈ పరిస్థితులలో మీరు ఎన్నోసార్లు వార్నింగ్సు ఇచ్చారు. అన్నిసార్లు అపాలజీచెప్పారు. This is not the time for us to seek apology. It is time for us to pronounce judgment of punishment.

Mr. Speaker:— I will consider what should be done. Now we will go to the next one.

re: Closure of APCO Weaving Centre, resulting in Unemployment

Minister of State of Textiles (Sri G. Nageshwara Rao):—The number of workers affected by the closure of 12 production centres by Andhra Pradesh State Handlooms Weavers Co-operative Society, Limited is 1180 and not 2000 as mentioned in the notice No, doubt, these production centres were originally started during the years 1954, 1955, and 1956 by the former Regional Apex Societies. But in view of the fact that the basic objective of Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited is to encourage production of handloom cloth by the primaries and to assist them in marketing the cloth produced by primaries taking up production activity by the

Apex Society itself is contrary to its main objective. This apart diverting credit given by the Reserve Bank of India for procurement and marketing of handloom cloth, for the production work is objectionable and detrimental to its main activity. The Reserve Bank of India also is reported to have taken objection for this diversion. Hence the management of Andhra Pradesh State Handloom Weavers Cooperative Society Limited has taken a decision on 17-8-1979 to close the production centres permanently after observing all the formalities under Industrial Disputes Act to enable the Apex Society to concentrate on procurement and marketing of cloth produced by the primary weavers Cooperative Societies. The closure of production centres became a finality on 31—1—1981.

Out of 1180 workers, 799 persons have already recived retrenchment compensation and gratuity at the rate of one month's pay for every year of service. Roughly an amount of Rs. 12 lakhs has been paid to those workers against a total commitment of Rs. 15.5 lakhs.

To help the workers thrown out of employment due to closure of the centres, Government have decided upon the following course of action:

1. The displaced workers of the closed model weaving centres shall form into Co-operative Societies or Join as members in the already existing Co-operative Societies.

2. The Director of Handlooms and Textiles shall make available to the Societies, working capital, and Andhra Pradesh State Handloom Weavers Co-operative Society limited authorities will procure all the cloth produced by the proposed societies by giving them production programme.

3. The Andhra Pradesh State Handloom Weavers Co-operative society Limited will make available some temporary advances of conversion charges to the proposed societies for a period of three to six months.

4. The Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited will get the Pedal looms and frame looms repaired so as to enable the workers to carry on the work unhindered.

The workers at Siddipet, Narayanapet, Warangal and Hyderabad (Karwan) centres have applied for registration of Weavers Co-operative Societies for them. Information from the other centres has not been received as yet. After registering the Societies, the Director of Handlooms and Textiles will sanction loan to the members, towards share capital contribution. The District Co-operative Central Banks will provide working capital loans. The Andhra Pradesh State Handloom

Weavers Co-operative Society Limited will issue production programme to those societies and sanction temporary advance for conversion charges. The Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited will also get the Pedal looms and frame looms repaired to put them in working condition and give them to the Co-operative Societies of these workers.

To sum up the Director of Handlooms and Textiles and Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited are doing every thing possible to help these workers to engage themselves gainfully. It is not possible for the Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited to reopen the production centre, for the reasons mentioned already.

(శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్ష మహాశయా, [illegible] చేనేత పరిశ్రమ రాష్ట్రంలో 2 వేల మంది అని మేమంటే మంత్రిగారు 1,80 మంది అని సెలవిచ్చారు, సంతోషం. వీరిని రిట్రెంచ్ చేయకనే, ఈ [illegible] యూనిట్స్‌లో పని చేస్తున్న వారిని రిట్రెంచ్ చేయకపోతే [illegible] చేసుకున్న [illegible] మొదటే ఎందుకు అవలంభించలేదు. [illegible] రిట్రెంచ్ అయి, మోడల్ యూనిట్స్ క్లోజయి ఒకేసారి ఈ [illegible] మెంట్ నష్టం వాటిల్లింది. అందుకని, ఇప్పుడయినా కోపరేటివ్ సొసైటీలు రిజిస్టేషన్ మొదటి [illegible] వారికి పోకుండా వీరిని రిట్రెంచ్ కాకుండా [illegible] రిట్రెంచ్ కాలేదని [illegible] యూనిట్స్ కోపరేటివ్ ఏపెక్స్ బాడీతో నే [illegible] వారిని నిలబెట్టే [illegible] అవలంభిస్తారా?

శ్రీ జి. నాగేశ్వరరావు:— నేను చెప్పాను. వారిని రిట్రెంచ్ చేయడం కాదు. ఆక్చువల్‌గా [illegible] ఫార్మేషన్‌కు ముందు తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రములో వేరు వేరు బాడీస్ ఉన్నాయి. వాటిలో ట్రెయినింగ్ [illegible] తరువాత ఆప్కో ఏర్పడినప్పుడు [illegible] వచ్చారు. [illegible] చేసింది. ఆప్కో మెయిన్ ఆబ్జెక్టు [illegible] to market the products produced by the Primaries ఇప్పుడు [illegible] నడిపిస్తే ప్రైమరీ సొసైటీస్‌కి డైరెక్టుగా ఆప్కో [illegible] పుట్ చేసినట్లు అవుతుంది. కనుక ఆప్కో మేనేజి [illegible] యూనిట్స్ చేయడానికి డిసైడ్ చేసి వాటిని క్లోజ్ చేసింది. [illegible] రు. 15 లక్షలు కాంపెన్సేషన్‌కు రు. 12 లక్షలు ఇవ్వడం జరిగింది. అందుకే వేరే గెయిన్‌ఫుల్ ఎంప్లాయిమెంటు ఇప్పుడు [illegible] చేసి వారు ప్రొడ్యూస్ చేసే క్లాత్‌ను కొని వారికి కావలసిన మెటీరియల్ [illegible] వారికి అన్ని రకాల సౌకర్యాలు చేయడానికి APCO is trying its best

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఇప్పుడున్న ఈ వీవింగ్ సెంటర్సు గత 25 సంవత్సరాలుగా వున్నవి. ఇప్పుడు కొత్తగా వచ్చినవి కాదు అంతకు ముందు రీజనల్ సెంటర్స్ ఉన్నమాట నిజమే. 10 30 a m.

When they were absorbed into APCO all these things become inherited to the APCO also ఆప్కోకు సంబంధం లేదని చెప్పడం కుంటి సాకే అవుతుంది. ఇక రెండవది ఏమిటంటే ఈ 100 మందితో లేక 2000 మందినో రిట్రెంచ్ చేసిన సందర్భంలో లేబర్ మినిష్టరుగారు ఆనాడు ఉండే హ్యాండ్‌లూం మంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఈ సెంటర్స్‌ను తిరిగి కొంతకాలం ఓపెన్ చేసేందుకు ఒప్పుకొన్నప్పటికీ తిరిగి ఓపెన్ ఎందుకు చేయలేదు ?

శ్రీ కొరటాల సత్యనారాయణ .— నేను ఇంతకుముందు ఈ విషయంలో ఒక క్వశ్చన్ ఇచ్చాను ఈ మోడల్ వీవింగ్ సెంటర్స్ అన్నవి ఆధునిక మగ్గాలపై ఆధునిక పద్ధతులలో తర్ఫీదు ఇచ్చి చేనేత పరిశ్రమలు అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడినటువంటివి. కాని వాటిని మూసివేయడం వల్ల అవి ఏ ఉద్దేశం కోసం ప్రారంభించబడ్డాయో దానికే విఘాతం ఏర్పడుతుంది. కాబట్టి మంత్రిగారు పునరాలోచించి వాటిని తిరిగి ప్రారంభించాలి ఏదో కొంతకాలం పాటు వీటిని సాగిస్తామన్నారు. ఇవి మోడరనైజేషన్ కోసం ఉద్దేశింపబడినవి. ఏ ఇతర రాష్ట్రాలలోనూ వీటిని క్లోజ్ చేయడం జరగలేదు. వీటికి ప్రాధాన్యత ఉంది కాబట్టి తిరిగి కొనసాగించే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు :— చేనేత కార్మికులకు సహాయం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం 20 అంశాల కార్యక్రమంలో కూడా చేనేత పరిశ్రమకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. చేనేత పరిశ్రమకు ఎప్పుడూ లేని విధంగా ఈసారి బడ్జెట్‌లో 3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. వారు చెప్పినట్లు ఈ మోడల్ వీవింగ్ ట్రైనింగ్ సెంటర్స్ అన్నవి ఏ 15 సంవత్సరాల నాడో ఆవిర్భవించినవి. అయితే ఇన్‌హెరిటెడ్ లెగసీగా ఆప్కో ఆ రెస్పాన్సిబిలిటీ తీసుకోమంటే ఆప్కో యొక్క ప్రైమరీ ఆబ్జెక్టివ్ ఏమిటంటే it is mainly for marketing the products produced by the Primary Societies. అందువల్ల డైరెక్టు కాన్‌ఫ్లిక్టు వస్తుంది కనుక APCO Management took a decision. అది కంప్లీట్ అయిపోయింది కనుక ఇప్పుడు చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ సి. దాస్ :— అధ్యక్షా. జయపాల్‌రెడ్డిగారు చెప్పినట్లు లేబర్ మినిష్టరుగారి ముందు టెక్స్‌టైల్ మినిష్టరుగారితో సమావేశం జరిగింది వాస్తవమే. అయితే కాంపెన్సేషన్ ఎవరైనా తీసుకోకపోతే వాళ్ళకు పని కల్పించడానికి తిరిగి కొన్ని సెంటర్స్ రి-ఓపెన్ చేయవచ్చునని అనుకొన్నాం. అయితే 15 లక్షలు కాంపెన్‌సేషన్స్ ఇవ్వవలసిఉంటే వాళ్ళు ఇప్పటికే 12 లక్షలు తీసుకొన్నారు, ఇంకో 3 లక్షలు మాత్రం మిగిలి ఉంది. కాబట్టి వారు చెప్పింది ఉత్పన్నం కాదు. మొదట ఈ మోడల్ యూనిట్స్ పెట్టేటప్పుడు టెక్నాలజీని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశంతో పెట్టడం జరిగింది. 1974 లో రిజర్వ్ బ్యాంకు

వారు ఈ యూనిట్స్‌కు డబ్బు ఇవ్వడానికి వీలులేదని చెప్పారు. కాని తరువాత కూడా వాటిని కంటిన్యూ చేయడం జరిగింది. అయితే తిరిగి 1979 లో రిజర్వు బ్యాంకు వారు ఏమి చెప్పారంటే వాటికి ఇవ్వడానికి వీలులేదు. వాటిని క్లోజ్ చేయమని చెప్పినా కూడా ఇంకా నడుపుతున్నారు కాబట్టి క్లోజ్ చేయమని డైరెక్షను ఇచ్చినందువల్ల వాటిని క్లోజ్ చేయడం జరిగింది అందువల్ల ఈ సొసైటీస్ అన్నింటినీ అబ్జార్బు చేయడం జరిగింది అందువల్ల ఈ సొసైటీస్ అన్నింటినీ అబ్జార్బు చేసుకొని రాష్ట్రంలో మిగతా ప్రాథమిక సంఘాలు ఏ విధంగా పని చేస్తున్నాయో అదే విధంగా వీటి విషయంలో అప్పులు ఇవ్వడం గాని, అపో టెక్నాలజీని ఇంప్రూవ్ చేయడానికి గాని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విషయం అప్పుడు జరిగింది గనుక, టెక్స్‌టైల్ మినిష్టరు అని వారు అన్నారు కనుక ఇదే చెప్పవలసి వచ్చింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—లేబర్ మినిష్టరుగారితో జరిగిన సమావేశంలో ఈ ప్రొడక్షన్ సెంటర్స్‌ను తిరిగి ఓపెన్ చేయించి కొంతకాలమైనా వాటిని నడిపించాలని నిర్ణయం తీసుకొన్నట్లుగా మంత్రిగారు ఒప్పుకొన్నారు. వారు ఇంకా ఏమి చెపుతున్నారంటే వాటిని క్లోజ్ చేసినప్పుడు ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టు క్రింద వారికి 15 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకొని 12 లక్షలు ఇచ్చివేయడం జరిగిందన్నారు. వాళ్ళు ఉద్యోగాలను కోల్పోయి అన్నం లేకుండా అలమటిస్తున్నప్పుడు డబ్బు తీసుకోవడం పొరపాటా? మా పాయింట్ ఏమిటంటే గత 25 సంవత్సరాలుగా ఈ సెంటర్స్ ఉన్నాయి. ఇప్పుడు ఏ విధంగా ఉంది అంటే the primary objective is to market and run the industry. అలా ఉంది. ఇక రెండవది ఏమిటంటే గత 25 సంవత్సరాలుగా వారి ఎంప్లాయిమెంట్ లో ఉన్నవాళ్లను వాళ్లే తీసివేస్తే ఇక ప్రైవేట్ సెక్టారు వాళ్లు ఏ విధంగా చేస్తారు? అందువల్ల తిరిగీ రెప్యూ చేయవలసిన అవసరం ఉంది. ఎవరైతే డబ్బు తీసుకొన్నారో వాళ్లు తిరిగి ఇచ్చినట్లయితే వాళ్లను ఉద్యోగాల్లోకి తీసుకొంటామని వారు ఇంకో మాట కూడా చెప్పవచ్చు. Therefore, I urge upon the Government to reopen the Centres.

(Mr. Speaker in the Chair)

శ్రీ జి. నాగేశ్వరరావు :—15 లక్షలకుగాను వాళ్లకు 12 లక్షలు ఇచ్చిన విషయం బాగానే ఉందని చెప్పారు జయపాల్ రెడ్డిగారు. అయితే వాళ్లను రీ-హెబిలిటేట్ చేయడానికి కూడా మేము తీసుకొంటున్న చర్యలగురించి చెప్పాము. వాళ్లకు కావలసిన వర్కింగ్ కేపిటల్ ఇస్తామన్నాము. వాళ్లు ట్రైయిన్డ్ పీపుల్ కనుక వాళ్లు తయారుచేసిన ఫ్యాబ్రిక్స్ 100 పర్సెంట్ ఆపో కొంటుంది, వాటిని మార్కెట్ చేసి వాళ్లకు డబ్బు పే చేస్తుంది. అట్లాగే ఈలోపల సెటిల్ డౌన్ కావడానికి 3 లేక 6 నెలలు కన్వర్షన్ ఛార్జెస్ ఏమైనా హెల్పు కావాలంటె అదికూడా ఇస్తామన్నాము. అంతేకాకుండా షెడ్ లోన్స్, ఫ్రేమ్ లోన్స్ మొదలైనవి ఇవ్వడం, ఇప్పుడు ఉన్నవాటిని రిపేర్ చేయించి ఈ సొసైటీలకు ఈజీ టర్మ్స్‌మీద కూడా ఇస్తామని చెప్పాము. ఆ రకంగా వర్కర్స్‌ను

రీ-హాబిలిటేట్ చేస్తాము తప్ప ఎక్జిస్టింగ్ యూనిట్స్‌ను నడపడం సాధ్యం కాదు.

(2) Obtaining additional 2 TMC of water to Sriramsagar Project from Jayakwadi Project (Maharashtra)

Sri G.V. Sudhakara Rao : —In the Water Management Workshop held in the Office of the Chief Engineer, Sriramasagar Project on 6-6-1980, it was decided to release water (i) for Khariff season from 30-6-1980 to 15.11.1980 and (ii) for Rabi season from 1-10-1980 to 15-3-1981 and that the Kakathiya Canal would be closed from 16-3-1981 to the end of June, 1981 for completing the construction work on Intake Chamber in the Reservoir bed which was taken up 2 years back. The Administrator, Command Area Development Department, Jagtial was also requested to stick up to the above programme and give due publicity in the Command Area.

The farmers were informed well in advance in the month of October, 1980 itself, through printed phamplets in Telugu and distributed among the farmers in addition to giving publicity through tom tom etc., in the villages. The farmers were also informed during the tours of field officers of C.A.D. Department about the water for I.D. crops only under the canals during Rabi and about the closure of canal by 15-3-1981.

Representations were received from the ryots of 80 villages of Jagtial by the Chief Engineer, Sriramsagar Project urging that in order to save the standing crop, the canal may be kept open upto end of March, 1981. The Chief Engineer Sriramasagar Project had reported earlier that the ryots have grown paddy in I.D. areas and groundnut very late. At the tail-end and the extra standing crop is as follows :

| | | |
|---|---|---|
| 1. | Paddy 2nd crop | 26,500 acres |
| 2. | Groundnut | 7,500 ,, |
| 3. | Maize | 7,500 ,, |
| 4. | Sesame | 6,280 ,, |
| 5. | Sugarcane | 3,500 |
| 6. | Cotton | 400 ,, |
| | Total : | 51,680 acres |

In the latest report, the Chief Engineer Sriramasagar Project has reported that an area of 25,370 acres of paddy has been grown under tanks, kuntas and wells. In addition, about 7,700 acres of paddy has been grown under the canal, eventhough the ryots had been informed not to grow paddy unnder the canal in the 2nd crop. As per the cropping pattern notified, the farmers were assured of supply

re Obtaining additional 2 TMC of water to Sriramasagar project from Jayakwadi Project (Maharashtra).

of water for only I.D. crops and accordingly wettings were being given so far.

Here, it is to be made clear that in 2nd crop, paddy is grown in I.D localised areas which is against the localised cropping pattern. The Maize and groundnut which are at the tail end of the distributories is sown late and require water upto and beyond March, 1981. Sessame is grown as 3rd crop after harvesting the 2nd crop.

The Reservoir level at Sriramsagar Dam on 10.3.1981 was 1035 00 with a gross capacity of 3.658 TMC and a net capacity of about 1 TMC after deducting for silting. With the available capacity in the reservoir and the present drawals of 1600 cusecs in the Kakathiya canal and 700 cusecs for the Khanapur channel, it will be possible to give water upto 18-3-1981 only and not beyond that date. The avilable water in the Sriramasagar Project will not besufficient for release upto 31-3-1981 as represented by the ryots of 80 villages of Jagtial.

This Government contacted the Government of Maharashtra on 11th/12th March, 1981 for release of some water from Jayakwadi Project to augment the supplies. The text of telex is as follows:

" In pursuance of my Telephone conversation I am to request you to kindly release some water from Jayakwad Project as the flows in Godavari in the lower reaches of Jayakwad are very much below the expected average levels and our crops about thirty thousand acres are faced with prospects of withering away (stop) the state is now literally in the grip of drought (stop) My Govt. And the people will be highly grateful to you and your Chief Minister for the timely relief (stop) kindly come to our rescue (stop) please communicate your approval by wire (stop) awaiting anxiously your favourable response (stop) "

In reply, the Government of Maharashtra have regretted their inability to supply water to Sriramasagar Project. The text of telegram received from the Govt. of Maharashtra is as follows:—

"Re-yourtel of eleventh march (.) There is shortage of water in Jayakwadi lake this year due to committed hotweather irrigation Secondly a bund constructed on Godavari river for supplying water to Parli thermal Power Station will get breached if water is left down from Jayakwadi lake resulting in closing down of power station (.) Sincerely regret inabiliy to release water from Jayakwadi (.)"

re. Enhancement of Godavari Barrage Cess From Rs. 50 to Rs. 150.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఒప్పుకోలేదు అని చెప్పారు స్టాండింగ్ క్రాప్ పోతుంది కనుక తిరిగి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—మన గవర్నమెంట్ యిచ్చిన టెలిగ్రామ్‌లో స్టాప్‌లు ఉన్నాయి అదే వారి దృష్టిని ఆకర్షించిందా?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇది ఫుల్‌స్టాప్ కాకుండా, కామాగా ట్రీట్ చేసేందుకు తిరిగి వారితో మాట్లాడుతారా?

re: Enhancement of Godavari Barrage Cess from Rs 50 to Rs 150

శ్రీ పూల సుబ్బయ్య :—గోదావరి బారేజ్ సెస్ ఎన్‌హాన్స్‌మెంట్ గురించి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించినది. ప్రారంభంలోనే దీనిపైన పెద్ద ఆందోళన వచ్చినది. ఆ తరువాత రైతాంగం కొంతవరకు భరిస్తాము అని చెప్పారు 25 రూపాయలు ఎకరాకు అన్నారు. తరువాత 25 నుంచి 50 రూపాయలకు పెంచారు ఇది 5 సంవత్సరాల వరకే నన్నారు. 5 సంవత్సరాల కాలం తరువాత 7 సంవత్సరాలు అయింది. మరల పొడిగించారు. ఆ విధంగా గోదావరి రైతాంగానికి చాల ఆర్థిక భారం పెట్టారు. 50 రూపాయలు అలాగే ఉంచలేదు. 50 నుంచి 150 రూపాయలకు పెంచారు. దానిపైన యిటీవలనే వందల సంఖ్యలో పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల రైతాంగం రావడం, ముఖ్యమంత్రిగారికి, కన్‌సర్న్‌డ్ మంత్రిగారికి మెమొరాండం యివ్వడం జరిగింది పెంచిన సెస్సును ఆపు చేయాలి దానికి ఒక పరిమితి అంటూ ఉండాలి. ఊరికే పెంచుకుంటూ పోవడం న్యాయం కాదు. దీనిపై ఎలిగేషన్సు కూడా వచ్చాయి మేము ఇచ్చిన డబ్బును సక్రమంగా ఖర్చు చేయలేదు, దుర్వినియోగం చేసారని రైతులు చెబుతున్నారు. దుర్వినియోగం జరిగిన దానిపై ప్రభుత్వం ఎంక్వైరీ చేయించాలి. పెంచిన దానిని తగ్గించాలి. కాల పరిమితి విధించడం జరుగలేదు లేకపోతే చిలికిచిలికి గాలివానగా తయారై రైతాంగాన్ని ప్రభుత్వమే ఆందోళనకు నెట్టినట్లు అవుతుందని చెబుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు :—గోదావరి బరాజ్ సెస్సు బిల్లును మొదట ఇంట్రడ్యూస్ చేసినప్పుడు బ్రహ్మానంద రెడ్డి గారు ప్రభుత్వం తరపున కొన్ని ఎష్యూరెన్సెస్ ఇచ్చి ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఇంట్రడక్షన్‌కు ముందే రైతు సభ జరిపి అందులో తీర్మానాలు తీసుకుని చేయడం జరిగింది. ఎకరానికి రూ. 50. లు తప్ప ఇతర వసూళ్ళు చేయము అని హామీ ఇచ్చారు. అది కంట్రిబ్యూషనే తప్ప సెస్సు కాదు. దానిని ఒక సారి ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. మొన్ననే ఇంట్రడ్యూస్ చేసే ముందు మా పార్టీలో డిస్కస్ చేయాలని అనుకున్నాము. బిల్లు చర్చకు వచ్చే ముందు దీని విషయమై ప్రభుత్వం సానుభూతితో పరిశీలన చేస్తారనే అభిప్రాయం ఉంది కనుక ఈ విషయమై ప్రిన్సిపిల్ చేసి మంత్రిగారి చేత కమిట్ చేయించడం మంచిది కాదేమో అనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :— కమిటీ వాళ్ళుంటా ఏమైనా చెప్పండి.

Sri G. V. Sudhakar Rao:—Originally, Advance Betterment Contribution at the rate of Rs. 50 per acre has been proposed to be collected from the owners of the land under Godavari Barrage Project under Section 3-A of the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Act, 1955. It was expected to collect an amount of about Rs. 5.00 crores to meet a part of the cost of the Project estimated at Rs 26.59 crores originally. An amount of Rs. 4,18,11,103 has been collected upto 31-1-1981. Now, the cost of the Project has gone upto Rs. 60.00 crores due to escalation in prices. To meet the increased cost of the Godavari Barrage Project, Government have decided to raise an additional sum of Rs. 10.00 crores over and above Rs, 5 00 crores already levied as advance Betterment Contribution. For this purpose it has been decided to enact a separate Legislation. It is proposed to levy a Tax in the form of Barrage cess at Rs. 150/- per acre to be collected from the owners of the land in five equal instalments. The amount already collected as Advance Betterment Contribution will however be set off against the Barrage Cess to be collected under the proposed Legislation.

2. A Bill providing for the levy and collecion of Barrage Cess on the lands under the Godavari Barrage Project at the rate of Rs. 150 per acre has been introduced in the Legislative Assembly on 29-9-1980 through Legislative Assembly Bill No. 28 of 1980. The need for the levy of the cess at the enhance date is expraired at the statement of Objects and Reasons appended to the Bill.

3. The Leaders of the Opposition parties presented a Memorandum to the Chief Minister in October, 1980 requesting among others for the abolition of the Barrage Tax. There have been representations from the general public also.

4. Government have constituted a Special Committee to go into the question of (a) extending Drainage Cess beyond December, 1979, (b) levy and collection of Godavari Barrage Tax and (c) levy and collection of Special Land Tax with the following Members:

(1) Minister (Roads & Buildings)

(2) Minister (Law)

(3) Minister (Finance)

(4) Minister (Agriculture)

(5) Minister (Medium Irrigation)

(6) Minister (Major Irrigation)
(7) Minister (Revenue)
(8) Sri Vadda Ranga Rao, M.L.A.
(9) Sri Puchalapalli Sundarayya, M.L.A.
(10) Sri R. Narappa Reddy, M.L.A.
(11) Sri Y. V. Krishna Rao, M.L.C.
(12) Sri Vadde Sobhanadreeswara Rao, M.L.A.
(13) Sri M. Venkayya Naidu, M.L.A.
(14) Smt. J. Eswari Bai, M.L.C.

Minister Revenue will be the Chairman of the Committee and the Second Secretary, Revenue will be its Convenor Secretary. The Committee is required to submit its report by 31-3-1981. Pending consideration of the Report of Committee and the decision of the Government thereon, Government have directed that the levy and collection of Drainage Cess, Godavari Barrage Tax and Special Land Tax shall be deferred until further orders.

re : Attack of "Doma Tegulu" Pest on Paddy Crop,
all over Detla area.

శ్రీ బి. నిరంజనరావు :— ఈ సంవత్సరం అక్టోబరు, నవంబరు మాసాల్లో రెండవ పంట విషయం చర్చకు వచ్చినప్పుడు కృష్ణా డెల్టాలోని రైతులు చాలా మంది పంట వేయము అని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ చేస్తున్నాము, మనకు ఆహార ధాన్యాలు ఎక్కువ కావాలి కనుక తప్పకుండా రెండవ పంట వేయాలని జిల్లా అధికారులు రైతులకు బలవంతంగా వేయించారు. 12 లక్షల ఎకరాలలో వేసినది రెండు లక్షల ఎకరాల కంటె లేదు. మార్చి రెండవ తారీఖు వరకు పంట బాగున్నది. మొదటి పంటను యావత్తు అమ్మి రెండవ పంటలో పెట్టారు రైతులు. రెండవ తారీఖు నుంచి విపరీతంగా పెస్ట్ వచ్చి పంట యావత్తు నాశనమైపోయింది. వ్యవసాయ అధికారులు వచ్చి చూచి ఏమి తెలియచేసారో తెలియదు కాని ఇక్కడ వ్యవసాయ డైరక్టరేటు నుంచి ఎవరూ వచ్చి చూడలేదు. వేరే పని మీద మంత్రిగారు వచ్చి అక్కడక్కడ చూచారని తెలిసింది. రెండవ పంట వేయడానికి ఎవరికి ధైర్యం చాలడంలేదు. దీనిని జాతీయ విపత్తు క్రింద పరిగణించాలి. నేను ఇటీవల వెళ్ళినప్పుడు చూస్తే పరిస్థితి ఏమిటంటే ఒక ప్రక్క రైతులు పంట పోయి ఏడుస్తుంటే రివెన్యూ అధికారులు శిస్తులు కట్టాలని జెండాలు కట్టారు. మొగుడు పోయి ఏడుస్తుంటే ఎవరో వచ్చి రాళ్ళు వేసినట్లు ఉంది. శిస్తు వసూలు చేయడం అనేది రాష్ట్రానికి అవసరమే. ఎవరూ కాదనరు. ఒక కోటి ఎకరాల్లో పన్నులు వసూలు చేసేటప్పుడు దాళ్వా రైతులుగా ఉన్న ఈ ప్రాంతంలోనే వసూలు చేయాలి అనడం ఏమి సమంజసంగా ఉంటుంది ? ఎకరానికి 30 బస్తాలు వస్తాయి అనుకున్నవి చివరకు 7 బస్తాలు వస్తాయేమో అనుకుంటున్నారు. పంట నూర్చినప్పుడు కాని

ఎంత వచ్చేది తెలియదు. మంత్రిగారు అక్కడకు వెళ్ళి ఇవ్వవలసిన రాయితీలు ఇచ్చి ఎన్.ఆర్.ఇ.పి. క్రింద చర్యలు తీసుకోడం అవసరం. పంటను ఎటాచ్ చేయడం చాలా ఇన్‌హ్యూమన్, బార్బరస్. పన్ను కట్టాలన్నా పంటను అమ్మాలి కదా. పంటను ఎటాచ్ చేస్తే ఎట్లా? వ్యవసాయ మంత్రి రివెన్యూశాఖా మంత్రి వచ్చి చూడాలని కోరుతున్నాను. 150 వేల ఎకరాల్లో 10 వేల ఎకరాలకే సబ్సిడీ ఇస్తే ఎట్లా? వెంటనే మొత్తం రిలీఫ్ ప్రకటించాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఈ రబీ కాలంలో దోమ తెగులు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోను, కొద్దిగా ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోను వ్యాపించిన మాట నిజమే. సహజంగా ఈ జిల్లాలు ఈ వ్యాధికి గురి అయ్యేటటువంటివి. ఈ తెగులు ఈ ప్రాంతాలలో ప్రతి ఏడాది పొడుగునా ఉంటుంది. ఈ తెగులు వ్యాప్తికి ఎక్కువ తేమ, వేడి దోహదం చేస్తాయి. ఇవి మొక్క దిగువ భాగాన రసాన్ని పీల్చివేస్తాయి. ఫలితంగా ఆకులు పండిపోయి, వాడిపోతాయి. మొక్క ఎదగకుండా ఆగి పోతుంది.

2. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం తాలూకు అధికారులంతా కలిసి ప్రతి సీజనులో నియత కాలికంగా లైను రోలింగు సర్వేను, తెగులు నిఘా సర్వేను చేస్తుంటారు. రబీ కాలంలో ఈ తెగులు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఎక్కువగాను, ఇతర జిల్లాలలో తక్కువగాను ఉండినట్లు ఈ సర్వేల వల్ల తెలిసింది. పై జిల్లాలలో వరి నాటిన 5,27,412 హెక్టార్లలో (13,13,530 ఎకరాలు) 1,03,019 హెక్టార్లు (2,57,548 ఎకరాలు) ఈ తెగులుకు గురి అయింది. ఎన్నెన్ని ఎకరాలలో వరి నాటింది, తెగులు సోకింది, నివారణ చర్యలు తీసుకున్నదీ. ఆ వివరాలు జిల్లా వారిగా దిగువ ఇవ్వబడ్డాయి.

(విస్తీర్ణం ఎకరాలలో)

| జిల్లా పేరు | వరి నాటిన ప్రాంతం | వ్యాధి సోకిన ప్రాంతం | నివరణ చర్య తీసుకున్న ప్రాంతం |
|---|---|---|---|
| 1 తూర్పు గోదావరి | 2,80,500 | 16,750 | 61,838 |
| 2. పశ్చిమ గోదావరి | 3,40,698 | 1,57,927 | 2,11,000 |
| 3. కృష్ణా | 1,97,355 | 67,720 | 93,315 |
| 4. గుంటూరు | 67,477 | 2,200 | 10,300 |
| 5. ప్రకాశం | 60,000 | 5,000 | 6,250 |
| 6. నెల్లూరు | 3,82,500 | 8,250 | 8,250 |
| | **13,18,530** | **2,57,547** | **3,90,953** |

ఈ దోమ తెగులు సోకినట్లు జనవరి మొదటి వారంలో తెలిసింది. వ్యవసాయ శాఖ వారు తెగులు నిఘా కార్యక్రమం ద్వారా ఈ చీడను జాగ్రత్తగా కంట కనిపెడుతూ వచ్చారు. ఈ చీడ ప్రారంభ సూచనలకు మించి కనిపించినపుడల్లా ఈ శాఖ వారు విస్తరణ సిబ్బందిని హుటాహుటిన పంపి ఈ తెగులును నిరోధించడానికి సకాలంలో తగు చర్యలు తీసుకున్నారు. కేవలం 5 నుండి 10 దోమలు మాత్రమే ఉండి మొక్కకు ఎలాంటి తీవ్ర నష్టం కలుగచేయని దశకు 'ప్రారంభ హద్దు' అంటారు. ఈ దశలో మొక్కల రక్షణకు చర్యలు తీసుకోనడం వట్టి దండుగ. సాలె పురుగులు వంటి క్రిములు కనిపించినపుడు రసాయన మందులు స్ప్రే చెయ్యవద్దనీ, అవసరమయిన మేరకు మాత్రమే వాటిని చల్లవలసి ఉంటుందని రైతులకు సలహాలు ఇవ్వడం జరుగుతున్నది. అన్ని చీడలను, ముఖ్యంగా దోమ తెగుళ్ళను అరికట్టే నిమిత్తం ఈ శాఖ వారు, మందిని, మందులను ప్రోగుచేసుకుని యుద్ధ ప్రాతిపదికమీద వివిధ పథకాలను అమలు పరుస్తున్నారు. ఏకీకృత క్రిమి నాశన పథకం, తెగులు నిఘా కార్యక్రమం అనేవి ముఖ్యమయిన పథకాలు ఇంకొక పథకం ఉన్నది. దీని క్రింద మొక్కల రక్షణకుగాను లాభం నష్టం లేని ప్రాతిపదికపై రసాయన మందులు కొని, పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందుకోసం కేటాయించిన కోటి రూపాయలలో పై ఆరు జిల్లాలకు రూ. 34.50 లక్షలు ప్రత్యేకించడం జరిగింది.

జిల్లా వారిగా చేసిన నిధుల కేటాయింపులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | జిల్లా పేరు | | కేటాయించిన మొత్తము |
|---|---|---|---|
| | | | (రూ. లక్షలలో) |
| 1. | తూర్పు గోదావరి | .. | 6.50 |
| 2. | పశ్చిమ గోదావరి | .. | 9.00 |
| 3. | కృష్ణ | .. | 9.00 |
| 4. | గుంటూరు | .. | 4.00 |
| 5. | శ్రీకాకుళం | .. | 2.50 |
| 6. | నెల్లూరు | .. | 3.50 |
| | | మొత్తం రూ. | 34.50 |

4. స్థానిక చీడ పీడిత ప్రాంతాలకు కార్యక్రమం క్రింద, ఆ ప్రాంతాలలో దోమ తెగులును నివారించడమే ఆ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది రూ. 20 లక్షల వ్యయంతో దీనిని అమలు పరచటం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యయాన్ని చెరిసగం భరిస్తాయి. ఈ పథకం క్రింద చీడ మందులు 50 శాతం సబ్సిడీ ప్రాతిపదికంగా సరఫరా చేస్తారు. అయితే ఇది హెక్టారుకు 45 రూపాయల గరిష్ఠ

మొత్తానికి (ఎకరానికి రూ. 18 వంతున) మించరాదు. ఆపరేషనలు చార్జీలు హెక్టారుకు రూ. 7.50 లు (ఎకరానికి రూ. 3 ల వంతున) ఇస్తారు. మొత్తం సబ్సిడీ హెక్టారుకు రూ. 52.50 (ఎకరానికి రూ. 12 వంతున ఇస్తారు.)

5. ఈ శాఖ సమర్థవంతంగా వివిధ చీడ నిరోధక చర్యలను చేపట్టుతున్నది. అంతేకాక ఆలిండియా రేడియో ద్వారాను, కరపత్రాలు, దండోరా, తదితర పద్ధతుల ద్వారాను ముమ్మరంగా ప్రచారం చేస్తున్నది. ఈ ప్రకారంగా ఈ తెగులు అదుపులోకి వచ్చింది. పంటల ఉత్పత్తిలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

6. స్టెమ్ బోరర్, లీఫ్ రోలర్, గాల్ మిడ్జి, క్లింబింగు కట్ వరమ్, హిస్పా అనేవి వరి పంటకు సాధారణంగా సోకుతాయి. ఈ పురుగులు అన్ని డెల్టా జిల్లాల్లో కనిపించినప్పటికీన్నీ వాటి ప్రభావం ప్రారంభ హద్దుకి మించలేదు. ఇవి అంతగా పట్టించుకోదగినవి కావు. ఈ పురుగులు ప్రారంభ హద్దులను మించినచో దోమ తెగులు నివారణకు అవలు జరుపుచున్న పెద్ద నివారణ చర్యల మూలంగా ఇవి వాటంతట అవే అదుపు క్రిందికి వస్తాయి.

11-00 a. m.

మిస్టర్ స్పీకర్ :—శిస్తులు ఫోర్సిబుల్‌గా కలెక్టు చేస్తున్నారని చెప్పారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :—నా దృష్టికి రాలేదు. రివెన్యూ మంత్రిగారి తోను ముఖ్యమంత్రిగారితోను మాట్లాడి చేయవలసింది చేస్తాము.

## Calling attention to Matters of Urgent Public Importance

## re: Supply of low voltage power to the Tirupati Cotton Mills and Venkatachalapathi Mills at Tirupathi

శ్రీ ఎ. వీరప్ప :—రేణిగుంటలోని మెసర్సు తిరుపతి కాటన్ మిల్సు వారు తిరుపతి లోని మెసర్సు వెంకటాచలపతి మిల్స్ వారు తమకు తక్కువ వోల్టేజి విద్యుత్ సరఫరా అవుతున్నదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి ఒక విజ్ఞాపన చేసారు. విజయవాడ థర్మల్ స్టేషను యూనిట్లు తాత్కాలికంగా పనిచేయక పోవడం వలన 1981, ఫిబ్రవరి రెండవ భాగంలో రాష్ట్రంలోని విద్యుత్, పరిస్థితి సంతృప్తికరంగా లేదు. విద్యుత్ ఉత్పత్తి తగ్గి పోవడం వలనను పంపిణీ విధానంలో అంతరాయాలు కలగటం వల్లను తిరుపతి ప్రాంతంలో తక్కువ వోల్టేజి వుంటున్నది.

(2) మండలి ఈ పరిస్థితిని మెరుగు పరచటానికి తగిన చర్యలు తీసుకుంటున్నది. 132 కె.వి రేణిగుంట సబ్-స్టేషనుకు సరఫరాను 220 కె.వి./132 కె.వి చిత్తూరు సబ్-స్టేషను నుండి కాక 132 కె.వి సూళ్ళూరుపేట సబ్-స్టేషను నుండి సరఫరా చేయడం జరుగుతుంది.

విజయవాడలోని థర్మల్ విద్యుత్ స్టేషనులోని రెండు యూనిట్లు పని చేయటంతో పరిస్థితి సంతృప్తి కరంగానే వున్నది.

(3) అయినప్పటికీ, దీర్ఘకాలిక చర్యగా ఈ ప్రాంతంలోని వోల్టేజిని ఇంకనూ మెరుగు పరచటానికై కడప నుండి రేణిగుంట దాకా ఒక 132 కె.వి సి లైను మంజూరు చేశారు. సూళ్ళూరుపేట వలన సూళ్ళూరుపేట-ఎన్నూరు అంతర్ రాష్ట్ర 220 కె వి లైను నుండి విద్యుత్తును తీసుకొనుటకు వీలుగా రేణిగుంట వద్ద 220 కె.వి సబ్-స్టేషనును ఏర్పాటు చేయవలసిందిగా కూడా కేంద్ర విద్యుత్ అధికార వర్గానికి మండలి ఒక ప్రతిపాదనను పంపింది.

(4) అందుచేత తిరుపతి-రేణిగుంట ప్రాంతంలో వోల్టేజిని మెరుగు పరచటానికి అనువైన అన్ని చర్యలను మండలి తీసుకున్నది.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి :—మంత్రిగారు ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సబబుగానే ఉంది. చిత్తూరు సదరన్ గ్రిడ్‌కు టెయిల్ ఎండ్‌లో ఉంది. లో వోల్టేజి వల్ల మెషిన్సు పని చేయకపోవడం, 500 మంది అయినా లే ఆఫ్ కావడం జరుగుతోంది. తిరుమలై లో కూడా పాపవినాశనం డాం లో 300 మంది వర్కర్లు ఉన్నారు. లో వోల్టేజి వల్ల వారిలో చాలా మందికి ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉంది. మా జిల్లాలో అూను పరిస్థితులున్నాయి. సూళ్ళూరుపేట లైను చిత్తూరు లైను కనెక్టు చేయకపోతే వోల్టేజి సక్రమంగా ఉండదు. అక్కడ పరిశ్రమలన్నీ మూసివేయవలసి వస్తుంది. Almost all the Industrialists are on war path on the Andhra Pradesh State Electricity Board. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోడానికి మంత్రిగారు అన్వేషణ చేసి పూనుకుంటారా?

శ్రీ ఎ. వీరప్ప :—అదే నేను చెప్పినాను. దీర్ఘకాలిక చర్యలు గురించి చెప్పాను.

re: Sudden diversion of Upputeru an outlet of Kolleru causing damage to the surrounding areas.

Sri G. Sriramulu Naidu (Minister for Medium Irrigation) :—Sir, The Upputeru, the natural and the only outlet of Kolleru lake, after traversing a length of 38 miles empties into Bay of Bengal near Etimondi. It is observed that at the confluence of Upputeru with the sea, erosin is taking place year by year for the last several years. It is true that privete iands of about 500 acres are getteng damaged for the last several years due to continuous drifting of Upputeru confluence point' towards wesetrn directions. A sand bar is also formed in between the sea and Upputeru confluence because of continuous drifting of confluence points. It is observed that this is a natural Phenomena for the sand bar to get washed away in flood season and formation of the sand bar in non-flood season of summer months. This Phenomena was got examined by Dr. Varadarajulu, Reader, Department of Meteorology and Oceanography of Andhra university during 1977. As suggested by Dr. Varadarajulu an opening was partly executed during 1979, across the sand bar from the confluence point with the sea, but during the next season the same was closed due to drifting of the sand due to wind action

It is also suggested to form groynes to prevent erosion of the land. Forming of the groynes will be taken up after observing the erosion during this season as this is a natural Phenomena: After erosion to certain extent a permanent regime of the cast is expected to be attained.

శ్రీ వి. నిరంజనరావు :— మిత్రాకమిటీ వారి ఉప్పుటేరు డైవర్షన్ -10 a.m. స్కీముతో పై లెవెల్ వారికి సహాయం చేయాలనుకొంటే క్రిందివారికి ప్రమాదకరమైంది. క్రిందివారి పరిస్థితి ఏమిటో ఆలోచించకుండా చేశారు. ఉప్పుటేరువల్లా డిఫెక్ట్ ప్రవ్వటంవల్ల జరిగిందా లేక దేనివల్ల జరిగిందో తెలపాలి. 500ఎకరాల కొబ్బరితోట, సరుకుతోట సముద్రంలో కలసిపోయాయి. ఆ ఫోటోలు మంత్రిగారికి అందచేస్తున్నాను. ఎకరం రు. 10, 20 వేల ఖరీదు చేసేవి సముద్రంలో కల్సిపోయాయి. ఇంకా కలిసిపోయే ప్రమాదం వుంది. కనుక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చి చూడాలని కోరుతున్నాను. నేను జిల్లా కలెక్టరుకు చెప్పాను. సి.ఇ.కి చెప్పాను. వారికి టైంలేక వచ్చి చూడలేదు. రైతులు దినదిన గండంతో ఇబ్బంది పడుతున్నారు. కనుక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వచ్చి చూసి సి.ఇ. గారితో మాట్లాడి దీని శాశ్వత పరిష్కారం ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :- ఈ విషయాన్ని గౌరవ సభ్యులతో చర్చించటం జరిగింది అంతకుముందు సి.ఇ. జనరల్ ఇన్స్పెక్టు చేయటం, పర్మెనెంట్ డ్రెయిన్స్ ఏర్పాటు చేస్తేకాని ఎరోజన్ పోదని చెప్పటం జ రి గిం ది. పర్మెనెంట్ డ్రెయిన్స్‌కు 27 లక్షలతో ఎస్టిమేషన్ తయారుచేయటం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లు 21, 22 తేదీలలో ఇన్స్పెక్టు చేసి ఎరోజన్ పర్దర్‌గా రాకుండా, నష్టం లేకుండా చేయటానికి ప్రయత్నిస్తానని మనవి చేస్తున్నాను.

re: Diversion of surplus water of Godavari to Krishna.

Sri G.V. Sudhakara Rao —The water level on 12-3-81 is 10.2 feet above the crest level of Krishna Barrage and that the water available at Barrage is sufficient to irrigate 3.6 lakh acres of Rabi crop in Krishna delta, with total discharge of 6821 cusecs through the head regulators. The Rabi crop in Krishna delta is in good condition and there is no difficulty in water supply. The diversion of Godovari water to Krishna river with a view to save rabi crop (if any) does not arise, as it is not possible to divert Godavari water to Krishna unless the Polavaram Barrage is built and canals excavated which may take more than a decade even if started now, in view of the magnitude of the Project and huge amount involved.

2. In view of the above position, there is neither need nor possibility of diverting Godavari water to Krishna Delta

శ్రీ బి. రామారావు :— అధ్యక్షా, కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ఎవార్డు 1973లో పబ్లిష్ అయింది. దానిప్రకారం 800 టి.ఎమ్.సి నీరు కృష్ణా డెల్టాకు రావలసివుంది. 12 లక్షల 50 ఎకరాలు దాని క్రిందసాగులో వుంది. మళ్ళీ నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టు కట్టారు. ఎడమ కాలువ క్రిందవున్న టెయిలెండ్స్‌కు వాటర్ సప్లయి కావటంలేదు. షేర్ మొహమ్మద్ పేటలో వుండే 19 వ

బ్రాంచి కెనాల్‌లో నీరు లేదు. అందువల్ల చాలా ఆందోళనకరమైన పరిస్థితి ఏర్పడింది. కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు నీరు సరిపోవటం లేదు. విజయవాడ దగ్గర థర్మల్ పవర్ స్టేషన్ నిర్మిస్తున్నారు. అక్కడ రెగ్యులేటర్ దగ్గర 12 అడుగుల నీరు నిల్వ చేస్తేనే తప్ప థర్మల్ పవర్ స్టేషనుకు, ఇబ్రహీంపట్నంకు సప్లయి చేయలేము. పులిచింతల రిజర్వాయర్ ప్రపోజల్‌లో వుంది. దానిని కడితే క్రిందికి నీరు వస్తుందని రైతులు ఆందోళన చేస్తున్నారు. దీనిపై ఏమి నిర్ణయం తీసుకొన్నారు? గోదావరి నీటిని కృష్ణలోకి మళ్ళిస్తే నీరు సమృద్ధిగా అందుతుంది. దానిపై ఏమి చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ జి. వి. సుధాకరరావు :—గౌరవ సభ్యులు అనేక సమస్యలు లేవదీశారు. ఎవరి అనుమానాలు వారివి, ఎవరి సందేహాలు వారివి. మధ్యలో నేను నలిగిపోతున్నాను. ఎవరికి అనుమానం లేకుండా, ఎవరికీ సందేహం లేకుండా 25వ తేదీనాడు అందరినందు పెట్టటానికి నిర్ణయం జరిగింది. 25వ తేది నాడు సమాచారం అందరకూ అందినతరువాత, దానిగురించి వివరాలు తెలుసుకొన్న తరువాత అనుమానాలకు, సందేహాలకు తావు వున్నట్లయితే మనము దరం కలిసి పరిష్కరించుకోవలసి వుంటే. పులిచింతల రిజర్వాయరు గురించి చెప్పారు. ప్రస్తుతం అది అవసరం లేదని, దానివల్ల ప్రయోజనం లేదని చెప్పబడుతున్నది. గోదావరి డైవర్షన్‌వల్ల నాగార్జునసాగర్ పైనీరు క్రిందకు రావటంలో సందేహం లేదు. 181 టి.ఎమ్.సి. కృష్ణా డెల్టాకు ట్రిబ్యునల్ కేటాయించింది. ట్రిబ్యునల్ వారిచ్చిన కోటా ప్రకారం 100 సంవత్సరాలకు పైన సాగుచేస్తున్న వారికి రైపేరియన్ రైట్స్ ఏర్పడ్డాయి. ఆ రైట్స్‌ను ఉటంకపరిచే వీలులేదు. ఎలాంటి అన్యాయం జరిగే వీలులేదు. నాగార్జునసాగర్ క్రింద మిగతా 15 టి.ఎమ్.సి. ఫ్రీ జనరేషన్‌కు వుంది. అందువల్ల ట్రిబ్యునల్ ఇచ్చిన 181 టి.ఎమ్.సి. నీటికి లోటు వుండదని అభిప్రాయపడుతున్నాము.

శ్రీ బి. రామారావు :—పులిచింతలను కె.ఎల్. రావుగారు వచ్చిచూశారు. వారేగాక యింకా కొంతమంది పెద్దలు చూసి ఆ రిజర్వాయరు కావాలని చెప్పారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? యింకా ఆలోచనలో వున్నదా, విరమించుకొన్నారా?

శ్రీ జి. వి. సుధాకరరావు :—అనేక చోట్లనుండి అనేక ప్రాజెక్టుల గురించి అనేక అభిప్రాయాలు రావటం జరుగుతునే వుంటుంది. కె.ఎల్. రావుగారు వంటి నిపుణులు వారి అభిప్రాయాలు తెల్పటం జరిగింది. పులిచింతల ప్రాజెక్టు గురించి ప్రభుత్వం ఆలోచించింది. కాని నాగార్జునసాగర్ తరువాత ఇప్పుడున్న పరిస్థితులలో అది ప్రయోజనం కాదని ప్రస్తుతం అభిప్రాయపడుతున్నాము. ముందుముందు అది అవసరం అనుకొంటే, అనివార్యం అనుకొన్నట్లయితే చేపట్టవలసి వస్తే దానికి అభ్యంతరం వుండదని మనవి చేస్తున్నాను.

re : Assignment of house - sites to Harijan and Girijans of Villages submerged under Srisailam Project.

శ్రీ ఎ. వీరప్ప (విద్యుచ్ఛక్తి శాఖమంత్రి):—శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిర్వాసితులుగానున్న కుటుంబాలకు ఇండ్ల జాగాలను, పొరుదల అయ్యే పొలాలను సమకూర్చే వుద్దేశంతో వారిగురించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం ఆచరణ సాధ్యమా. లేక నష్ట పరిహారాన్ని నగదు రూపంలో చెల్లించడం భావ్యమా అన్న విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించింది. అందు మీదట ఆ ప్రాజెక్టు తాలుకు నిర్వాసితులకు పునరావాసం కల్పించే తలంపును విడనాడాలని, అందుకు బదులుగా ఈ క్రింద తెలియచేసిన రేట్ల ప్రకారం నగదు పరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వం 1977 జనవరిలో ఉత్తరువులు జారి చేసింది.

(ఎ) కేవలం భూముల సేకరణ మాత్రము జరిగిన నిర్వాసితుల విషయంలో వారికి లోగడ చెల్లించిన మొత్తంలో 50 శాతం పరిహారాన్ని చెల్లించడం. అయితే దీని గరిష్ట పరిమితి రూ. 1,000 లకు మించరాదు

(బి) కేవలం ఇండ్లు ఊడదీయ వలసిన నిర్వాసితుల విషయంలో వారికి లోగడ చెల్లించిన మొత్తంలో 50 శాతం పరిహారాన్ని చెల్లించడం. అయితే, దీని గరిష్ట పరిమితి రూ. 1,000 లకు మించరాదు.

(సి) భూములతో పాటు ఇండ్లు కూడా సేకరణ జరిగిన నిర్వాసితుల విషయంలో లోగడ వారికి చెల్లించిన మొత్తంలో 50 శాతం పరిహారాన్ని చెల్లించడం. అయితే, దీని గరిష్ట పరిమితి రూ. 5,000లకు మించరాదు.

2. నీటి పారుదల, విద్యుత్ ప్రాజెక్టులన్నిటి విషయంలోను అనుసరించ వలసిన పునరావాస విధానాన్ని ప్రభుత్వం పరిశీలించింది. 1980, మార్చిలో ఆ విషయమై ఉత్తరువులు కూడా జారీ చేసింది. ఆ ఉత్తరువుల మేరకు, ఏ ప్రాజెక్టు వల్ల గాని నిర్వాసితులైన వారికి ఇక ముందు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రసక్తి విరమించడం జరిగింది. వాటిస్థానే అన్ని పెద్ద తరహా, మధ్యతరహా, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల తాలూకా నిర్వాసితులందరికీ శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో ఇచ్చిన రేట్ల మోస్తరుగా నగదు పరిహారం చెల్లించడం జరుగుతుంది.

3 శ్రీశైలం ప్రాజెక్టు క్రింది ముంపునకు గురి అయ్యే గ్రామాలలోని హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి ఇండ్ల స్థలాలను సేకరించి వారికి కేటాయింపు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే, సాధారణ నియమావళి క్రింద జిల్లా కలెక్టర్లు హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి ఇండ్ల స్థలాలను కేటాయించడం బంజరు భూములను కౌలు కియడం వంటి సౌకర్యాలు సమకూర్చవచ్చును.

శ్రీ జయరాములు :— అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టు వల్ల 93 గ్రామాలు మునుగుతున్నాయి. ఆ గ్రామాలలో బి. సి, ఎస్.సి. ఎస్. టి ల వారు ఎక్కువ

మంది వున్నారు. వారికి పునరావాసం కల్పించటం కష్టము కనుక డబ్బు ఇవ్వామన్నారు. వెయ్యి రూపాయలు ఇచ్చారు. అది ఏట్లా సరిపోతుంది? ఇతర చోట్ల వేయి రూపాయలు ఇచ్చి, ఇండ్ల స్థలాలు ఇస్తున్నారు. అలాగే ఈ గ్రామాలలోని బి. సి. ఎస్. సి., ఎస్. టి. లకు వేయి రూపాయలతో పాటు ఇండ్ల స్థలాలు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. భూములు మునిగి పోవడం వల్ల కూలి పనులు దొరకక ఆకలితో మాడి చస్తున్నారు. అడవి ప్రాంతంలో కాని, లేదా అచ్చంపేటలో కాని 5 ఎకరాలకు తక్కువ కాకుండా భూమిని యివ్వాలని, ఇండ్లు కట్టుకోడానికి వెయ్యిరూపాయలు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ శ్రీనివాసరావు :—అధ్యక్షా, వారికి ఇచ్చే నష్టపరిహారం ఏమాత్రం సబబుగా లేదు. దానిని పెంచే విషయం ఆలోచించాలి. ప్రభుత్వం భూమిని ఏక్వైర్ చేసి అయినా వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. సమర సింహారెడ్డి:—శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మెహబూబ్ నగర్ జిల్లాలోని ఆలంపూర్ తాలూకాలో ఎక్కువ ప్రాంతం మునిగి పోతుంది. కర్నూలు జిల్లాలోని నందికోట్కూరు తాలూకాలో ఎక్కువ ప్రాంతం మునిగి పోతుంది. ప్రభుత్వం మాత్రం చాలా కొద్ది మందికిమాత్రం పునరావాసం కల్పించింది. దానిలో కూడా కుంభకోణం జరిగి చాలా తక్కువ మందికి దొరకడం లేదు ఏదో సహాయం చేశాము కనుక పునరావాసం కల్పించి అవసరం లేదని మంత్రిగారు చెప్పటం సబబు కాదు. సైట్ అండ్ సర్వీస్ ప్రోగ్రాం ప్రకారం ప్రభుత్వ పునరావాసం కల్పించే చర్యలు తీసికోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర రావు :—అధ్యక్షా, శ్రీశైలం ప్రాజక్టు నీటి 11-30a.m.
మునకలో చేరిన గ్రామాల్లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గములోనివి కూడా చాలా గ్రామాలు వున్నవి. ఈ నాడు కాల్ ఏటెన్షను మీద సమాధానం చెబుతూ పవరు మినిస్టరు గారు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజక్టు నీటి మునకలో చేరినవారికి పునరావాస కార్యక్రమాన్ని నిర్వహించ లేదు, రిహాబిలిటేషను సెంటర్సును ఏర్పాటు చేయడం లేదు, మరొక వేయి అయిదు వేల రూపాయలు ప్రకారం పునరావాస ఏలౌన్సు మాత్రం చెల్లించి తరలిపొమ్మని చెబుతున్నామన్నారు. దానిలో సందేహం లేదు, కాని సాధారణ నియమావళి ప్రకారము ప్రభుత్వం యితర గ్రామాల్లో బలహీనవర్గాలకు యిండ్ల స్థలాలు కేటాయిస్తున్న పద్ధతిగా వారిపట్ల అనుసరిస్తామన్న విషయం స్పష్టం చేశారు. అన్ని గ్రామాలనుండి తరలి వచ్చేవారు సమీప ప్రాంతాలలో సెటిల్ కాదలచుకుంటే ప్రభుత్వం నుండి జిల్లా కలక్టర్లద్వారా, వారికి యిండ్లు కేటాయించుమని అభ్యర్థనలు వచ్చినప్పుడు, సాధారణ నియమావళి ప్రకారం వెనుకబడినవారికి, హరిజనులకు, గిరిజనులకు యీ యిండ్ల స్థలాలు కేటాయించే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని, ఆ విధంగా జిల్లా కలక్టర్లకు ఆదేశాలు యిచ్చి అమలులో పెడుతారా?

శ్రీ ఏ. వెంగళ రెడ్డి :—అధ్యక్షా, 329 ద్వారా కాల్ ఎటెన్షన్ ద్వారా దీనికి సంపూర్ణమైనటువంటి సమాధానం రాదు. ఇది చాలా పెద్ద ప్రాబ్లం. Nearly 100 villages are concerned. అన్ని యాంగిల్స్‌నుండి డిస్కస్ చేసి సొల్యూషను రావాలంటే కనసరన్డ్ లెజిస్లేటర్స్, లీడరు ఆఫ్ ది హౌస్ because he is also well concerned with the people and the lands which are getting submerged. ఏవరు మినిష్టరు గారు కనసరన్డ్ ఆఫీసర్స్ కలసి కూర్చుండి చేస్తే బాగుంటుంది. రేపు మార్చి 31 లోపల వారు వెకేట్ చేయాలి. మహబూబ్ నగర్, కర్నూలుకు సంబంధించిన విషయం. దానికి ఏదైనా మీటింగు ఏరేంజ్ చేస్తే బాగుంటుంది గాని యిక్కడ మాట్లాడడం రికార్డులోకి పోవడం, రిజల్టు లేకపోవడం జరుగుతున్నది.

Sri E. Ayyapu Reddy:—There was already a Committee for rehabilitation.

Sri A. Vengala Reddy:—Concerned legislators and the officers and the Minister must be there.

శ్రీ ఏ. వీరప్ప :—1978 లో నిర్ణయం తీసుకోబడింది

Sri K. Venkateswara Rao:—The human aspect of the problem should not be missed.

శ్రీ ఎ.వీరప్ప:—1977 లో నిర్ణయం తీసుకోబడి కాంపెన్సేషను యివ్వమనడం జరిగిందనే వివరాలు చెప్పాను, ఆ పద్ధతి ప్రకారం యివ్వడం జరిగింది. ఇదివరకు నిర్ణయం తీసుకున్నప్పుడు దానిపైన సాధకబాధకాలు ఆలోచించి అందరిని సంప్రదించి నిర్ణయం తీసుకున్నట్లు వున్నది. కొత్తగా పునరాలోచించే విషయం కాదు. సభ్యులు బేక్‌వర్డు క్లాసెస్, హరిజనులు గిరిజనుల విషయములో హౌస్ సైట్స్, హట్స్ నిర్మాణం చేయవలసిందని కోరుతున్నారు, ఇదివరకే మనవి చేశాను, జనరల్ పాలసీ, ప్రోగ్రాం ప్రకారం, దీనివల్ల వారికి నష్టపోయేది లేదు. జనరల్‌గా హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వారికి ఏ విధంగా మనం హౌస్ సైట్స్, హట్స్ సంగతి చేస్తున్నామో ఆ పద్ధతిప్రకారం అమలు జరుగుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అమలు జరుగడం లేదని చెబుతున్నాను.

శ్రీ డి. సమరసింహారెడ్డి :— మంత్రిగారు 1977 లో ఏదో నిర్ణయం జరిగిందని చెబుతున్నారు. 1977 లో జరిగినంత మాత్రాన It is not final, it can certainly be reviewed taking into consideration the totality of circumstances now prevailing there.

శ్రీ జయరాములు:—1977లో నిర్ణయం తీసుకున్నారన్నారు .78,79లలో సిమెంటు, రాయి, కర్ర రేట్సు ఎంత పెరిగినవి? వేయి రూపాయలు యిస్తే ఏమి యిండ్లు కట్టుకుంటారు. పునరాలోచన చేసి కనసరన్డ్ ఎం.ఎల్.ఎ లను మరియు ఆఫీసర్లను సభా నాయకులను కూర్చోబెట్టి యిప్పుడు నిర్ణయం తీసుకోవడం సమంజసం. ఎందుకంటే 31 వరకు యిండ్లు వదలిపెట్టి పోవాలి. ఏ యిల్లు ఏ వూరు లేకుండా వారు ఎక్కడికి పోతారు? దయచేసి పునరాలోచన చేయండి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—వారి మీద ఒండెత్తి ఖాళీచేయించే అధికారం తీసుకున్నప్పుడు, వారికి వసతి కల్పించ లేరా? నార్మల్ స్కీమ్ను ప్రకారం యిండ్ల స్థలాలు యివ్వడం జరుగుతుందని పవరు మినిస్టరు గారు సెలవిచ్చారు. కాని అది చేయడం లేదని నేను చార్జ్ చేస్తున్నాను. మానవతా దృక్పథముతో దానిని ఆలోచించండి,

Mr. Chairman : —There is no need for a meeting, they say.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:-కన్సలేషన్సుకు ఎలాంటి అబ్జక్షను ఎప్పుడూ వుండదు. మరల వారిని సంప్రదించాలంటే ఏదైనా మెమొరాండం దాని గురించి లిస్ట్ అవుట్ చేసి యివ్వమనండి.

## POINT OF INFORMATION

re: Appointment of House Committe on collapse of Dornakal Bridge.

శ్రీ యం. ఓంకార్:-అధ్యక్షా, డోర్నకల్ బ్రిడ్జి పతనముపైన హౌస్ కమిటిని వేయాలంటే ప్రభుత్వ నిర్ణయం తెలియజేస్తామని లీడరు అఫ్ ది హౌస్ చెప్పారు. ఇప్పటికి వారం దాటి పోయింది. లీడరు అఫ్ ది హౌస్ వున్నారు. దాని మీద హౌస్ కమిటిని వేస్తున్నారా, చెప్పమనండి.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—నేను అపోజిషను లీడర్సుకే వదిలి పెట్టాను, హౌస్ కమిటీ వల్ల ప్రయోజనం వుంటుందో లేదో అనేది తమరందరు కూర్చుని మాట్లాడి తెలియజేయమని చెప్పాను. వెంకయ్యనాయుడు గారికి, రాజేశ్వర రావు గారికి చెప్పాను—వారు రేజ్ చేసినప్పుడు—తమరు కూర్చుని కన్సల్ట్ చేసి సబ్‌స్టెన్స్ చిక్కుతుందో లేదో అనే విషయం తెలుపుమని చెప్పాను.

## PAPERS LAID ON THE TABLE.

Sri K.E. Krishnamurthy (Minister for Small scale Industries) :- I lay on the Table a copy of the notification issued in G.O.Ms.No. 684 Industries and Commerce Department dated 26-12-1980 as required under section 6 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions ) Act, 1971.

Chairman :—Paper Laid on Table.

Sri K. Satyanarayana Raju (Minister for Housing):— I lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Housing Board (Medical Reimbursment) Rules, 1975 issued in G.O.Ms.No.77, Housing dated 15-9-1980 as required under sub-section (3) of section 70 of the Andhra Pradesh Housing Board Act, 1956.

Chairman :—Paper laid on the Table

## PAPERS PLACED ON THE TABLE

Sri E. Ayyapu Reddy :—I place on the Table a copy of the Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 17th March, 1981.

Chairman:—Paper placed on the Table.

## ANNOUNCEMENT

Re: Amendments to Bills.

Chairman:—The amendments to the following Bills will be received upto 2.00 p.m. on 18th March, 1981:

11-40 a.m.

1. The Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill, 1981

2. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1981.

## GOVERNMENT BILL

The Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1981.

Sri N. Janardhan Reddy:—Sir, I beg to move that. Leave be granted to introduce the Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1981.

Chaiman:—Motion moved.

The question is that leave be granted to introduce the Andhra Pradesh Record of Rights in Land (Amendments) Bill, 1981.

The motion was carried and the Bill was introduced.

## ANNUAL FINANCIAL STATEMENT (Budget) FOR 1981-82.
## Voting of Demands for Grants.

re: Corporation, Forests, Agriculture, Animal Husbandary' Dairy Development, and Fisheries.

శ్రీ పి.కోటేశ్వర రావు:—అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన కోఆపరేషన్, ఫారెస్ట్సు, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండరి, డెయిరీ డెవలప్మెంటు, ఫిషరీస్ డిమాండ్సును బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సహకార రంగంలో ప్రభుత్వం కొన్ని రాయితీలు చేయడం జరిగింది. షార్టుటరం, మీడియంటరం లోన్సును లాంగ్ టరం లోన్సుగా కన్వర్టుచేసి రైతులకు కొన్ని సదుపాయాలు కలుగచేసారు. ఈ సందర్భంలో మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈనాడు వ్యవసాయ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టవలసిన అవసరంఏర్పడింది. గతంలో ఒక ఎకరం మాగాణీసాగు 400, 500 రూపాయలతో చేయగలిగితే ఈనాడు 1500 రూపాయలు పెట్టవలసిన అవసరం ఏర్పడింది. ఇదివరకు ఎకరానికి 500 రూపాయలలోను ఏవిధంగా ఇచ్చారో అదేవిధంగా ఈనాడు కూడా ఇస్తున్నారు. కాబట్టి ఈనాడు 500 రూపాయలు లోను ఇచ్చే పరిస్థితిని మార్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాము. రైతాంగానికి సకాలంలో పరపతి అందించడంలోనే వ్యవసాయాభివృద్ధి ఆధారపడి ఉంటుందని గుర్తు చేస్తున్నాను. ఈ రోజున పెనాల్టీ వడ్డీలు తగ్గిచారు, చాలా

సంతోషం. అలాగే వెహికిల్సు టాక్సు తగ్గించమని ఇచ్చిన నోటులో ఉంది. కాని తగ్గించినట్లు ఎక్కడా లేదు. వసూలు చేస్తున్నారు. కాబట్టి అది వసూలు చేయకుండా చూడాలని కోరుతున్నాను. సహకారరంగం ఊహించిన విధంగా పనిచేస్తే ప్రజలకు ఉన్నటువంటి ఎన్నో సమస్యలను తీర్చడానికి అవకాశం ఉంటుంది. ఇది సక్రమంగా పని చేయడం లేదనే అభిప్రాయం చాలామంది పెద్దలలో ఉంది. కొంత కాలంనుంచి అధికారులు పరిపాలన చేస్తున్నారు. అక్కడ ఉన్న పరిస్థితి గురించి మనం ఎసంబ్లీలో వింటూనే ఉన్నాం. అనధికారులు చేసినప్పుడు ఎంత మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగింది ఇప్పుడు అధికారులు చేస్తూ ఉంటే ఎంత జరుగుతున్నది ప్రస్తుతం అది ప్రజలకు ఎంత అందుబాటులో ఉందో మనం చూస్తున్నాము వీటికి వెంటనే ఎన్నికలు జరుపుతామని చెప్పారు. ఇది మామూలు కథే, ప్రతిసంవత్సరం చెబుతూనే ఉన్నారు. ప్రభుత్వానికి ఎన్నికలు జరవడంలో ఉన్న ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదు. ఎన్నికలు జరుపుతామని చెప్పడం కాకుండా దానికి డేట్ ఫిక్సుచేసి ఫలానా నెలలో ఫలానా తేదీన జరుపుతామని చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మిల్లుల విషయం చెప్పవలసి ఉంది. దాదాపు 144 రైసు మిల్సు ఏర్పాటు చేసారు. అందులో కొన్ని పనిచేస్తున్నాయని చెప్పారు. కొన్ని పని చేయడం లేదు. అసలు ఈ సహకార రంగం ఎంత ఫెయిల్ అయిందనే విషయం ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. ఈనాడు ఫెయిర్ ప్రయిస్ షాప్స్ అన్నీ సక్రమంగా పని చేయడం లేదని అందరికీ తెలిసినదే. కాబట్టి ఈ సహకార రంగాన్ని సక్రమంగా పని చేయించాలంటే చాలా పెద్దఎత్తున మార్పులు తీసుకుని రావలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. గుజరాత్‌లో సహకార రంగం పరిస్థితి చూస్తే చాలా బాగా పని చేస్తున్నదని చెప్పలేను కాని ఇక్కడకన్నా బాగా పని చేస్తున్నది. అక్కడ సహకార రంగంమీద ప్రభుత్వం అజమాయిషీ చాలా తక్కువ. అక్కడ నీతినిజాయతీ కలిగిన వ్యక్తులను ఎన్నుకోడానికి అవకాశం కల్పించారు. తద్వారా ఆ సొసైటీలు సక్రమంగా పని చేస్తున్నాయి. అయా సొసైటీలకు రాజకీయాలకు అతీతమైన వ్యక్తులకు ప్రెసిడెంట్సుగా ఎన్నుకొనుటకు అక్కడ అవకాశం కలుగజేస్తున్నారు. ఇక్కడ అటువంటి అవకాశాలు లేకుండా పోతున్నాయి. ఏ రోజున కావాలంటే ఆ రోజున రద్దు చేసుకొనడానికి. ఎవరిని కావాలంటే వారిని ఎన్నుకొనడానికి మన సహకారం రంగం అనవాయితీ అయి పనిచేయకుండా పోతున్నాయి. కోఆపరేటివ్ సంస్థలలో కొన్ని చోట్ల నష్టాలు వస్తూ ఉంటాయి. వ్యాపారం చేసేప్పుడు నష్టాలు రాకుండా ఉండవు. ప్రతిచోట లాభాలు వస్తాయనుకోవడం పొరపాటు. వ్యాపారం చేసేప్పుడు కోటీశ్వరులు కూడా నష్టపడుతూ ఉంటారు. నష్టం వచ్చిందని మిల్లులను తుప్పు పట్టేట్లు చేస్తే ఇంకా ఎక్కువ నష్టం వస్తుంది. సహకార రంగంలో సరైన సదభిప్రాయం ఉంటే ఆ కార్యక్రమాలు మనం చేసుకోవలసిన అవసరం ఉంది. కొల్లేరులో ఫార్మర్సు సొసైటీలు ఏర్పాటు చేసారు. అవి మొదట బాగా పనిచేసాయి. తరువాత పురుగు పట్టడం వల్ల, నీరు లేకపోవడంవల్ల పంటలు పండించలేకపోయారు.

దానితో 7, 8 లక్షలు బాకీ పడితే సొసైటీలకు అప్పులు ఇవ్వడం మానివేసి వాటన్నింటిని దివాళా తీయించిన పరిస్థితులు ఉన్నాయని మనవిచేస్తున్నాను. సహకార రంగంలో మనకు సదభిప్రాయం ఉంటే, దీని ద్వారా అన్ని వస్తువులను ప్రజలకు సక్రమంగా అందించాలంటే ఇంకా పెద్ద ఎత్తున దీనికి నిధులు చేకూర్చాలి. కంజ్యూమర్ సొసైటీల ద్వారా పనిచేస్తే ఇది బాగా ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. విజయవాడలో కోల్డు స్టోరేజి ఒకటి ఏర్పాటు చేసారు. కూరగాయలు అసోసియేషన్ ఒకటి ఏర్పాటు చేసి కోల్డు స్టోరేజికి 25, 30 లక్షలు ఖర్చు పెట్టారు. అది ఈనాడు పనిచేయడం లేదు. అది వేస్టుగా పడి వుంది. ఈ సమయంలో అది ఎంతో ఉపయోగపడే పరిస్థితి ఉంటే దానిని ఉపయోగించుకొనడం లేదు. దానిని గురించి అధికారులు ఆలోచించడంలేదు. దానిని గురించి చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. తెలివైన వాడు కాని తెలివి తక్కువవాడు కాని అధికారులను పట్టుకొని ఏదో లంచాలు ఇచ్చి ఎకరానికి 80,20 వేలు లోను తెచ్చుకోగలుగుతున్నాడు. అందుచేత ఈ సిస్టం పోయి సక్రమమైన పద్ధతులలో లోను ఇచ్చుటకు ఒక పద్ధతిని అనుసరిస్తే బాగుంటుంది. పాస్ బుక్సు తయారుచేసి సమగ్రంగా అతనికి ఉన్న ఆస్తులు, ఉన్న బకాయీలు. అతనికున్న శక్తి అన్ని నిర్ణయం చేసి షార్టు టరం లోను అయితే ఇంత ఇవ్వవచ్చును, మీడియం టరం లోను అయితే ఇంత ఇవ్వవచ్చును, లాంగ్ టరంలోను అయితే ఇంత ఇవ్వవచ్చును అని అందులో ఫిక్సు చేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తే అతను ఆ పాస్ బుక్‌ను ఏ బ్యాంకుకు అయినా తీసుకొని పోయి అతనికి కావలసిన లోన్సు తెచ్చుకొనుటకు అవకాశం కలుగుతుంది. ఆ విధంగా చేస్తే వ్యవసాయదారులకు సకాలంలో పరపతి సౌకర్యం అందుతుందని మనవి చేస్తున్నాను.

11-50 a.m. పరపతి ఇస్తున్నాము కాని సకాలములో ఇవ్వలేకపోతున్నాము, రైతులు అనేకమైన ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. డబ్బు రాలేదని, కరణాలు సంతకం ఏదో కారణంతో తగిన కాలములో డబ్బు రాకపోవడంవల్ల వ్యవసాయం దెబ్బతింటున్నది. పరపతి సకాలములో వస్తేనే ఏ వ్యక్తి అయినా అభివృద్ధి చెందగలుగుతాడు ఈ రోజున ఉన్న కోటీశ్వరులు అంతా అట్లానే పైకి వచ్చినవారు, ప్రజల డబ్బు బ్యాంకులలో ఉంటే దానిని వారికి తక్కువ వడ్డీకి అప్పు ఇవ్వడం వల్లనే వారంతా పైకి వచ్చారు. అందుచేత సామాన్యమైన చిన్న రైతుకి కూడా పరపతి సకాలములో అందుబాటులోనికి వచ్చేట్లు చూడాలి. పాస్ బుక్సు పెడితే అది వీలవుతుంది. సహకార రంగంలో గోడౌన్సు ఏర్పాటు చేస్తున్నారు. అవి చాల అవసరం. కాని అవి ఒక పద్ధతి లేకుండా ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒకటి కాకపోయినా ఫిర్కాకి ఒకటి అయినా 4,5 గ్రామాలకు ఒకటి గోడౌను అయినా ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రయివేటు గోడౌన్సుకి కూడా అడ్వాన్సులు ఇస్తామన్నారు. దానికి ఎన్నో ఇబ్బందులు పడితేనె గాని దొరకడంలేదు. కళ్లాలలో ధాన్యం అమ్ముకోవలసిన పరిస్థితి రైతులకు వచ్చింది. మొన్న పెంచిన పది రూపాయలు మా కృష్ణా జిల్లాలో ఎవరికి దొరకలేదు. వారు గోడౌన్సు లేక వెంటనే ధాన్యం అమ్ముకోవలసి వచ్చింది. ఇది

వరకు పురులు కట్టుకుంటే కూడా లోన్సు ఇచ్చే వారు వారికి కోపరేటివ్ లోన్సు దొరికేవి. కాని తరువాత అది తీసివేశారు. కోట్లు ఉన్నవారికి మాత్రమే లోన్సు ఇస్తున్నారు. అందులో వారు ఊకపోసినాసరే. సామాన్యమైన రైతు ఇంటి ముందు పురి కట్టుకుంటే లోను ఇచ్చే పద్ధతి తీసివేయడం అన్యాయం పెద్ద ఎత్తున గోడౌన్సు కట్టాలని మనవి చేస్తున్నాను.

ఈ వ్యవసాయ రంగం ఉన్నది. అది వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది. ఇంతకుముందు నిరంజనరావు గారు చెప్పారు. మూడు రోజులలో దోమ తెగులు వచ్చి పంట చేతికివచ్చేది మాడిపోయిన సంగతి తెలుసు. మా జిల్లాలో కూడ నేను మంత్రిగారిని కోరాడ గుడ్లవల్లేరు, తాడిచెర్ల తీసుకువెల్లి చూపించడం జరిగింది. మంత్రివర్యులు వెంటనే పది వేల హెక్టార్లకు సబ్సిడీమీద మందులు ఇవ్వడానికి సిద్ధపడ్డారు. దానికి వారికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను. సీడ్సు కార్పొరేషను వారు యిచ్చే విత్తనాలు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండవు. సీడ్సు కార్పొరేషనువారికి కూడ ధర తక్కువచేస్తే గిట్టుబాటు కాదు: అందుచేత ప్రభుత్వము అది గమనించి సబ్సిడీమీద విత్తనాలు సప్లయి చేయగలిగినట్లయితే చాల ఉపయోగకరముగా ఉంటుంది. ప్రభుత్వానికి ప్రతి బస్తా ధాన్యానికి సుమారు 20 రూపాయలు టాక్సు రూపములో వస్తూ ఉంది. అంటువంటప్పుడు రైతాంగానికి ఎకరానికి 20 రూపాయలు సబ్సిడీ మీద మంచి విత్తనాలు ఎందుకు ఇవ్వకూడదు? అది ఒక్క రైతుకే కాకుండా దేశానికే లాభమైన విషయం. ప్రభుత్వానికే లాభము అయిన విషయం. సీడ్సు కార్పొరేషను కూడా రైతులకు గిట్టుబాటు అయ్యేవిధంగా సీడ్సు తయారు చేస్తేనే వారు ఊహించిన విధంగా అభివృద్ధి అవుతుంది లేకపోతే ముఖ్యమైన ఏ కొద్ది మందికో మాత్రమే సీడ్సు సప్లయి చేసే పరిస్థితి వస్తుంది. తరువాత సోషల్ ఫారెస్టు స్కీము చాల మంచి స్కీము అని ప్రజానీకము అనుకుంటున్నది. అది అన్ని జిల్లాలకు విస్తరింపచేయాలి. పంచాయతీరాజ్ వారు సహాయము చేసి గ్రామాలలో చెరువుగట్లమీద చెట్లు నాటితే చాల లాభసాటిగా ఉంటుంది కెనెడియన్ మిషన్‌వారు వెస్టుగోదావరి వచ్చి ఇక్కడ వ్యవసాయము చూసి చాల మెచ్చుకున్నారు. వారు ఒక పథకం కూడా ఇచ్చారు. వారు ఇచ్చిన పథకాన్ని వెంటనే అమలు పరచాలని కోరుతున్నాను. కొల్లేరులో 100 ఎకరాల చెరువులు ఉన్నాయి. వాటిపైన ఫారేస్టు పెంచినట్లయితే ఎంతగానో ఉపయోగ పడుతుంది.

*అగ్రికల్చర్ బి. ఎస్. సి. కి మనకు 400 సీట్లు మాత్రమే ఉన్నవి. ఈ రాష్ట్రము నుంచి కొన్ని వందలమంది ప్రతి సంవత్సరం నార్తరన్ ఇండియాకి దీనికొరకు పోతున్నారు. అందుచేత కొత్తగా అగ్రికల్చర్ బి.ఎస్.సి. కాలేజీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది, ప్రభుత్వము ద్వారా పెట్టలేక పోతే ప్రయివేటుగా కాలేజీలు పెట్టడానికి కూడా అనేకమంది ముందుకు వస్తు న్నారు. గుడ్లవల్లేరులో ఒక అగ్రికల్చర్ కాలేజి నిర్మించమని కోరడం జరిగింది.

అక్కడ అటువంటి కాలేజి ఏర్పాటు చేయమని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

12-00noon شری سلطان صلاح الدین اویسی :— جناب اسپیکرصاحب - میں تقریر کے لئے کھڑا تو ہوا ہوں لیکن فارسٹ منسٹر صاحب ہی یہاں موجود نہیں ہیں - کیا ان کے لئے ٹیپ ریکارڈ کا انتظام کیا گیا ہے - اگر نوٹس لینے پر ہی اکتفا کیا جاتا ہے تو پھر میں بھی اپنی تقریر لکھ کر فارسٹ منسٹر صاحب کے پاس بھیج سکتا ہوں - یہ یہ بالکل غلط طریقہ ہے کہ ہم تو تقریر کرنے کے لئے کھڑے ہوئے ہیں اورفارسٹ منسٹرصاحب ہی موجود نہیں ہیں - منسٹری جب بنتی ہے تو سب لوگ حاضر رہتے ہیں لیکن جب یہاں کام کا موقع ہوتا ہے تو موجود نہیں رہتے -

Mr. Chairman :—He has taken my permission.

شری سلطان صلاح الدین اویسی - ایسی کوئی پرمشن نہیں دیجاتی چاہئے یہ ایک اہم معاملہ ہے - جنگلات کا معاملہ بہت عجیب و غریب ہے اور میں سمجھتا ہوں کہ پولیس ڈپارٹمنٹ کے بعد سب سے زیادہ خراب ڈپارٹمنٹ جنگلات کا ہی ہے - سی - سی - ایف صاحب کا . . . . . . . . . . .

( فارسٹ منسٹر کا ہاوز میں داخلہ )

شری منشی عبدالعزیز - اس میں شک نہیں میرا یہاں رہنا ضروری ہے - لیکن میں چیر من صاحب کی اجازت لے کر ایک دوسرے ضروری کام کے لئے باہر گیا تھا -

شری سلطان صلاح الدین اویسی - جنگلات کا معاملہ بڑا ٹیڑھا ہے - آپ نے حال ہی میں اس کا جائزہ لیا اور ایک کہاوت ہے کہ '' سرمنڈ ھاتے ہی اولے پڑے ،، سی - سی - ایف صاحب عنقریب وظیفہ پر ہٹ جائینگے - اس کے ساتھ ایک پرپوزل یہ بھی ہے کہ ( ۴۰ ) ڈی یف اوز کے تبادلے کئے جائیں - اس میں کیا راز اور کونسی چیزیں ہیں سمجھ میں نہیں آتا - منسٹر صاحب اس پر توجہ دیں - ان ( ۴۰ ) آفیسروں کے تبادلہ کا تو پرپوزل ہے - لیکن کھمم پر جو آفیسر ہیں ان کے تبادلہ کا پرپوزل نہیں ہے - قانون تو یہ ہے کہ ہر تین سال کے بعد تبادلہ ہونا چاہئے - لیکن کھمم کے آفیسر صاحب پانچ سال منصوبہ بنا کر وہیں بیٹھے ہوئے ہیں - آخر ان کا تبادلہ کیوں نہیں کیا جاتا - یہ خصوصیت کیوں برتی جارہی ہے - کیا وہاں کوئی غیر معمولی چیز ہے کہ پانچ برس ہوگئے لیکن ان کا تبادلہ نہیں ہوتا - ان ( ۴۰ ) لوگوں میں ان کا نام نہیں ہے -

صندل کی لکڑی کی اسمگلنگ کو روکنے کے لئے ایک اسکواڈ بنایا گیا ہے - اس کی اسمگلنگ اصل میں چتور اور کڑپہ کے علاقے سے ہوئی ہے - اور وہیں پر اس اسکواڈ کو رہنا چاہئے - اس کی بجائے یہ اسکواڈ حیدرآباد میں رہتا ہے - اور اس سے صرف یہی کام لیا جاتا ہے کہ ماتحتوں کے خلاف کیا درخواستیں آئی ہیں - حالانکہ اس اسکواڈ کو چتور اور کڑپہ میں رہنا چاہئے کیونکہ وہاں سے صندل کی لکڑی اسمگل کر کے مدراس بھیجی جاتی ہے - اور وہاں سے جاپان وغیرہ جاتی ہے - اس کی کافی روک

تھام نہیں ہوتی البتہ ایک دو کمزور کیسس بکڑے جاتے ہیں ایک آدہ موٹر کہ بکڑ کر اس کا نمبر نوٹ کیا جاتا ہے۔ اس کے سوا کچھ اور نہیں ہوتا کیونکہ اگر کیسس بکڑے جائیں تو ان لوگوں کو معمول نہیں ملتا ۔ میں چاہتا ہوں کہ منسٹر صاحب ان بانوں بر توجہ دیں ۔

دوسری بات یہ ہے کہ پرانے شہر میں دودھ کی سپلائی کا کافی انتظام نہیں ہے۔ جسکی وجہ سے وہاں کے لوگوں کو تکلیف ہورہی ہے۔ اس لئے وہاں دودھ کے کافی بونھ قائم کرناچاہئے تا کہ لوگوں کو دودھ مل سکے۔ بھینسوں کے سڑک بر پھرنے کی وجہ سے ٹرافک کا مسئلہ بھی پیدا ہوگیا ہے۔ انکی وجہ سے حادثات ہوتے رہتے ہیں۔

میں بھاسکر راؤ صاحب وزیر زراعت سے یہ کہونگا کہ آپ غلہ زیادہ اگانے کے لئے کاشت کاری کو ڈولپ کریں کیونکہ انسان کی زندگی کی بقا اس پر ہے۔ لیکن شہر میں جو کاشت ہورہی ہے ۔ اس کی وجہ سے ہماری زندگی کے لالے پڑ گئے ہیں۔ اس کو روکنے کے لئے آرڈیننس لائے۔ قانون بنائے کہ سٹی کے ایریا میں کاشت کاری نہ کیجائے۔ اس کی وجہ سے شہر میں مچھر بہت ہو گئے ہیں اس سے شہر کو نجات مل سکتی ہے۔ اس کے علاوہ پانی کے پائپ پھوڑ کر اس کاشت کاری کے لئے پانی لیاجاتا ہے ہے۔ اس پر توجہ دینا ضروری ہے۔

శ్రీ మల్లాదిస్వామి:— అధ్యక్షా, మత్స్యశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన మత్స్యశాఖ డిమాండుతో నేను ఏకీభవిస్తున్నాను. మన రాష్ట్రంలో మత్స్యపారిశ్రామికులు సుమారు 30 లక్షల మంది ఉన్నారు. వారు నేటి సమాజంలో సర్వ విధాలా వెనకబడి ఉన్నారు, వీరిని నిమ్నజాతుల జాబితాలో చేర్పించాలని మన రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. కానీ అది ఇంతవరకు కాలేదు. అయినా రాష్ట్రప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న సహాయం ఈ మత్స్య పారిశ్రామికులకు కూడా చేయాలని కోరుతున్నాను మత్స్య పరిశ్రమను అభివృద్ధి పరచడానికి తగిన నిధులు లేకపోవడం వల్ల కోస్తాతీరంలో ఉన్న మత్స్య సంపదను వెలికితీసే కార్యక్రమం కుంటుపడుతున్నది. అందువల్ల ఈ మత్స్యపరిశ్రమకు ఎక్కువగా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను గ్రామాలలో కనీస సౌకర్యాలైన విద్య, వైద్యం, రోడ్లు, గృహవసతి, త్రాగేనీరుకు కూడా నోచుకోని పరిస్థితిలో వారు ఉన్నారు. వారి విషయకలో కనీస సౌకర్యాలు కల్పించే ఏర్పాటు చేయాలి. వీరిలో నిరక్షరాస్యత చాలా ఎక్కువగా ఉంది. వీరిలో నూటికి ఒక్కరే చదువుకొన్న వారని తెలుస్తున్నది. వారికి విద్యా సౌకర్యాలు కలిగించాలి వయోజన విద్యాకేంద్రాలు పెట్టాలి. ఇళ్ళ విషయంలో తుఫానులు వచ్చినప్పుడు వీరు ఎక్కువగా నష్టపోతున్నారు కాబట్టి వారికి గృహనిర్మాణ పథకం చేపట్టి పక్కా ఇళ్ళు నిర్మించాలి. కాకినాడలో అగ్ని ప్రమాదం జరిగి వారు చాలా నష్టపోయారు. వారి గృహనిర్మాణానికి ఎటువంటి చర్య తీసుకోలేదు. ఆ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. మత్స్యపరిశ్రమ ఫారెస్టు అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖలో ఉంది. అందులో నాలుగు

శాఖలున్నందువల్ల మత్స్యపరిశ్రమకు ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వకుండా పోతున్నది.
12–10 a.m. అందుకు గాను యఫ్ అండ్ ఏ లో ఇది ఒక భాగం ఈ మత్స్య పరిశ్రమను యఫ్ అండ్ ఏ కలిపినట్లయితే దీనికి కావలసిన సహాయముల గురించి కాకుండా రాయితీలు కూడా కలిగేటువంటి అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న సెక్రటరీ గారిని చూసినట్లయితే ఆయన నలుగురు మంత్రులతో ఏ కార్యక్రమానికో మీటింగులకో పోయి మనకు అందుబాటులో లేని పరిస్థితి, ఏ సమస్య చెప్పినప్పటికి కూడా అది సకాలములో అయ్యేటటువంటి పరిస్థితి కనబడడం లేదు. ప్రపంచ బ్యాంకు వారు 330 బోటు ఇవ్వడానికి కూడా ఒక స్కీమును ప్రవేశపెట్టారు. అది 1976–81 నాటికి 360 బోట్లు ఇచ్చేటటువంటి కార్యక్రమం. ఇప్పటికి 22 బోట్లు ఇవ్వగలిగారు అటువంటప్పుడు ఈ 360 బోట్లు ఎప్పటికి ఇవ్వగలుగుతారు అని నేను అడుగుతున్నాను. ఓంకార్ గారు చెప్పారు. ఇంజను విషయములో జరిగినటువంటి వ్యవహారం ఏమిటంటే బెనిఫిషియరీ ఏ ఇంజను అడుగుతాడో ఆ ఇంజను ఇచ్చే కార్యక్రమం తీసుకోవాలని నిర్ణయించబడింది అది అమలుజరగాలని. ముఖ్యమంత్రి గారికి, మత్స్యశాఖామంత్రి గారికి కూడా విన్నవించాము. వారు ఈ విషయం పరిశీలించి బెనిఫిషియరీ కోర్కె ప్రకారము ఇచ్చే కార్యక్రమం తీసుకున్నారు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రపంచ బ్యాంకు వారు 360 బోటు ఇచ్చే కార్యక్రమములో ఇప్పుడు 1981 వచ్చింది. ఈ సంవత్సరం ఆఖరు నాటికి మిగితా బోట్లు ఇచ్చే కార్యక్రమం ఏ విధంగా చేస్తారో కూడా అర్థం కావడం లేదు. దీని మీద సరియైన నిర్ణయాన్ని ఇవ్వవలసినదిగా నేను కోరుతున్నాను బోట్లు ఇచ్చే కార్యక్రమములో బెనిఫిషియరీ 5 శాతం కట్టాలి అన్నారు దానికిగాను రు. 0 350 అడుగుతున్నారు. మత్స్యశాఖ వారు 15 శాతం సబ్సిడీ ఇస్తున్నారు మిగతాది బ్యాంకులు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. దీనికి వడ్డీ చూసినట్లయితే 11 శాతం ఉంది ప్రపంచ బ్యాంకువారు ఇచ్చేదానికి వసూలు చేసే వడ్డీ ఎంత వీరు వసూలుచేసేవడ్డీ ఎంత అనేది ఆలోచించాలి. ఈ వడ్డీ తగ్గించేటటువంటి కార్యక్రమం తీసుకోవాలి. అటువంటి సబ్సిడీ లేని కార్యక్రమం ఉంది పూర్వము నైలాన్ ట్వయిన్ మీద 50 ఇచ్చేవారు. హాల్ మీద పన్నెండున్నర శాతం, నైలాన్ నూలు మీద 11.3 శాతం సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం జరిగేది ఈనాడు అటువంటిది లేకుండా చేసారు. కనీసం దీనిని పునరుద్ధరించేలా చూడాలి లేదంటే 5 శాతం ఇచ్చేటటువంటి మార్జిన్ మనీ సబ్సిడీగా ఇచ్చే కార్యక్రమము జరగాలని మనవి చేస్తున్నాను. పెద్ద ట్రాలర్స్‌కు ఆయిల్ మీద సబ్సిడి ఇస్తున్నారు. చిన్న వాటికి ఆయిల్ మీద సబ్సిడి లేకపోవడం చాల ఇబ్బంది కలుగుతోంది. పెద్ద రకం బోట్లకు డీజిల్ ఆయిల్ మీద సబ్సిడీ ఇస్తున్నారు. ఈ చిన్న తరహా బోట్లకు కూడా కలిగించాలని మనవి చేస్తున్నాను. ఇక వేట పరికరాల మీద ఉన్న టాక్సును—నైలాన్ వైర్ రోప్, ఇంజన్ స్పేర్ పార్ట్సు, అల్యూమినియమ్ షీట్స్—ఇటువంటి వాటి మీద సేల్స్ టాక్సు రద్దు చేసి సబ్సిడీ మీద ఇచ్చినటయితే ఈ పరిశ్రమను ప్రోత్సహించడం కూడా

జరుగుతుంది. అంతే కాకుండా ఈ ఇంజన్ మీద ఎక్సయిజ్ డ్యూటీ క్రింద 8శాతం వేస్తున్నారు. ఇంజను బిగించిన ప్పుడు 8% వేస్తున్నారు. హల్ మీద 5.2శాతం సేల్స్‌టాక్సు వేస్తున్నారు. దీనివల్ల రు 25 వేలు అదనముగా అవుతున్నది. బోట్ యార్డులో తయారుచేసే వాటికి ప్రైవేటుగా తయారుచేసుకునే వాటికి తేడా చూస్తే 25 వేల రూపాయలు డిఫరెన్స్ ఉంటుంది కాబట్టి కనీసం ఈ విధంచేటటువంటి ఈ పెర్సెంటేజీలు అన్నీ సబ్సిడీగా ఇచ్చినట్లయితే బయట కట్టుకునే వారు కూడా బోట్ యార్డులోనే కట్టుకునేపరిస్థితి కలుగుతుంది. అంతేకాకుండా గత ఆరు మాసాలలో ఒకేసారి ఈ బోట్స్ మీద కార్పొరేషన్ వారు రు. 16 వేలు పెంచించారు. ఈ రు.16 వేలు హల్ మీద పెంచించినటువంటిది. ప్రైవేటు కంపనీవారు ఏ ఒక్క రూపాయి కూడా ఒక్క నయాపైస పెంచించనటువంటి పరిస్థితిలో ఫిషరీస్ కార్పొరేషన్ వారు రు.16 వేలు పెంచించడంజరిగింది. ఫిషరీస్ కార్పొరేషన్ వారికి ఎస్టాబ్లిష్‌మెంటు క్రింద నెలకు రు.5 లక్షలు అవుతున్నట్లు తెలుస్తున్నది. ఈ రు 5 లక్షలు ఏ విధంగా ఖర్చవుతోంది. ఇంత ఎందుకు చేయవలసి వస్తోంది. కంపెనీల వారు ఏ విధంగా రన్ చేస్తే వారికి లాభాలు వస్తున్నాయి, వీరికి నష్టం ఇంత ఎందుకు వస్తోంది అనేటువంటిదిఆలోచించాలి. ఈ విధంగా ఇది కొనసాగితే ఇది రెండవ ఆర్ టిసి గా తయారవుతుందని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చే డబ్బు కాని, సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చేటటువంటిది కాని విదేశాల నుంచి వచ్చే గ్రాంట్సు కాని మత్స్య పారిశ్రామికుల అభివృద్ధి చెందడానికి కాదు. ఇది అంతా కూడా కీతభక్ష్యాల క్రింద అయ్యేటటువంటి పరిస్థితి కలుగుతోంది. ఈ విషయంలో సరియైన దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాను. ఈ మార్జిన్ మనీ విషయములో కూడా చేసేటటువంటి కార్యక్రమం కావాలి. బ్యాంకులు ఇచ్చే ఋణాలు కూడా అధిక వడ్డీలు వేస్తున్నారు కాబట్టి కనీసం 9 శాతం ఇచ్చేటటువంటి కార్యక్రమం తీసుకోవాలి. ఈ ప్రపంచ బ్యాంకు ఇచ్చే సహాయంపై కనీసం వడ్డీ తగ్గించే కార్యక్రమం చేయాలి అంతేకాకుండా వీరికి ఇచ్చేటటువంటి ఋణాలలో మొట్టమొదట 10 శాతం మీద ఆరున్నర శాతం వడ్డీ ఉండేది. ఈ నాడు 11 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. పీనల్ వడ్డీ కూడా వేస్తున్నారు. వీటిని కూడా రద్దు చేసే కార్యక్రమం చేపట్టాలి. బెర్త్ ఫెసిలిటీస్ కల్గించడములో చాల జరుగుతున్నది. క్వార్టర్లీ రు.150 కట్టవలసి ఉంటే ఒక్క రోజు దాటితే రు.300 వసూలు చేస్తున్నారు. అట్లా కాకుండా దీని విషయములో ఆలోచించాలి. జట్టికి రు.100 తీసుకుంటున్నారు. రెన్యువల్ ఫీజు క్రింద రూ. 150 వసూలు చేస్తున్నారు. దీనిని తగ్గించే కార్యక్రమం కావాలి.

(మిస్టరు స్పీకరు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఇన్సూర్యెన్సు క్లెయిమ్స్ సకాలములో వచ్చే పరిస్థితి లేదు. అంతే కాకుండా ఎవరయితే ఋణము చెల్లించారో వారికి క్లియరెన్స్ సర్టిఫికేట్స్ ఇవ్వడములో జాప్యం జరుగుతోంది. దీని విషయములో కూడా తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

వైజాగ్‌లో సెంట్రల్ ఫిషరీస్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పదలిచారు. దీనిని కూడా వెంటనే ఏర్పాటు చేయాలి. యఫ్.టి.ఐ. లో శిక్షణ పొందే వారికి రూ. 75 మాత్రమే స్టయిఫండ్ ఇస్తున్నారు. దీనిని కనీసం రూ. 125 చేసే కార్యక్రమం చేయాలి.

కార్పొరేషన్ చూసినట్లయితే అది వాణిజ్య సంస్థగా ఉన్నదే కాని డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌గా అయ్యేపరిస్థితిలేదు కాబట్టి దీనిని డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌గా చేయవలసిన అవసరం ఉంది. దీని వల్ల సామాన్య మత్స్య పారిశ్రామికులకు తగినటువంటి సదుపాయములు కలిగేదానిగా రూపొందించాలని కోరుతున్నాను. వలాసాలో 10 సంవత్సరములక్రితం విడిచిపెట్టిన ఐస్ ప్లాంటును కార్పొరేషన్ వారు తీసుకోవడం జరిగింది. సుజాతా ఫ్రీజింగు ప్లాంటును కూడా వీరు తీసుకోవడంజరిగింది. అధికంగా మనకు ఉన్నటువంటి 2 ప్లాంట్సు తీసుకోవడం జరిగింది. సక్రమమైన పద్ధతిలో రన్ చేయని పరిస్థితులు ఉండడం పాయిజన్ అయిన రొయ్యలను—వేలాది రూపాయలు ఖరీదయిన రొయ్యలను సముద్రములో డంప్ చేయడం జరిగింది. ఈ రెండు ఫ్యాక్టరీలను తీసుకోడానికి కారణం ఏమిటి? దీనిలో ఉన్నటువంటి, జరిగిన మతలబు ఏమిటి? దీని మీద సరైన దర్యాప్తు జరిపించాలని నేను కోరుతున్నాను. రొయ్యల కొనుగోలు విషయములో ఈ కార్పొరేషన్ మీద మత్స్య పారిశ్రామికులకు చాలా అనుమానాలు కూడా ఉన్నాయి విదేశాలలో ఉన్నటువంటి మార్కెట్ వాల్యూను బట్టి కార్పొరేషన్ వారు రొయ్యలు కొనే కార్యక్రమం కావాలి. కంపెనీలతో ఏకమైపోయి ఈ రొయ్యలను కొనే కార్యక్రమం తీసుకోవడం వల్ల మత్స్య పారిశ్రామికులకు రావలసిన ఆదాయం రావడం లేదు చాలా కంపెనీలు తమిళనాడు, కొచ్చిన్‌ల నుంచి వచ్చి ఇక్కడ కొనుగోలు చేసి వాటిని అన్నిటిని తమిళనాడు, కొచ్చిన్ పంపిస్తున్నారు. దాని వల్ల వారికి విదేశీ మార్కెటు రేటు వస్తోంది.ఆ విధంగా కాకుండా మన రాష్ట్రములో కొనే ఈ రొయ్యలను అన్నింటిని ఇక్కడే ఫ్రీజ్ చేసి ఇక్కడే ఎక్స్‌పోర్టు చేసే కార్యక్రమం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ కార్పొరేషన్‌లో కూడా మన వారికి జాబ్స్ ఇవ్వని పరిస్థితి కలుగుతున్నది. దీనిలో కేరళ వారికి జాబ్స్ ఇచ్చారు, పెద్ద పెద్ద ట్రాలర్స్‌లో మన వారు ఉండగా వారికి ఇవ్వడం ఎందుకు జరగాలి? వారి ట్రాలర్స్ ఉన్నప్పుడు వారి ట్రాలర్స్‌లో మన వారికి ఒక్కరికి ఎటువంటిజాబ్ ఇవ్వలేదు. అటువంటప్పుడు మన వారికి జాబ్స్ ఇచ్చే కార్యక్రమం తీసుకోవాలని నేను కోరుతున్నాను. నిజంగా చూసినట్లయితే కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు ప్రయాణము చేయకపోయినప్పటికి ఎయిర్ టికెట్స్ బుక్ చేసి, ట్రెయిన్స్‌కు బుక్ చేసి ఎన్నో కేన్సిల్ చేసి వేలాది
12 20 p.m. రూపాయలు వ్యయంచేసిన పరిస్థితి ఉంది వీటి మీద దర్యాప్తు జరిపించాలని నేను కోరుతున్నాను. నిజాంపట్టణంలో ఐస్ ఫ్యాక్టరీ ఒకటి ప్రారంభించారు. అది కట్టిన తరువాత అక్కడ సాల్ట్ వాటర్ పడిందని దానిని మళ్లీ వేరేచోటికి మార్చారు. దానికి

ఎన్నో వేలు ఖర్చు పెట్టినప్పుడు ఆ విషయం మొదటే ఎందుకు చూడలేదో తెలుసుకోవాలని కోరుచున్నాను. ఇకపోతే కార్పొరేషన్‌లో డైరెక్టు అపాయింట్‌మెంట్స్ చాలా తక్కువ. రెవిన్యూ డిపార్టుమెంటు వారినో లేక ఫిషరీస్ డిపార్టుమెంటువారినో లేక రిటైర్ అయిన వాళ్లనో తీసుకోవడం జరుగుతుంది. రెవిన్యూ డిపార్టు మెంటు నుంచి వచ్చిన వారో లేక రిటైర్ అయిన వాళ్లో ఈ కార్పొరేషన్‌కు ఎంతవరకు సహాకరించగలరు? ఫిషరీస్ డిపార్టుమెంటునుంచి వచ్చిన వారికి ఈ విషయాలు కొంచెం తెలుస్తాయి కాబట్టి వారికి ప్రాధాన్యత ఇస్తే పరవాలేదు. ఈ విధంగా ఇతర డిపార్టుమెంటుల నుండి వచ్చిన వారిని ఏ విదేశాలకో పంపించి వారు తిరిగి రాగానే వారిని పేరెంట్స్ డిపార్టుమెంట్స్‌కు పంపించడం వల్ల దీనికి కలిగే ప్రయోజనం ఏమిటని మనవి చేస్తున్నాను. ఇకపోతే వైజాగ్‌లో హెడ్ ఆఫీస్ పెట్టారు. హైదరాబాదులో ఉన్న రీజనల్ ఆఫీసును కాకినాడకు తరలించి, తిరిగి దానిని వైజాగ్‌కు తరలించే కార్యక్రమం ఎందుకు జరుగుతున్నదో పరిశీలించాలని కూడా నేను మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. వి. రత్తయ్య :— అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించినంతవరకు చాలా మంది సభ్యులు మాటాడారు. వ్యవసాయ శాఖలో ఉన్న లోపాల గురించి వారందరూ ఏకరువు పెట్టారు. అందువల్ల నేను ఒకటి రెండు విషయాలు మాత్రం సభ దృష్టికి తెస్తున్నాను. బేసికల్‌గా మనదేశం వ్యవసాయిక దేశం. ఈనాటివరకూ ప్రాణాలు పోగొట్టుకోకుండా మనం బ్రతికి ఉన్నామంటే అది వ్యవసాయం ఆధారం వల్లనే అని చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఈనాడు వస్తున్న మార్పు ఏమిటి అనేది చూడవలసి వుంది. ముఖ్యంగా తూర్పు ప్రాంతంలోని సముద్ర తీర జిల్లాలు తరచుగా వచ్చే ప్రకృతి వైపరీత్యాలవల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతు పండించే పంట అతని చేతికి రాకుండా పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఈ విషయాన్ని గురించి ఒక్క వ్యవసాయ శాఖామాత్యులే కాక ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. వ్యవసాయానికి సంబంధించినంత వరకు ఈ బడ్జెట్‌లో కేటాయించింది సరిపోతుందనే నేను భావిస్తున్నాను. వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇది సరిపోదని నేను చాలా స్పష్టముగా చెప్పదలిచాను. ఇకపోతే ఈ శాఖకు ఉన్న యంత్రాంగం కూడా నిరుపయోగంగా ఉందని నేను భావిస్తున్నాను. డైరెక్టరు దగ్గరనుండి వి.డి.ఓ. వరకు రైతులగురించి ఏదో చేస్తున్నామని చెపుతారు. అధికారుల దగ్గరనుండి వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఏదో చేస్తున్నామని మంత్రిగారు ఉపన్యాసాల్లో చెపుతుంటారు, అసెంబ్లిలో చెపుతుంటారు. కాని ఆచరణలో ఎంతవరకు జరుగుతున్నది? ఇకపోతే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఈ దేశంలోని భూమి వర్జిన్ సాయిల్, కాని డిటిరియొరేట్ అవుతోంది, పంట కాస్ట్ పెరిగిపోతోంది, పెట్టుబడి ఖర్చు ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి, కాని పంట తగ్గుతోంది. కాబట్టి దీనికి ఏదైనా ఆలోచన చేయమని కోరుతున్నాను. ఏవిధంగా సీడ్‌ను డెవలప్ చేయాలి, వ్యవ

సాయంలో ఏ విధంగా నూతనమైన మార్పులు తీసుకురావాలి అన్న విషయాలను గురించి ఎక్స్‌పర్ట్స్ కూర్చుని ఆలోచించాలే తప్ప ఉపన్యాసలవల్లా, ఏ డైరెక్టరో లేక డిప్యూటీ డైరెక్టర్లవంటి చిన్న చిన్న ఆఫీసర్లవల్లో ఈ సమస్య పరిష్కారమవుతుందంటే నేను నమ్మను. కాబట్టి ఇది తీవ్రంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. చెప్పడానికేమి ఎన్నో చెపుతుంటారు. నాగార్జున సాగర్ కట్టాం, శ్రీశైలం కడుతున్నాం, ఇంకా ఎన్నో డాములు కడుతున్నాం. నీరు ఇస్తాం అని చెపుతుంటారు. కాని నీరు పెరిగేటప్పుడు దానితోపాటు చీడా, పీడా కూడా ఒక ప్రక్క పెరుగుతూనే ఉంది. దీనిని ఏ విధంగా తట్టుకోవాలనేది ప్రధానమైన సమస్య. ఇక మాట మాట్లాడితే పెద్ద రైతులు, చిన్న రైతులు అంటుంటారు. ఈరోజు పెద్ద రైతు ఎక్కడున్నాడు? నా చిన్నతనంలో అయితే మా ఊళ్లో 100 ఎకరాలు, ప్రక్క ఊళ్లో 200 ఎకరాలు ఉన్నవాళ్లు ఉండేవాళ్లు. కాని ఈనాడు 30, 35 ఎకరాలకు మించి ఎవరికీ లేదు. అందులో మళ్లీ చిన్న స్కేలు, పెద్ద స్కేలు. వ్యవసాయం చేయడానికి పెద్ద స్కేలు, చిన్న స్కేలు ఏమిటి? పెద్ద స్కేలులో వ్యవసాయం చేసేవాడికి పెద్ద నష్టం వస్తుంది. నాకు తెలిసినంతవరకు 1976 నుండి 1980 వరకు వ్యవసాయంలో బాగా దెబ్బతిన్న రైతులు చివరకు ఈ వ్యవసాయంపట్ల విసుగుచెంది ఏ కిళ్లీ కొట్టో పెట్టుకొని బ్రతికితే బాగుంటుందనే నిర్ణయానికి రైతాంగంవచ్చిందనే విషయాన్ని సభదృష్టికీ, మీ దృష్టికీ తీసుకువస్తున్నాను. పోతే పొగాకు, చెరకు, ప్రత్తి పంటలకు సంబంధించినంతవరకు ఈ సంవత్సరం పంటలు కాస్తో కూస్తో ఫలించాయని చెప్పడంతో సంతోషించవలసిన పని లేదు, వరుసగా ఇంకో మూడు సంవత్సరాలపాటు ఈ విధంగా పంటలు ఫలిస్తే తప్ప రైతాంగం కోలుకోలేరని మనవిచేస్తున్నాను. ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదే ఉద్యోగులు అయితే ఏ చిన్న సమస్య ఎదురైనా ఆఫీసర్లనుండి కార్మికులవరకు సెక్రెటేరియట్ ముందు ఒక గుడారం వేసి తమ హక్కులకొరకు పోరాడుతారు. కాని రైతుల విషయం అలా కాకపోయినా ఇప్పుడిప్పుడే దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ రైతు సమస్య పరిష్కారానికి పోరాటాలు ప్రారంభమయ్యాయి, అది చిలికి చిలికి గాలి వానై మొత్తం అష్ట దిగ్బంధన ఉద్యమంతమటుకు ఊరుకోకుండా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు వారి సమస్యలను గురించి చర్చించడానికి రాజకీయాల అతీతంగా అవసరమైతే ఒక సెమినార్‌ను ఏర్పాటు చేసి ఏ జిల్లాలలో ఏ ప్రాంతాలలో వ్యవసాయ పంటలను మనం ఏ విధంగా ప్రొటెక్ట్ చేయగలుగుతాం అన్న విషయాలను కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇక సహకార సంఘాలు మొదలైన వాటిద్వారా రైతులకు ఋణాలు ఇస్తున్నారు. అన్ని విషయాలు చెప్పేందుకు సమయం లేదు కాబట్టి ఈ విషయంలో ఒకటి రెండు సూచనలు మాత్రం చేయదలచుకొన్నాను. ఇప్పుడు లార్జ్ సైజ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్, మల్టిపర్పస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్

అంటే విశాల సహకార పరపతి సంఘాలు అని ఉన్నాయి. ఏమిటో ఈ చిన్న సంఘాలు, పెద్ద సంఘాలు. ఇప్పుడు రిజర్వు బ్యాంకునుండి కో-ఆపరేటివ్ బ్యాంకు అప్పు తీసుకొంటున్నది. దానికి కొద్దిగా లాభం వేసుకొని తిరిగి మనం రిఫైనాన్స్ చేస్తున్నాం.

అలాగే నేషనలైజ్‌డ్ బ్యాంక్సు నుండి ఇతరత్రా కూడా రైతులకు వ్యవసాయానికి సంబంధించి ఇస్తున్న వివిధ రకాలైన రుణాలను ఒకే ఏజన్సీ ద్వారా ఇచ్చే ఏర్పాట్లు ఎందుకు చేయకూడదు? ఆ విధంగా చేసి వ్యవసాయానికై ఇచ్చే వివిధ రుణాలను ఒకే ఏజన్సీ ద్వారా ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను అంతేగాకుండా ఫలానా గ్రామాలను మేము ఎడాప్ట్ చేసుకున్నామని బ్యాంకుల వాళ్లు అంటారు. కొన్ని ఊళ్లను ఒక బ్యాంకు దత్తత తీసుకున్న సందర్భంలో ఆ బ్యాంకుకు కాక వేరే బ్యాంకుకు పోయి రైతులు రుణాలు అడిగిన సందర్భంలో ఫలానా బ్యాంకు అడాప్ట్ చేసుకుంది కాబట్టి మేము ఇవ్వమని అంటారు. పోనీ ఆ ఊళ్లో వారికి అప్పులు ఇచ్చిన బ్యాంకుల వారిని అడిగితే మీ ఊళ్లో ఫలానా పుల్లయ్య, ఎల్లయ్య బాకీ ఉన్నారు కనుక వాళ్ళు ఇస్తే తప్ప మేము ఇవ్వము అని అంటారు. కో-ఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించినంత వరకు వాళ్లు ఇచ్చిన లోన్స్ తిరిగి చెల్లించకపోతే కోర్టుకు వెళ్ళే పని లేకుండా వాళ్ళే వెళ్లి లోన్స్ వసూలు చేయడం, వస్తువులను సీజ్ చేయడం జరుగుతున్నందున అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంకు విషయంలో గాని, కో-ఆపరేటివ్‌కు సంబంధించినంత వరకు తక్కిన బ్యాంక్సు విషయంలో గాని రికవరీస్ బాగానే ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఏ విధంగానైతే రిజర్వు బ్యాంకునుండి మనం డబ్బు తీసుకొంటున్నామో అదేవిధంగా తక్కిన నేషనలైజ్‌డ్ బ్యాంక్సు నుండి డబ్బు తీసుకొని ఒకే ఏజన్సీ ద్వారా క్రాప్స్‌కు సంబంధించిన లోన్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఫారెస్ట్సు విషయం తీసుకొందాం. ఫారెస్ట్‌ను పెంచారు. కాని ఫారెస్టుకు సంబంధించినంతవరకు చాలా కుంభకోణాలు జరుగుతున్నాయి. చెట్లు పెంచాలి అంటుంటారు. కాని మునిసిపాలిటీలలోగాని పంచాయతీలలోగాని, కార్పొరేషన్స్‌లోగాని లెక్కలు చూసినట్లయితే వేసిన చెట్ల చుట్టు అల్లే బుట్టలకు ఒక్కొక్క దానికి 35 లేక 40 రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. అయితే ఆ చెట్లలో 15 రోజులకు చచ్చిపోయేది ఒకటి, 30 రోజులకు చచ్చిపోయేది మరొకటి. ఇట్లా జరుగుతున్నది. చెట్లు వేసినప్పుడు వేసిన చెట్లు చచ్చిపోకూడదనే విషయం ప్రధానంగా ఆలోచించాలి. ఎక్కువ చెట్లు వేయకపోయినా ఫరవాలేదు, కొద్ది చెట్లు వేసిన సరే కాని వేసిన చెట్టు మాత్రం 99 పర్సెంట్ బ్రతికేటట్లు ఆలోచించి అందుకు ప్రయత్నం చేస్తే తప్ప వేసిన చెట్లు బ్రతకవని మనవి చేస్తున్నాను. పాడి పరిశ్రమకు 12-30 p.m. సంబంధించినంతవరకు కాని వెంకటరత్నగారు అగ్రికల్చర్ శాఖామాత్యులుగా నుండి వేసిన పునాది. కొన్ని గ్రామాలలో తగాదాలు లేకుండా సొసైటీలు పెట్టుకొని చేస్తూ ఉంటే ఆ కుటుంబాలకు జీవనానికి ప్రోత్సాహంగా వున్నది. అయితే ఈ గేదెలు యివ్వడం వాటిలో వీటిలో చాల కుంభకోణం వున్నది. గేదెలు యిస్తామని అంటారు: చాల టక్కరి మనుష్యులు ప్రోగై దళారీలు

ప్రోగ్రెస్సివ్ గేదెలు యిస్తామని కొంత కొంత డబ్బు వసూలు చేయడం, సమితి ఆఫీసు చుట్టూ త్రిప్పడం, బ్యాంకుల చుట్టూ త్రిప్పడం. ఇవేవి లేకుండా యివ్వదలచుకొన్నది నిర్ధారణగా ఎంతవరకు సబ్సిడైజ్ చేయగలము. ఎవరికి యివ్వగలము, ఎవరికి యివ్వలేము అని ప్రాక్టికల్‌గా చూసి చేయాలి. అక్కడ ఊరిలో వెళ్లేటప్పటికి వాటి దగ్గర గేదె ఉండదు. ప్రక్కవాడిది తీసుకువచ్చి కట్టేస్తాడు. ఈ పరిస్థితి లేకుండ ఈ పరిశ్రమను ప్రోత్సహించమని మనవి చేస్తున్నాను.

శ్రీ పూ. సుబ్బయ్య:- అధ్యక్షా, ఈ పద్దుక్రింద వ్యవసాయం, డెయిరి డెవలప్‌మెంట్, ఫిషరీస్ ఫారెస్టు, సహకారం యివన్ని చేర్చబడ్డాయి. నూటికి 85 మంది గ్రామీణ ప్రజానీకానికి సంబంధించిన పద్దులు: 20 అంశాల కార్యక్రమాన్ని పరిశీలన చేస్తే 10, 12 అంశాలు ఈ పద్దు క్రిందనే ఉన్నాయి. ఇట్లాంటి ప్రధానమైన పద్దులు. వ్యవసాయానికి సంబంధించి వారు తమ డిమాండులో చెప్పారు.

For the year 1981-82, the Planning Commission has approved certain targets for food-grains, cotton, sugar-cane, oil seeds, etc., the details of which you are very well aware. దీనిని ఉత్పత్తి చేసే దానికి టార్గెట్ పెట్టుకున్నారు. దానిని లక్ష్యంగా పెట్టుకొన్నప్పుడు దీనిని పరిశ్రమగా చూడకుంటే ఈ ఉత్పత్తులను పెంచాలనేది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను పరిశ్రమకు ప్రిరిక్విజిట్స్-యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటిస్ వగైరా-వ్యవసాయానికి కూడ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్-ప్రధానమైన ఎలక్ట్రిసిటి, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, నీరు వగైరా వీటిని కలెక్టు చేసి వ్యాపార దృష్టితో చూస్తే తప్ప అనుకొన్నటువంటి లక్ష్యాన్ని సాధించలేరని చెపుతున్నాను. ఈ పరిస్థితిని మనం గమనించిన నాడే సంపద పెరుగుతున్నది. సంపద పెరుగుతే రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరుగుతున్నది. అది ఈ పద్దు క్రింద ముడిపెట్టి వున్నదని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. లక్ష్యాన్ని సాధించాలి. ఆ పంటల రేట్స్ రైతు వేసేటప్పుడే ప్రకటించాలని మనవి చేస్తూన్నాను. ఫలానా దానికి ఫలానా రేట్ అని సీజన్ ప్రారంభంలోనే ప్రకటిస్తే తప్ప సాధ్యం కాదు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసే పద్ధతికి పూనుకోవాలి. ఇది అవసరం అని మనవి చేస్తున్నాను. ఆగ్రో యిండస్ట్రీస్ కార్పొరేషన్‌కు దీనికి అవినాభావ సంబంధం వున్నది. ఆగ్రో యిండస్ట్రీస్ కార్పొరేషన్ ఆర్థికం లేక మూలపడి ఉన్నది ఈక్విటి షేర్ క్రింద కోటి రూపాయలు యివ్వకపోతే వ్యవసాయ ఉత్పత్తి పరిశ్రమలు దెబ్బతింటాయి, పెస్ట్ వల్ల పంటలు దెబ్బతింటున్నాయి. ఏరియల్ స్ప్రే ద్వారా యిటువంటి పెస్టును కంట్రోల్ చేయాలని మనవి చేస్తున్నాను.

కోఆపరేషన్‌కు సంబంధించి జాతీయ సహకార విధానం తీర్మానం 1976 మే లో మొత్తంగా అందరు మంత్రులు కలిసి చేసిన దానితో ఆర్టికల్ 5 ను ఉల్లంఘిస్తున్నారని మనవి చేస్తున్నాను. సహకార రంగంలో ఎన్నికలు జరపాలి. డైరెక్టర్ ప్రమేయం ఉండకూడదు. వారు స్వేచ్ఛగా తీర్మానాలు చేసుకోవాలని అన్నప్పుడు ప్రభుత్వం అటువంటి దుపాయం కలిగించకపోవడం, పైగా డిఫాల్టర్ గా

ఉన్న వారికి ఓటింగు హక్కు లేదు అంటున్నారు. డిఫాల్టర్ గా ఉండే వారు ఆఫీస్ బేరర్ గా ఉండకూడదు. ఓటు హక్కు కోల్పోవడం అనేది న్యాయమైనది కాదు. మిస్ ఎప్రాప్రియేషన్ కు సహకార సంగం పెట్టినది పేరు. చట్టాన్ని మార్పు చేయాలి. యాన్యువల్ ఆడిటింగు జరగాలి. జరగకుంటే దానిని అనుకూలంగా చట్టాన్ని సవరించపోతే న్యాయం చేకూర్చలేరు. ఇక్కడ గోడౌన్ ఫెసిలిటి లేదు. ప్రపంచబ్యాంకు ఆర్థిక సహాయంతో ఫిర్కా హెడ్ క్వార్టర్ స్ లో గోడౌన్స్ నిర్మాణం చేయాలని మనవి చేస్తున్నాను. డెయిరి డెవలప్ మెంటు. రావుబీరేంద్రసింగ్ గారు—ఆంధ్రప్రదేశ్ లో మేటి పశువు లేదు. అవు లేదు అవి పార్లమెంట్ లో చర్చ జరిగింది. ఉన్నాయని రుజువు చేసే దానికి ఒక కేంద్రాన్ని తెరచి మంచి గేదెలు, హరియానా గాని, పంజాబ్ బ్రీడ్ గాని తెప్పించి దానికి తగిన పరిస్థితి ఏర్పాటు చేయాలి. 5 వ పర్సెంట్ వెన్న ఉన్న పాలకు రు.2–30 యివ్వాలని పాల ఉత్పత్తిదారులు కోరుతున్నారు. పాలు ఎక్కువగా కావాలనే పరిస్థితిలో అవిధంగా వారికి యివ్వాలని మనవి చేస్తున్నాను.

ఫారెస్ట్. బిర్లాస్, గోదావరి కంపెని. పేపర్ మిల్స్ ఆపేపర్ మిల్స్ కు టన్ను 30 నుంచి 60 రూపాయలకు యిస్తున్నారు. అస్సాం నుంచి తెప్పించుకొనే సందర్భంలో రు.500 నుంచి 700 వరకు టన్నుకు ఖర్చు పెట్టుకుంటున్నాము. ఇది చాల అన్యాయమైనది. తప్పనిసరిగా కంట్రోల్ లో పెట్టాలి. టేక్ వుడ్ హైదరాబాదు ప్లైవుడ్ యిండస్ట్రి ఒక క్యూబిక్ ఫుట్ 18 రూపాయలకు అమ్ముతున్నారు. బైట 120 రూపాయలకు అమ్ముతున్నది అది గమనించాలి. శాండల్ వుడ్ తిరుపతి, ఆ జిల్లాలలోవున్నది. ఇది చాల ప్రధానమైనది. డబ్బు వచ్చేది ఇది జపాన్ కు మద్రాసు రేవు ద్వారా పోతున్నది. చిత్తూరులో మద్రాసులో మన నిఘా సిబ్బంది ఉండాలి లేకపోతే అక్రమంగా పోతున్నదానిని అరికట్టలేమనే ఉద్దేశ్యంతో చెపుతున్నాను. ఫిషరీస్. ఇన్ లాండ్ ఫిషరీస్, మెరైన్ ఫిషరీస్ బ్లాక్ వాటర్ ఫిషరీస్. బ్లాకిష్ ఫిష్ ద్వారా ఫారెన్ ఎక్స్ చేంజ్ వస్తుంది. బ్లాకిష్ వాటర్ ఫిష్ ను ఎక్కువ చేయాలంటే ప్రైవేటు కన్ సెషన్స్ యివ్వండి. ప్రభుత్వ అధ్వర్యంలో జరగదు. ఇన్ లాండ్ ఫిషరీస్ కు మనం యిచ్చిన డబ్బు చాల తక్కువ. ఈ పద్దుకు న్యాయం చేకూర్చాలంటే యిప్పుడు కేటాయించిన మొత్తం ఏ మాత్రం సరిపోదు. అందరు మంత్రులు కలుసుకొని ముఖ్యమంత్రిపైన ఒత్తిడి తెచ్చి ఎక్కువ కేటాయింపులు జరిగితేనే మన రాష్ట్రి అభివృద్ధికి తోడ్పడుతుందని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. సాంబయ్య:— అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో రైతుకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా పోయిందనే విషయం మీకు తెలుసు. ఒక విషయం యీసమయంలో మనవి చేస్తాను. 12.40 p.m.

తుఫాను వచ్చిన, కరువు వచ్చిన ఆ సమయంలో తీసుకొచ్చిన అప్పులకు మాత్రం, ఎక్కడ తుఫానులు, కరువులు వచ్చాయో అక్కడ అప్పులను రద్దుచేసే విధానం రాష్ట్రప్రభుత్వం చేపట్టాలి. ఎందుకంటే ఈనాడు అగ్రికల్చర్ వ్యాపా

రంలాగా ఉన్నది కాబట్టి, ఎరువులు ఉన్నా లేకపోయినా, పురుగు మందులు లేకపోతే పంటలు వుండవు, కాబట్టి అది పెట్టుబడి క్రిందకు వస్తుంది. పెట్టుబడి అయినప్పుడు, అది వ్యాపారం, పరిశ్రమ క్రిందకు వస్తుంది. పారిశ్రామిక వేత్తలకు మనం చాలాసౌకర్యాలు చేస్తున్నాం. మనందరికి తెలిసిన విషయమే, ఈమధ్య వచిన న్యూస్ పేపర్ రిపోర్టు కూడా ఉంది. కోల్ ఇండియా వారు 50 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని అంటే-ఈకోల్ వాడే పరిశ్రమలకు లాభం అన్నట్లేగదా-అదేవిధంగా 1200 కోట్లు రు.లు, పారిశ్రామికులకు రావలసిన బకాయిలు సెంట్రల్ గవర్నమెంట్ టాలరేట్ చేసింది ఇన్ని వందల కోట్ల రూపాయలు పారిశ్రామికులవిషయంలో టాలరేట్ చేసినప్పుడు, రైతులు శ్రమపడి వారి తప్పు లేకుండా-కరువు వచ్చి తుఫాను వచ్చి, వర్షాలు విపరీతంగా పడి, పంటలు నష్టపోయినప్పుడు. ఇది మానవాతీతమైన విషయం కాబట్టి,ఎక్కడెక్కడ ఇటువంటి పరిస్థితుల వలన నష్టం జరిగిందో అక్కడ మాత్రం, అదే సమయానికి అప్పులు రద్దు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. చెయ్యమని అడిగే హక్కు రైతులకు ఉన్నది. చెయ్యవలసిన బాధ్యత అటు కేంద్రప్రభుత్వం పైన ఇటు రాష్ట్రప్రభుత్వం పైన వున్నది. మరొక విషయం కూడా వుంది. 1977వ సంవత్సరంలో గంటూరు, కృష్ణా, జిల్లాలలో సైక్లోన్ వలన అపారంగా నష్టం జరిగింది. అప్పుడు కేంద్రప్రభుత్వం నుంచి, టి.ఆర్. గణపతి, రిజర్వుబ్యాంకు డెప్యూటీ గవర్నర్, వచ్చి చూడటం జరిగింది. 14 జాతీయం చేయబడిన బ్యాంకుల కస్టోడియన్‌గా వున్న చైర్మన్ వచ్చి చూడటం, పంటలకు జరిగిన నష్టానికి రెమిడీస్ గురించి ఆలోచించడం జరిగింది. ఆయన గుంటూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించి అప్పులు మొత్తం రద్దుచెయ్యాలని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఇప్పటివరకు అది ఏమైనదో తెలియదు. అందువల్ల ఇటువంటి పరిస్థితులలో వారికి తప్పకుండా రద్దు చెయ్యవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం. మన రాష్ట్రములో కూడా, హరియానా, పంజాబ్ లలో వలె ఏరియల్ స్ప్రే చేయించమని కోరుతున్నాను. అక్కడ నేరుగా ఫ్యాక్టరీస్ నుంచి పురుగు మందులు తెప్పించి, ఎక్కడెక్కడ పురుగు పట్టిందో-డిమాన్ స్ట్రేటర్సుకు టార్గెట్ నిర్ణయించి, ఆ పురుగు పట్టడం దానిని నిర్మూలించే బాధ్యత వారిదిగా నిర్ణయించి చేస్తున్నారు. మన డిమాన్‌స్ట్రేటర్సుకు కనీసం సైకిల్సు కూడా లేవు వారు అక్కడకు వెళ్ళి, యీపెస్ట్స కంట్రోలుకు చర్యలు తీసుకొనే అవకాశమే లేకపోతున్నది.

ఇంక వడ్డీ, రైతులపై కూడ బ్యాంకు వడ్డీలాగా వడ్డీవేస్తున్నారు. ఇప్పుడు దాదాపు జాతీయం చేయబడిన బ్యాంకులలో 18 పర్సెంటు దాకా వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రకృతిపై ఆధారపడి పండించేవారు 18 పర్సెంట్ కట్టడం సాధ్యమయ్యే విషయం కాదు. వచ్చిన దానిపై 2 పర్సెంట్ లాభం వేసుకొని తక్కువ రేటు వడ్డీకి వీరికి ఇవ్వాలి.

తరువాత మనం చెరుకు ఎంతో పెంచాము, ఎంతో చేశామని సంతృప్తి పడుతున్నాము. వాస్తవానికి, అడవి తుమ్మ-రోడ్ల వెంట మొలిచే తుమ్మ-టన్ను 175 అంటున్నారు. అందువలన, సంవత్సరమంతా కష్టపడి పండించే దానికి 185 ఇవ్వండి సరికాదు, దీని రేటు పెంచాలి.

ఇంక ప్రతి విషయంలో-ఆరేడు సంవత్సరాల క్రిందట రేటుకు ఇప్పటిరేటుకు ఎంత తేడా ఉందో చూడండి. వరలక్ష్మి-ఇవాళ నాలుగైదు వందల కంటే ఎక్కువ పెట్టి కొనే పరిస్థితి లేదు. ఈ విషయం కూడా దృష్టిలోకి తీసుకోవాలి.

టొబాకో విషయంలో-ఎక్స్‌పోర్టర్‌కు మినిమమ్ రేటు వస్తుంది తప్ప పండించి వాడికి లేదు. దాదాపు 700 కోట్ల రు.లు ఎక్సయిజ్ డ్యూటీద్వారా 135 కోట్లు ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ సంపాదించే ఈ టొబాకో పండించే రైతుకు మీరు రేటు ఇస్తున్నారు? ఏ ప్రభుత్వమూ వీరి విషయం పట్టించుకోకపోవడం చాలా శోచనీయమైన విషయం. అందువలన, కాటన్ కార్పొరేషన్‌ను మినిమం ప్రైస్ ఫిక్స్ చేసే విధంగా చూడటం, టొబాకో బోర్డుకు మినిమమ్ ప్రైస్ ఫిక్స్ చేసి అథరైజ్ చేసే అధికారం ఇచ్చేట్లు చూవాల. లేకపోతే, రాష్ట్రస్థాయిలోనే కాటన్ కొనే ఏర్పాటు, టొబాకో కారొపరేషన్ ఏర్పాటు చేసి, వారికి మినిమమ్ ప్రైస్ యిచ్చి కొనే ఏర్పాటు చెయ్యాలి ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి— అధ్యక్షామహాశయా, ముఖ్యమైన డిమాండు పైన ఇవాళ చర్చ జరుగుతున్నది. మత్స్యపారిశ్రామికుల విషయం వుంది మంత్రి వర్యులు చాలా ఉత్సాహంగా చేస్తున్నారు. కాని, తెలంగాణాలో ఇన్‌లాండ్ ఫిషరీస్ డెవలప్‌మెంటుకు తగినంత డబ్బు కేటాయించ లేదు. దీనినొక రూరల్ ఇండస్ట్రీగా డెవలప్ చేసే అవకాశమున్నది. చాలా లాభాలు వస్తాయి, మొట్ట మొదట ఏ పరిశ్రమ మొదలు పెట్టాలన్నా కొంత—ఎలిమెంట్ ఆఫ్ సబ్సిడీ ఉండేది. ఇప్పుడు, ఇందులో కూడ—యీ స్కీమ్సులో ఎలిమెంట్ ఆఫ్ సబ్సిడి వుండాలని మనవి చేస్తున్నాను.

ఇంక, కోఆపరేటివ్ డిపార్టుమెంటును చూస్తే—ఇది బాగా పెరిగిపోతున్నది ఎట్లా పెరిగిపోతున్నదంటే —అది విగిరిపోయె ప్రమాదమున్నది. మీరు లాండు డెవలప్‌మెంట్ బ్యాంక్ చూడండి, దానిలో, వేరే డిపార్టుమెంట్సు నుంచి 355 మందిని తెచ్చుకోవడం జరిగింది, ఇతర డిపార్టుమెంట్సు నుంచి వచ్చిన వారికి యీ డిపార్టుమెంట్సుపై ఏమి ఉత్సాహం ఉంటుంది, డెవలప్ చేయాలని ప్రేమ ఎందుకు వుంటుంది? మా డిపార్టుమెంటు నుంచి మీ డిపార్టుమెంటుకు 10 మంది రాదలుచుకున్నారు అని కో ఆపరేటివ్ డిపార్టుమెంటువారు, ఇతర డిపార్ట్‌మెంటు వారు పది మంది రాదలుచుకున్నారు అని వ్రాయడం, ఎందుకు రాదల చుకున్నారు? ఇక్కడ కొంతమందికి ప్రమోషన్స్ వస్తాయి, చివరకు కో ఆపరేటివ్ డిపార్టుమెంటు ఉద్యోగుల కొరకు వున్నది తప్ప రైతాంగంకొరకు కాదు ఇట్లా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు, లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకును కో

ఆపరేటివ్ డిపార్టుమెంటు, ఇతర డిపార్టుమెంట్సు ఎక్స్‌ప్లాయింట్ చేస్తున్నారు
12.50, p.m. మనం సహకార రంగంలో ఇచ్చేది 80 కోట్లు కంటే లేదు. దానిపై 1½ నుంచి 2 శాతం వరకు వడ్డీ తీసుకుంటున్నారు. రిజర్వు బ్యాంకు 6 శాతం వడ్డీకి ఇస్తుంటే 12 శాతం వడ్డీ రైతుల నుంచి తీసుకుంటున్నారు. ఈ లాభం అంతా ఎక్కడకు పోతున్నది? ఉద్యోగులకు డిపార్టుమెంటల్ ఖర్చులకు పోతున్నది. ఇందులో 10 శాతం డిపాజిటు పెట్టుకుంటేనే కాని రైతుకు లోను ఇవ్వరు. నిజామాబాదు జిల్లాలో ఈ విధంగా రెండు కోట్లు మిగుల్చుకున్నారు. అందులో ఏమి రైతులకు దొరకదు కాని అధికారులకు లోన్సు దొరుకుతాయి. వెనుకటి షైలాక్ కంటే అధ్వాన్నంగా వుంది కోఆపరేటివ్ డిపార్టుమెంటు. ఎటాచ్‌మెంట్ అనడం తప్ప రైతు సేవ అనేది లేదు. హజారీ కమిటీకొన్ని రికమెండేషన్లు చేసింది, భూమి తనఖా బాంకుల ద్వారా వచ్చే దీర్ఘ కాలిక ఋణాలు, గ్రామీణ సహకార సంస్థల ద్వారా వచ్చే స్వంత అప్పులు రెంటిని కలిపితే ఎడ్మినిస్ట్రేషన్ మీద అయ్యే ఖర్చు తగ్గుతుందని వారు చెప్పారు. ఆ విధంగా చేస్తే రైతులకు సేవ చేయడానికి ఒకే ఏజెన్సీ ఉంటుందని చెప్పారు. దీనిని అమలు చేసే బదులు ఇంకా నాలుగైదు బాంకుల ఎక్కువ చేసుకుని రైతులకు నష్టం కలుగచేస్తున్నారు. మిడిల్ మెన్ లేకుండా చేయాలి అనుకున్న ఈ ఉద్యమంలో క్రొత్తగా వచ్చిన ఐదు సొసైటీలు మిడిల్ మెన్ కంటె అధ్వాన్నంగా తయారవుతున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఉన్న ఎపెక్స్ సొసైటీలు తీసుకుంటే కోఆపరేటివ్ కన్‌స్యూమర్స్ సొసైటీ, వులెన్ ఫెడరేషన్, మార్కెటింగ్ ఫెడరేషను ఈ విధంగా ఉన్నాయి. రామిరెడ్డి పైకమిటి వారు మార్కెటింగు ఫెడరేషను మీద ఇంక్వైరీ జరిపారు. ఆరిపోర్టుపై ఏమి చర్యతీసుకోలేదు. ఎపెక్స్ సొసైటీలే తుప్పు పట్టి కర్షకులకు ఆలవాలమైఉంటేటి గ్రామీణ సొసైటీల గురించి చెప్పేది ఏమి ఉంది? ఓవరాల్ స్ట్రక్చర్‌ను మార్పు చేయాలి. కన్‌స్యూమర్-ప్రొడ్యూసర్ సొసైటీలను ఏర్పాటు చేయాలి. నేను వడ్లు పండిస్తే ఆ వడ్లను సొసైటీకొని నాకు కావలసిన వస్తువులను సొసైటి సప్లయి చేయాలి. ఒక వస్తువు విషయంతో ప్రొడ్యూసరైన వాడు మరొక వస్తువు విషయంలో కన్‌స్యూమర్ అవుతాడు. ఈ కొత్త పద్ధతిని అనుసరిస్తే కాని పాత పురాణం వల్ల లాభం లేదని మనవిచేస్తున్నాను. మొన్ననే ధాన్యం పై 4 శాతం లెవి వేసుకున్నాము. వ్యవసాయ మంత్రిగారు ఒప్పుకున్న ధరను కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. దానిపై 4 శాతం టాక్సు వల్ల రైతులకు నష్టంఎక్కువ అయే అవకాశం ఉంది. పంజాబులో ఎనిమిది సంవత్సరాల క్రితం నామ మాత్రంగా వడ్లు పండేవి ఇప్పుడు సెంట్రల్ పూల్‌కు పంజాబు రాష్ట్రం ఒక్కటే 8 శాతం ఇస్తున్న 8 సంవత్సరాలలో వారు వడ్లు పండించడం ఎంతైనా వృద్ధి చేసారనేది మనంఆలోచించాలి అక్కడ విశ్వవిద్యాలయాలు బాగా ఇన్‌వాల్వ అవుతాయి. శ్రీ లూధియానా విశ్వ విద్యాలయం వంటివి బ్లాకు స్థాయిలో చేసే కార్యక్రమాలు ఎక్కువగా ఉంటాయి. మనకు జిల్లా స్థాయిలో కూడా ఫెసిలిటీ లేదు. ఫీల్డ్ టు లాబ్, లాబ్ టు లాండ్ ఈ విధంగా ఉంటుంది.

ఇక్కడ ఎక్స్‌పెరిమెంటల్ ఫారు ఒక్కటి లేదు. ఇంకను రిసర్చ్ సెంటర్ లేకుండా పోతున్నది. వ్యవసాయం విషయంలో దిన దినం దిగజారిపోతున్నామని ఫిగర్స్ చూస్తే తెలుస్తుంది 1973-74 లో ఫారెస్టు లాండ్స్ 17 లక్షలుంటే 1978-79 లో 22 లక్షల ఎకరాలైనాయి. ఫారెస్టు లాండ్స్ పెరిగాయంటే వ్యవసాయం చేసే భూములు తగ్గాయన్న మాట. 1961 లో మొత్తం రాష్ట్రంలో వ్యవసాయానికి పెట్టుబడి 22 శాతం కేటాయించుకుంటే 1978-79 లో 10 శాతం కేటాయించుకుంటున్నాము. వ్యవసాయాన్ని ఎంత చిన్న చూపు చూస్తున్నామో దీనిని బట్టి తెలుస్తుంది. 1972-73 లో 25 లక్షల ఎకరాలలో ఉండే జవార్ 1978-79 కి 23 లక్షల ఎకరాలకు దిగజారింది దిగుబడి విషయం తీసుకున్నా 1973-74 లో ఎకరానికి 622 కెజీలు పండితే 1978-79 కి 533 కెజీలకు తగ్గింది జవార్ 1973-74 లో 699 కెజీలు పండితే ఇప్పుడు 605 కెజీలు పండుతున్నది వేరుశెనగ 14 లక్షల ఎకరాలలో ఉండేది ఇప్పుడు 12 లక్షల ఎకరాలకు తగ్గింది మొక్కజొన్న పంట 1436 కెజీల నుండి 1431 కెజీల తగ్గింది ప్రాజెక్టులు, బావులు బాగా చేసుకుని వ్యవసాయం వృద్ధి చేసుకుంటున్నామని మనం అనుకుంటున్నాము. కాని పరిస్థితి ఇట్లా ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో తలసరి వ్యవసాయక ఆదాయం రు 417 లు చిన్న రాష్ట్రమైన త్రిపురలో రు 541లు, హర్యానాలో రు. 817లు, పంజాబులో రు 906లు, బీహారులో రు 423లు ఉంది మనం అన్నపూర్ణ అని చెప్పుకుంటుంటాము వ్యవసాయ ఉత్పత్తిలో మనం 10 వ స్థానంలో ఉన్నాము. తలసరి 220 కెజీలు అవి సరిపోతాయా సంవత్సరానికి బ్రతకడానికి ఉత్పత్తి తగ్గింది, యాకరేజీ తగ్గింది, డబ్బు కేటాయించడం తగ్గింది ఎఫారెస్టేషను క్రింద ప్రతి సంవత్సరం ఖర్చుచేస్తుంటారు కాని ఎంతో విలువైన కర్ర కొట్టి వేస్తున్నారు. కర్ర ఎట్లా దుర్వినియోగం అవుతున్నదో పూల సుబ్బయ్య గారు చెప్పారు. టేకు కర్ర బంగారం కంటె ఎక్కువ విలువైనది. దానిని రు.13 లకు పారిశ్రామికులకు ఇస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం బిర్లా టాటాల వంటి పారిశ్రామికుల చేతులో కీలుబొమ్మలు కావడంవల్ల జాతీయసంపదను నాశనం చేసుకుంటున్నాము అడవులు నాశనమైపోతున్నాయి. వ్యవసాయ శాఖ రివెన్యూ శాఖ, ఫారెస్టు శాఖ కలిసి ఎఫారెస్టేషను జరిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్. ఆంజనేయులు:- అధ్యక్షా, సహకార, అడవులు, వ్యవసాయం, పశు 1-00 p.m
సంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్యశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ ముందుగా సహకార శాఖ గురించి మనవిచేయదలచుకొన్నాను సహకార క్షేత్రాలద్వారా గ్రామసీమలలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి సహకారం చేయాలనే ఉద్దేశ్యముతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఉపాధి లేక బాధపడుతున్న అన్ ఎంప్లాయిడ్ వారికి ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొన్నది ఈ శాఖ ఏమీ చేయడం లేదని ప్రతిపక్షాలవారు చెబుతూ వుంటారు. సహకార రంగ

ములో కోట్లకొద్దీ సేపనా అపరేషనా జరుగుతున్నది అని వింటూ వుంటాము స్వతంత్రం వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్నామనేది అనుకోవాలి కాని అంకెలలో యిది తగ్గుతున్నది, అది ఎక్కువ తున్నది అనే మాటలు మాట్లాడకూడదు. ప్రభుత్వం ఎన్నో రాయితీలను ప్రకటించింది పేద ప్రజలు ఆఫీసులకు వెళ్ళి సహకారం కావాలని అడుగుతున్నపుడు ప్రభుత్వ యంత్రాంగం సహాయాన్ని చేయలేకపోతున్నట్లు తెలుస్తున్నది. సూపర్ బజారులలో, సహకార బ్యాంకులలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలవారు చెబుతూ వుంటారు. ప్రభుత్వములో అవకతవకలు లేవు ఆ సంస్థలలో పని చేస్తున్న వ్యక్తుల వల్లనే అవకతవకలు జరుగుతున్నాయని చెప్పదలచుకొన్నాను. వ్యవసాయం, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమాభివృద్ధి ఈ దేశములో ప్రధానమంత్రి 20 సూత్రాల కార్యక్రమముతో ముడిపడివున్నాయి. వ్యవసాయ రంగములో ఎంత అభివృద్ధి చెందామనేది ప్రతిపక్షాలవారు తెలుసుకోవాలి. వ్యవసాయం చేసుకొనే వారు పశుసంపదను పెంచుకొనడానికి అవకాశం వుంది. పాడి పరిశ్రమాభివృద్ధి ఏ విధంగా జరగాలో ఆ విధంగా జరగడం లేదు. గుజరాత్ రాష్ట్రములోని ఆనంద డెయిరీ డెవలప్‌మెంటు ద్వారా గ్రామాలలోని బలహీనవర్గాలవారికి బర్రెలు యిచ్చి ఆ ప్రభుత్వం ఎంతో సహాయం చేస్తున్నది. అడవులను పెంచాలని అందరూ చెబుతున్నారు. ఇంకొక ప్రక్క కోయవారిని హింసిస్తున్నారనే మాట చెబుతున్నారు. అది సమంజసము కాదు. జిల్లా కేంద్రాలలో వున్న ఫారెస్టు ఆఫీసులలో మొక్కలు పెంచితే లాభం కలుగుతుంది. ప్రభుత్వ యంత్రాంగంలో వున్నవారు ఆత్మపరిశీలన చేసుకొని పేదప్రజానీకము కూడ తమతోటి ప్రజలు అని మరచిపోకుండా పని చేసినపుడే ఈ దేశము అభివృద్ధి చెందుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ధనరాజు:— అధ్యక్షా, ఇక్కడ చర్చిస్తున్న అన్ని పద్ధతులను బలపరుస్తున్నాను. వ్యవసాయ రంగములో గణనీయమైన అభివృద్ధిని సాధించాము. కొన్ని లోపాలు వున్నప్పటికి 1947 నాటికి, యిప్పటికి చూస్తే చాల అభివృద్ధిని సాధించామని చెప్పక తప్పదు 35 కోట్ల ప్రజలము వున్నప్పుడు ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొన్న మనము ఈనాడు 65 కోట్ల జనాభా ఉండగా మనం తింటూ ఇతర దేశాలకు ఎగుమతి చేసే పరిస్థితికి వచ్చాము. చాల సంతోషమైన విషయం. వ్యవసాయ రంగంలో సాంకేతిక నిపుణులు చాల అభివృద్ధిని గడించారనడంలో సందేహము లేదు. 1285 వరి వంగడము ఎక్కువ దిగబడి యిస్తున్నది. నేను హైదరాబాదుకు తిరుగుతూ కూడ ఎకరానికి 40 బస్తాలు పండించాను. ఇదే విత్తనాన్ని ఎంతోమంది రైతులు వేసి ఎంతో సాధించాలనే ఆశతో వుండిరి. ఈ సంవత్సరం వ్యవసాయం బాగానే వుంది. రైతులు ఎంతో సంతోషించారు. కాని దురదృష్టవశాత్తు చేను ఈనేటప్పటికి కంకి పొల్లు అయిపోయింది. దానితో రైతాంగము చాల నిరుత్సాహ పడుతున్నారు. దోమ తెగులు వచ్చి అవస్థ పడుతున్నారు. నేను కొన్ని మాసూళ్ళు చూశాను. 30, 40 బస్తాలు అవుతుందనుకొన్న చేలు ఎకరానికి 10, 12 బస్తాల

కన్న కాలేదు. సకాలములో కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు గిట్టుబాటు ధర యివ్వక పోతే తక్కువధరకు కొని తినాలనే ఉద్దేశముతో మిల్లర్స్ ఎదురు చూస్తున్నారు. మంత్రిగారు ఆ ప్రాంతాలకు వెళ్ళి స్వయముగా పరిశీలన చేయాలని కోరుతున్నాను. కొనుగోలు కేంద్రాలు కొన్ని పర్మినెంటు ప్లేసెస్‌లో యిచ్చాము ప్రతి సంవత్సరం వాటిని అవే స్థలములో పెడుతున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అక్కడకు తెచ్చి వారు యిచ్చే పావలా, అర్థరూపాయో తీసుకొని పోతున్నారు. ఈ కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యము ప్రభుత్వానికి ఎంతవరకు ఉపకరిస్తుంది? టార్పాలిన్ కప్పినా వర్షాలకు ధాన్యము తడిసిపోయి చెడిపోతున్నాయి. అందువల్ల శాశ్వత పద్ధతుల మీద రేకు షెడ్స్ వేసి జాగ్రత్త పెట్టడానికి చర్యలు తీసుకోవాలి. పశుగణాభివృద్ధికి, పాడిపరిశ్రమకు ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు. రైతులకు ఎంతవరకు ఉపయోగపడదనేది చెప్పడం కష్టము. రెండున్నర సంవత్సరాలుగా మంత్రిగారికి 2, 3 రిప్రజెంటేషన్స్ యిచ్చి వున్నాను. మా రైతులు పాట్ చూపించి, బిల్డింగ్ కట్టవలసి వస్తే డొనేషన్ యిస్తామన్నా వెటరినరీ హాస్పిటల్‌ని నిర్మించకపోవడం వల్ల నేను కళ్ళారా చూస్తూండగానే 5000 బర్రెలు చచ్చిపోయాయి వెటరినరీ హాస్పిటల్ లేకనే ఈ యిబ్బంది కలుగుతున్నది. మనిషికి హాస్పిటల్ సౌకర్యం దగ్గరలో లేకపోతే మంచం మీద వేసి అయినా తీసుకు వెళ్ళవచ్చు కాని పశువులను అట్లా తీసుకువెళ్ళడం సాధ్యంకాదు. డైరెక్టరుగారు పరిశీలనచేసి గ్రామ ప్రాంతాలలో అటువంటి సౌకర్యాన్ని కల్గించాలని మనవి చేస్తున్నాను. మా ప్రాంతములో పసుపుకు సరియైన ధర లేదు. రైతులు నిరుత్సాహ పడుతున్నారు. ప్రత్తి పొగాకు విషయంలో శ్రద్ధ తీసుకొన్నట్లుగానే పసుపు విషయంలో కూడ తగు చర్య తీసుకొనవలసి వుంది

శ్రీ డి. వెంకటరావు :— అధ్యక్షా, గ్రామాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధికి సహకారోద్యమం, పంచాయతీ రాజ్ రెండూ ప్రధానమైనవి ఈ మధ్య సహకార కార్యక్రమాలు, వాటి అభివృద్ధి గురించి ప్రభుత్వం ఎన్నో విధాల చిన్న చూపు చూడటం జరుగుతున్నది. గత పద్దు మూవ్ చేసిన సందర్భములో కూడ ఎన్నికలు జరుగుతాయని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు కూడా జరుగుతాయని చెబుతున్నారు. ఏదో విధంగా అప్పటికీ వాయిదా వేసుకొంటూ పోవడం జరుగుతోంది. సహకార సంఘాలు, మార్కెటింగ్ సంఘాలు వున్నాయి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో నేను సమాధానం చెప్పేటపుడు అనౌన్స్ చేస్తాను.

శ్రీ డి. వెంకటరావు:— సహకార సంఘాలను స్థాపించుకొని, వాటి ద్వారా అప్పులు పొంది అభివృద్ధి అయ్యేదానికి ఏర్పాటైన సహకార సంఘాల సభ్యుల స్థానములో ప్రభుత్వాధికారులను నియమించి, సంఘాలను బలహీనం చేయడం జరిగింది. దానివల్ల సహకార సంఘం మీద, సహకారోద్యమం మీద వాటిల్లో సభ్యులైనవారికి విశ్వాసం లేకుండా పోయింది. జిల్లా సహకార బ్యాంకులు బలహీనంగా వున్న కారణంవల్ల రైతులు పరపతి సౌకర్యం కోసము

బ్యాంక్స్‌వైపు పోవడం, వారు అనేక నిర్బంధాలు పెట్టడంవల్ల ఉత్పత్తి తగ్గుతున్నది. ప్రైవేట్ బ్యాంక్స్ నడిపించేవారికొరకు, పెట్టుబడి పెట్టేవారి కొరకు వుండడం, హెచ్చు వడ్డీ రేటు వుండడం వల్ల అప్పులను తీసుకొనే సామాన్యరైతుల పరిస్థితి బాగుపడడం లేదు. భూమి తనఖా బ్యాంక్, కేంద్ర సహకార బాంక్‌లలో ఎన్నోకోట్లరూపాయలు నిల్వ వున్నాయి. కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంక్‌లోను, కేంద్ర సహకార బ్యాంక్స్‌లోను తక్కువ వడ్డీ తీసుకొని ప్రయిమరీ సొసైటీలు, తాలూకా బ్యాంక్స్‌కు వడ్డీ ఎక్కువ యిస్తే వాటి పోషణ మంచిగా జరుగుతుంది. గిడ్డంగులగురించి చాలామంది సెప్పడం జరిగింది. ఈ సంవత్సరం పంట వచ్చినపుడు బస్తా 100 రూపాయలకు అమ్మకం జరిగింది. ఈ రోజు రు. 150 లు వుంది. గ్రామాలలో రైతులకు పండించిన పంట నిల్వ చేసుకొనే అవకాశం వుంటే ఇప్పుడు వుండే రేటు దొరికే అవకాశం వుంటుంది. లేదా 50 రూపాయల చొప్పున చూసుకుంటే ఎకరానికి 10 బస్తాలు పండుతుంటాను కొన్నపుడు 50 x 10 = 500 రూపాయలు రైతుకు ఎకరానికి నష్టము వస్తున్నది. పండించేవాంకిగాని, వినియోగదారులకు గాని లాభము కల్గడము లేదు. ఎవరిదగ్గర డబ్బు వుండి నిల్వ చేయగలరో వారికి లాభము కలుగుతున్నది. మిల్లర్స్ లాభపడుతున్నారు. నెలల క్రితము ఏ ధర వుంది, ఇప్పుడు ఏ ధర వుందనేది చూసినపుడు ఎకరానికి 3,4 వందలు తేడా వస్తున్నది. లాండ్ సీలింగ్ వచ్చిన తరువాత 40 ఎకరాల కన్న ఎక్కువ భూమి వున్న రైతు లేడు. మా చిన్నతనములో గ్రామంలో 3,4 వందల ఎకరాలు వున్నవారు 10 మంది వరకు వుంటే ఇప్పుడు ఒక్కరు కూడ లేరు. వ్యవసాయాలు బాగా లేకపోవుట వల్ల బస్తీలకు పోయి బ్రతికితే బాగుంటుందనే ధోరణి బాగా వచ్చింది. చిన్న పెద్ద లేకుండా అందరికి వ్యవసాయాభివృద్ధి బ్యాంక్స్ ద్వారా అప్పులు యివ్వాలి. ఇ.సి.ఫీజు, రిజిష్ట్రేషన్ ఫీజు అందరు రైతులకు మాఫీ చేయాలి. పాల ఉత్పత్తి, గుడ్ల ఉత్పత్తి రైతులకు సంబంధించినది. గ్రామాలకు సంబంధించినది. గ్రామాలు మామూలుగానే వున్నాయి పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఉపాధి కల్పన క్రింది బర్రెలను, కోళ్లను పెట్టుకోవాలంటారు కాని మార్కెటింగ్ సౌకర్యాలు లేక ఎంతోమంది గిరిజనులు పౌల్ట్రీ ఫారమ్స్‌ని మూసివేయడం జరిగింది. పాలు కొనుగోలు ధర రు. 1.50, అమ్మకపు ధర రు. 2.00 లు. ఈ మధ్య వున్న తేడా ఎవరు అనుభవిస్తున్నారో అర్థము కాకుండా వుంది. గ్రామాలలో చేనేత, గీత కార్మికులు, మత్స్య పారిశ్రామికులు వుంటారు 10 శాతం వరకు వీరు వుంటారు. నదులు, సముద్రాలు వున్నాయి. మత్స్య పారిశ్రామికులు చేపలను బాగా పట్టుకొని, తద్వారా లాభపడాలని నివేదికలో చెప్పారు. తెలంగాణాలో కాల్వలు, వాగులు లేవు. ఇక్కడ చేపలను పెంచడానికి ఏమిచర్యలు తీసుకోవాలని అడుగుతున్నాను. వర్షాలుపడనప్పుడు గుంటలలో నీరు నిల్వచేసి చేపలను అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటే ఈ వృత్తికి సంబంధించిన వారి ఆర్థిక పరిస్థితి బాగు పడడానికి అవకాశం వుంటుంది.

మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను, కోఆపరేటివ్ వ్యవస్థ కేంద్ర స్థాయి, 1.20 p.m.
జిల్లా స్థాయి, తాలూకా స్థాయి అని మూడు అంతస్తుల్లో వున్న దానిని తీసివేసి రెండు అంతస్థుల్లో పెడితే ఒక యాజమాన్యం క్రింద వుద్యోగులకు అవకాశాలు గాని, ప్రమోషన్సు గాని అవకాశం వుంటుంది. వడ్డీ కూడ కొంత తగ్గించే అవకాశం వుంటుంది. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామచంద్ర రాజు :— అధ్యక్షా, వ్యవసాయం, కోఆపరేషను చేపలు, అడవి మంత్రులు పెట్టినటువంటి డిమాండ్సు మాత్రం చాలా బాగానే వున్నవి. అయితే నేను రైతుగా ప్రస్తుతం చేపలు పెంచే వాడిగా అడవులు పెంచడానికి ప్రయత్నం చేసేవాడిగా కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తాను. పండించడం తేలిక కాదు, కష్టము. ఉత్పత్తి చేసే వాడికి, కొనే వాడికి మధ్యన వున్న తేడాను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధానాలను మార్పు చేయకపోతే పూర్వము నుండి వచ్చిన ఫ్యూడలిజం యింకా వుందా అనిపిస్తుంది. పండించేవాడు రైతు. రైతు ధాన్యాన్ని కొనేవారు వేరు, అనుభవించే వారు వేరు. మేము ఎఫ్.సి.ఐ. కి క్వింటాల్ 100 రూపాయలకు అమ్మితే దానిలో 10 రూపాయలు కట్ చేస్తాడు. దేనికి? క్వాలిటి బాగా లేదని, కాని వారు 110 రూపాయలకు అమ్ముతున్నారు. మా వద్ద చెడ్డ ధాన్యం క్రింద తగ్గొటిన డబ్బును కలుపుకొని, రైతుకు రావలసిన పది రూపాయల కష్టార్జితాన్ని రైతుకు యివ్వకుండా యీ ఎఫ్.సి.ఐ. 25 రూపాయల తేడాతో ఆ ధాన్యాన్ని అమ్ముతారు. ఉత్పత్తి చేసేవాడికి కష్టానికి తగిన ఫలితం లేనటువంటి పూర్వపు పరిస్థితి కొనసాగించడం మంచిది కాదు సాగడానికి వీలు లేదు. కష్టపడిన రైతుకు తన కష్టార్జితం మిగలాలి. అదే విధంగా పాలు విషయం చూడండి. రు 1.60 పైసలకు 7 7 కొవ్వు వున్నటువంటి పాలను తీసుకుంటున్నారు. కాని 3 పర్సెంటు కొవ్వు గల పాలను యిక్కడ హైదరాబాదులో రు 2.80 పైసలకు అమ్ముతున్నారు ఇది దారుణమైనటువంటి దోపిడీ విధానంగా కన్పిస్తున్నది. కాని న్యాయసమ్మతంగా కష్టపడి పాలు, ధాన్యం వుత్పత్తి చేసే రైతుకు గిట్టుబాటు ధర రావడంలేదు. దానిని మార్చి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టానికి తగిన ఫలితం వచ్చేలాగా ఖచ్చితంగా అమలు జరపాలి ఎవరైతే కష్టపడుతున్నారో వారికి డబ్బురావాలనే వుద్దేశముతో వున్నతమైన ఆశయాలతో వున్నతమైన పద్ధతులలో-పాత పద్ధతులనుమార్చి,పాత విధానాలను తగలబెట్టి-కొత్త విధానాలు రూపొందించాలని ఇందిరా కాంగ్రెస్ విధానాలు, నినాదాలు ఎన్నికల ప్రణాళికలో వుంది. అవిఅమలు జరపడానికి మన ప్రభుత్వం కొత్త పద్ధతులను అవలంభించాలి. అలా చేయకపోతే మన పార్టీకి అన్యాయం చేసినవారం అవుతాము. రెండవది, ధాన్యోత్పత్తి చేయ వలసినదానికి సంబంధించిన రేట్సు ఎక్కువగా పెరగడంవల్ల యివాళ వ్యవసాయం మానివేసి మేమంతా చేపల కొరకు, చెరువుల కొరకు పోతున్నాముఇదే కొనసాగితే మీరు బియ్యం కొనుక్కునే పరిస్థితి వస్తుంది. రాష్ట్రానికి గిట్టు బాటు ధర లేక యివాళ 30 బస్తాలు పండించే రైతు నాశనం అయిపోతున్నాడు.వ్యవసాయిం లేదు, ఇవాళ గట్టున ఉండి నవ్వుతున్నాడు, రేపు పడుస్తున్నాడు ఎల్లుండి ఆత్మహత్య చేసుకుంటాడు. అందుకని రైతుకు గిట్టుబాటు

ధర యివ్వాలి. మీకు ఎందుకు యివ్వాలి పాలు, ధాన్యం? మీరు యీ వూరిలో కులుకుతున్నారంటే ధాన్యం పాలు సప్లయి చేసే పరిస్థితి మీకు ఎందుకు? బియ్యంయిచ్చే పరిస్థితి మీకు ఎందుకు? వర్తకులు, మధ్యదళారీలు మేడలు కట్టుకుంటుంటే రైతు గ్రామాల్లో దిక్కు లేకుండా పోయాడు. ఈ పరిస్థితులు మారాలి. పట్టణాలలో అమ్మవలసిన పని లేదు. పట్టణాలయొక్క అభివృద్ధిని అరికట్టాలి. పట్టణ దోపిడీ విధానాన్ని అరికట్టాలి. పల్లెల్లో రైతులను చూడవలసిన పరిస్థితి ప్రభుత్వానికి వుంది అని కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. గా చెబుతున్నాను. ప్రత్యేకంగా ఒక విషయం చెబుతాను. ఏగ్రో ఇండస్ట్రీస్ అని పేరు పెట్టారు. ఏమి యిస్తారు? రైతులకు గ్రామాల్లో వ్యవసాయోత్పత్తులకు తయారు చేసే పరిశ్రమలను స్థాపించాలన్న వున్నతమైనటువంటి ఆశయముతో దానిని స్థాపించారు. అయితే ఎంత డబ్బు యిస్తున్నారు? డబ్బు లేనప్పుడు ఏమి సాధిస్తుంది? మాకు ఒక గడ్డపార కావాలంటే విజయవాడకు, హైదరాబాదుకు పోవలసి వస్తుంది. అందుకని ఉత్పత్తిని పెంచడానికి రైతులకు కావలసినవి అందజేయడానికి ఏగ్రో ఇండస్ట్రీస్‌కు కావలసిన డబ్బు యివ్వాలి. యిచ్చి తీరాలి. పాత విధానాలను మార్చాలని ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్నాను. పోతే రైతు రెండు సార్లు వడ్డీ చెల్లిస్తున్నాడు. జూన్‌లో వ్యవసాయం చేసుకుంటాడు, జూన్‌లో కావాలి అప్పు. అయితే ఆగస్టులో చెల్లిస్తాడు. మూర్పుల కొరకు పెండ్లాం మెడలోని పుస్తెను తాకట్టు పెడతాడు. వడ్డీ ఇవ్వాలి, ఆగస్టు వస్తుంది-అందుకని కో ఆపరేటివ్ మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను. ఏ బ్యాంకు ఎప్పుడెప్పుడు అప్పులు యిచ్చింది ఎం.ఎల్.ఏ. లకు లిస్టు సప్లయి చేయాలని కోరుతున్నాను. అందులో నిరూపణలు ఉన్నవి. సెంట్రల్ బ్యాంకు వారితో నేను యిదివరకు మాట్లాడాను. వారు సెప్టెంబరులో కూడా యిస్తారు. అందుకని రైతు తన వ్యవసాయానికి రెండు సార్లు వడ్డీ చెల్లిస్తాడు. మొదట వూరిలో వడ్డీవ్యాపారస్తునికి, రెండవది బ్యాంకు వడ్డీ. ఈ రెండు వడ్డీలు పోవాలంటే వారు వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ముందుగానే అప్పులు యివ్వాలి. ఇంకొక దురదృష్టం, ఇప్పటికి మూడు సంవత్సరాల నుండి చెబుతున్నాను. ధాన్యం ధర ఎప్పుడు కూడ ధాన్యం మార్కెటులోనికి వచ్చిన తరువాత నిర్ణయం చేస్తున్నారు, దాల్వాలో చేశారు. పది రూపాయలు అన్నారు. ప్రభుత్వం ప్రకటన చేసింది. మంత్రిగారి ప్రకటన జి.ఓ. జి.ఓ. కాదంటారా ప్రకటించండి. మా ప్రకటనకు జి.ఓ. వచ్చేవరకు విలువ లేదని చెప్పండి. మంత్రిగారి ప్రకటన రోజునుండి పోయినటువంటి రైతులకు పది రూపాయలు చెల్లించాలని కోరుతున్నాను ధాన్యం ధరను మళ్ళీ పెంచుతున్నది సెంట్రల్ గవర్నమెంటు. దాళ్వా మా భీమవరం తాలూకాలో వచ్చింది. కాబట్టి ప్రకటించవలసింది వెంటనే ప్రకటించాలి. పురుగులు పట్టిన ధాన్యం గురించి మినిస్టరుగారు ఆఫీసర్లను పంపించారు. వారు రిపోర్టు కూడా యిచ్చారు. పొల్లు అయిపోయి పురుగులవల్ల నశించిపోయిన ధాన్యానికి సంబంధించిన రైతులు ఎంత మంది ఉన్నారో వారికి సబ్సిడీ యివ్వాలి. లేకపోతే మా డబ్బు కోట్ల రూపాయలు ఎఫ్.సి.ఐ. వారి వద్ద వుంది. దానిని తిరిగి

మాకు యిచ్చే కనీస ధర్మ ప్రభుత్వం మీద వుంది. రైతు దెబ్బతింటే వ్యవసాయకూలి దెబ్బ తింటాడు, గ్రామాల్లో సరైన సౌకర్యాలు లేకుండా వున్నవారు యిద్దరు. రైతు, రైతు కూలి. వారు యిద్దరు బాగా లేకపోతే మా ప్రభుత్వం లేదు. వారి వల్లనే మనం ప్రభుత్వములోకి వచ్చామనేది మరచిపోకుండా పాత విధానాలను స్వస్తి చెప్పి కొత్త పరిపాలన పద్ధతులు గ్రామాల్లో ప్రవేశపెట్టాలని మంత్రివర్గాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నారు. 1 30 p. m.

శ్రీ పోలిన్న చిన అధ్యక్షా, ప్రవేశ పెట్టినటువంటి డిమాండ్సును అన్నింటిని బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా మనవి చేయాలనుకుంటున్నాను. కోఆపరేటివ్ బ్యాంకుల నుండి ఎల్. ఎం బి.ల నుండి రెండు ఎకరాలు వున్న రైతులు తనఖా పెట్టి బావులు త్రవ్వుకోడానికి లోన్సు తీసుకున్నప్పుడు యీ మధ్యన మనం అసెంబ్లీలో కూడా ఒకటి పాసు చేశాము. 50 అడుగుల లోతున నీరు పడకపోయిన పక్షంలో నూటికి పాతిక రూపాయలు వారికి అప్పులో నుండి మినహాయించాలని- ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద యిలాంటి చిన్న రైతాంగం బావులు త్రవ్వుకోడానికి తీసుకున్న అప్పులలో ఎక్కడయిన ఆ విధంగా మినహాయింపు యిచ్చారా? యివ్వకపోతే యిప్పుడయినా పరిశీలించి యిస్తారా? ఆ రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. సామాన్యంగా యీ రెండు ఎకరాలు తనఖా పెట్టినప్పుడు చక్రవడ్డీ కడుతూ - మొన్ననే అది తీసివేశాము అనుకోండి అంతకు ముందు వేసినపుడు చూసే ఆరైతుకు అరెండెకరాల భూమి అమ్ముకునే పరిస్థితి వస్తుంది. 50 అడుగుల లోతుకుపోయిన నీరు రాక పంట పండించుకునే పరిస్థితి లేక యిచ్చిన అప్పుకు వడ్డీ కట్టుకోలేని పరిస్థితి ఏర్పడి ఆ భూమిని అమ్ముకోని మీకు వడ్డీ చెల్లిస్తాడు యిలాంటి చిన్న రైతులు ఆంధ్రదేశంలో ఎక్కువగా వున్నారు. మనం యిక్కడ పాసుచేసింది అమలు జరిపే స్థితిలో వున్నట్లు కనబడడంలేదు. కాబట్టి తమద్వారా కోఅపరేటివ్ మినిష్టరుగారిని కోరేది, అది పరిశీలించి అందనటువంటి వారికి ఆ మినహాయింపు అందించవలసిందిగా మనవి చేస్తున్నాను. నేను విశాఖపట్టణం, లంకా కొన్ని జిల్లాలు చూసాను. సేద్యం చేసుకొనుటకు బావులు త్రవ్వుకొనే నిమిత్తం అప్పులు తీసుకొన్నారు పేద రైతులు. ఆ డబ్బు కట్టడానికి రైతులు ఆ ఆఫీసుకు వెళ్ళేప్పటికి ఆ అధికారులు లేకపోవడం మరల వారు తిరిగి గ్రామాలకు వెళ్లడం జరుగుతున్నది. ఈ విధంగా నాలుగుసార్లు తిరిగేటప్పటికి ఎంత ఖర్చు అవుతుందో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలి అని కోరుతున్నాను. ఆ విధంగా రైతు నష్టపడుతున్నాడు. ఆ బావిని 50 అడుగులు త్రవ్విన తరువాత నీరు పడిందో లేదో చూడడానికి ఇనస్పెక్టరును తీసుకొని రావడానికి రైతు అనేకసార్లు తిరగవలసి వస్తున్నది. ఆయన దగ్గరకు రైతుపోతే రేపు రా, ఎల్లుండి రా అని త్రిప్పుతున్నారు. ఆ విధంగా రైతులు వారి చుట్టూ తిరగవలసినపరిస్థితి ఈ నాడు ఏర్పడి దని మనవిచేస్తున్నాను.మన ఆంధ్రప్రదేశ్ లో

ఇటువంటివి ఎన్ని కేసులు ఉన్నాయో ఒకసారి మంత్రిగారు పరిశీలిస్తారా? మీరు సహాయింపు క్రింద ఇచ్చిన 25% ఎవరికైనా ఇచ్చారో, లేదో కూడా తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను విశాఖపట్టణంలో శ్రీ పోతిన అది... అనే వ్యక్తికి 2 ఎకరాల 3 సెంట్లు భూమి ఉంది. ఆయన బావి త్రవ్వు కొనుటకు లోను తీసుకొని త్రవ్వారు. ఆ బావిలో నీరు పడిందో లేదో చూడడానికి ఇనస్పెక్టరును రమ్మని గత సంవత్సరంన్నర నుంచి ఆయన అధికారుల చుట్టూ తిరిగాడు. నేను ఈ విషయం మంత్రిగారికి కూడా తెలియజేసాను. నీరు ఎంతపడింది, 25% సబ్సిడీ ఇవ్వవచ్చా లేదా అని చెప్పడానికి కూడా వారికి తీరిక ఉండడంలేదు. చివరకు ఆ వ్యక్తి తనకున్నటువంటి 2 ఎకరాల 3 సెంట్లు అమ్మి బాకీ కట్టాడు. ఆ విధంగా ఉన్నటువంటి రైతులు ఎంతమంది ఉన్నారో అధికారులు పరిశీలిస్తున్నారా? అధికారులు ఆ విధంగా రైతులను బాధించకుండా ప్రభుత్వం చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. విజయవాడలో చౌక డిపోలు పెట్టారు. అవి సక్రమంగా నడవడం లేదని మనవి చేస్తున్నాను. అక్కడున్న సూపర్ బజారులో కూడా సరుకులు అందుబాటులో ఉండడం లేదు. అక్కడ లైనులో నిలబడాలి బలవంతుడే అక్కడ కూడా అన్ని వస్తువులను తీసుకొని పోతున్నాడు. ఈ చౌక డిపోలనుంచి రాత్రి సమయంలో సరుకులు తీసుకొనిపోయి బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ఆ విధంగా జరుగకుండా చూడాలని మనవి చేస్తున్నాను అక్కడున్న వస్తువులు పేదవారందరికి కూడా అందేట్లు చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. విజయవాడలో బళ్ళు తోలుకునేవారికి, పోర్టర్సుకు కూడా అందుబాటులో లేవు. వారికి యూనియన్ ఉంది ఆ యూనియన్‌కు ఒక డిపో ఇస్తే వారు చేసుకుంటారు. విజయవాడలో నాలుగు డిపోలు ఇవ్వబోతున్నారు. ఇంతకు ముందు డిపోలు ఇచ్చినవారికి, క్యాన్సిల్ చేసినవాడి బావమరిదికి ఇవ్వకుండా జాగ్రత్తగా పరిశీలించి ఇవ్వాలని కోరుతూ టైము లేదని అంటున్నారు కనుక ముగిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి ఎల్లయ్య:—అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన కోఆపరేషన్, ఫారెస్టు, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండరీ, డెయిరీ డెవలప్‌మెంటు, ఫిషరీస్ డిమాండ్లను బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చెయదలచు-కున్నాను ఈనాడు అనేక రకాలైన పశువులు కొనుక్కొనుటకు, పాడి పశువులు కొనుక్కొనుటకు, జెర్సీ ఆవులను దూడలను కొనుక్కొనుటకు, గేదలను కొనుక్కొనుటకు సబ్సిడీ ఇస్తున్నారు వారి ఆర్థికవనరులు కలుగజేస్తున్నారు. ఒంగోలు జాతికి సంబంధించిన ఆవులు 15 నుంచి 20 లీటర్ల వరకు పాలు ఇస్తున్నాయి. అటువంటి జాతి రోజురోజుకు క్షీణించిపోతున్నది. ఒంగోలు జాతి ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతి చెందినదని తమందరికీ తెలుసు. అటువంటి జాతిపడిపోకుండా ఆ జాతి అభివృద్ధికోసం ఒంగోలులో రైతులనుంచి 300 ఎకరాలను సేకరించారు. అక్కడ ఒంగోలు జాతి పశువుల పెంపకం కేంద్రాన్ని

మంత్రిగారి అధ్యక్షతన లోగడ ఏర్పాటు చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఈ జాతి పశువులకు ప్రథమ తెచ్చుకోనడం జరిగింది. వీటిని రెండు లక్షల రూపాయలకు కూడా కొనుగోలు చేయడం జరిగింది. వీటి అభివృద్ధికి మన మంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటు నుంచి డబ్బు అడగడం జరిగింది. కాని వారు ఇవ్వలేదని మంత్రిగారు అన్నారు. మరల ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసి ఆ డబ్బు వచ్చేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఈ ఒంగోలు జాతి పశువులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కృషి మధ్యలో కుంటు పడకుండా పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను. ఈనాడు పేద వర్గాలకు, రైతులకు, ఇతరులకు అనేక రకాల పాడి పశువులు కొనుక్కొనుటకు లక్షల, కోట్ల రూపాయలు ఇస్తున్నాము. వారు ఉత్పత్తి చేసిన పాలకు సరైన రేటు రావడం లేదు. ఉత్పత్తిచేసేవారికి 50 పైసలు చొప్పున ఇస్తూ ఆ పాలను 3, 4 రూపాయలకు అమ్ముతున్నారు. పాడిపరిశ్రమాభివృద్ధి శాఖవారి సిబ్బంది, ఎక్స్‌పెండిచరు ఖర్చులు క్రింద 10 లేక 20 % మినహాయించుకొని మిగిలినది ఉత్పత్తి దారుకు అందేటు చూడాలని కోరుతున్నాను. నేను ఇటీవల కరీంనగర్‌లో రెండు సహకార సంఘాలు చూశాను. వాటిద్వారా అనేక పేదవర్గాల రైతులకు పూర్తిగా సహకారం అందుతున్నది, అదేవిధంగా రాష్ట్రమంతా చేయగలిగితే ఎంతో బాగుంటుందని మనవిచేస్తున్నాను ఈ నాడు ఉత్పత్తి చేస్తున్న సరుకులు అమ్ముకొనడంలో మధ్య దళారీలు లేకుండా చూడాలి. ఈ నాడు పుగాకు, పత్తి, ధాన్యం మొదలైన పంటలను అమ్ముకొనడంలో మధ్య దళారీ పద్ధతి లేకుండా చూడాలి. ఆ మధ్య దళారీలకు పోయేటటువంటి డబ్బు కూడా ఉత్పత్తి దారులకు అందేట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామారావు :-- అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశపెట్టిన అన్ని పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ప్రకృతిమీద ఆధారపడి రైతులు వ్యవసాయము చేయవలసి వస్తుంది. మనం ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపడిన రైతులకు అనేక రాయితీలు ఇస్తున్నాము. కాని అవి సక్రమంగా అమలు జరగడంలేదు. వాటిని సక్రమంగా అమలు జరిగేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. 1.40 p.m.

అగ్రికల్చరల్ యూనివర్సిటీ మీద అనేక ఆరోపణలు వచ్చినాయి. అపోజిషను లీడర్సు కూడా కొన్ని సూచనలు ఇచ్చినారు. దానిలో కొన్ని అవకతవకలు ఉన్నాయి అనేది కనబడుతూనే ఉంది. దాని మీద మంత్రిగారు దర్యాప్తు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఫార్మర్సు వెల్ఫేరు ట్రస్టుకి బినామీగా కొన్ని వందల ఎకరాలు ఉంటే అందులో ఏదో కుంభకోణము చేస్తున్నారు అనేది వెలుగులోనికి వస్తున్నది. డీన్ ఆఫ్ అగ్రికల్చరుని బదిలీ చేశారు. ఆయన మంత్రిగారికి ఒక లెటరు పెట్టుకున్నారు. అది మంత్రిగారికి ఇస్తాను. "I did not want to confront with the Vice-Chancelloris idea though the transfer is against the rules and regulations of the University as he is my superior officer." అని 28 వ తారీకున ఛాన్సలర్ గారికి, అహమ్మద్ అలీగారికి

ఇచ్చినారు. ఈ వెటర్నరీ [illegible]కి చైర్మన్ [illegible] సర్టిఫికెట్లు [illegible] మార్కు అర్హము [illegible]కుండా ఉంది.

ఫారెస్టు డిపార్టుమెంటులో [illegible] వుడ్, రెడ్ శాండర్స్ అని [illegible] ఖరీదైన ఉన్నాయి. రెడ్ శాండర్స్ టన్ను 50 వేలు చేస్తుంది. శాండల్ వుడ్‌కి ఒక స్క్వాడ్‌ని పెట్టారు. కాని [illegible] చిత్తూరు నుంచి [illegible]గా [illegible]తూ ఉంటే దానికి మాత్రము స్పెషల్ స్క్వాడు లేదు. సహకార రంగంలో కొంచెము మార్జినల్ మనీ ఇచ్చినట్లయితే చాలా వుంది స్మాల్ ఫార్మర్సుకి ఆర్థిక వనరులు సరిగా అందడం లేదు. వారి [illegible] అందించవలసినదిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. నరసింహ[illegible] : [illegible] బడ్జెటులు అన్నిటిని [illegible]స్తూ ముఖ్యంగా [illegible] లు చేస్తున్నాను. మిగతా రాష్ట్రాలలో సహకార సంస్థలు [illegible] పనిచేస్తూ ఉంటే మన రాష్ట్రంలో ఈ సంస్థలలో అవినీతి బాగా పెరిగిపోతుంది. దానికి [illegible] కోపరేటివ్ సంస్థలో అవినీతి వచ్చినప్పుడు [illegible] జినల్ కోపరేటివ్ ఆఫీసరు ఎంక్వయిరీ చేసి ప్రొసిక్యూషనుకు సబ్ [illegible] జరుగుతుంది తరువాత కొంత కాలానికి [illegible] కేసులు మూసి వేస్తున్నాడు. అందుచేత సబ్ [illegible] కలిగిన డివిజనల్ కోపరేటివ్ ఆఫీసరు [illegible] చేసే [illegible]లో [illegible] ప్రొసిక్యూషను [illegible] ఉండేటట్లుగా [illegible] మార్చవలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా అయితే కొన్ని [illegible] కేసులు [illegible]. కరువు ప్రాంతంలో బావులు [illegible] చేయించుకోవడం కోసం 200 [illegible] అనే కండిషనుని వేవ్ చేయాలని కోరుతున్నాను. [illegible] ఏ.ఎం.డి.సి. వారి తీర్మానం, ఎల్.ఎం.బి. వారి తీర్మానం 15-12-1970 లో చేసినది ఉన్నది ఆ కాపీ తమకు పంపిస్తున్నాను. రాయలసీమ పేపరు మిల్సు వారు ఒక్క బాంబూ మాత్రమే ఉపయోగించుకోవాలని ఉండగా వారు మిగతా కలపనంతా ఉపయోగించుకోవడం జరుగుతోంది. వారు అట్లా మిగతా కలప కొట్టకుండా దానిని రక్షించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ కె.బి.చెన్న మల్లప్ప, — అధ్యక్షా, ఈ ప్రవేశ పెట్టబడిన పద్దులను అన్నిటినీ బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తాను. 4 వేలు 5 వేల పశువులకు అయినా ఒక ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఏనిమల్ హజ్‌బెండరీ మంత్రిగారిని కోరుతున్నాను. నా కాన్‌స్టిట్యూయన్సీలో ఒక అమ్మాయి అక్కడ పశువులు ఆస్పత్రి పెట్టించమని తన ఆస్తిని అమ్మవిరాళముగా ఇచ్చింది. ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది అటువంటి చోట్ల తప్పకుండా ఆస్పత్రి పెట్టాలని మనవి చేస్తున్నాను. ఫారెస్టు డెవలప్ కాకుంటే వర్షపాతము తగ్గిపోతుంది కాబట్టి ఫారెస్టు భూములలో విరివిగా ఫారెస్టు పెంచడమే కాకుండా ప్రయివేటు లాండ్సులో కూడా ఫారెస్టుని 'పెంచడానికి కూడా ఒక చట్టాన్ని రూపొందించాలని మనవి

చేస్తున్నాను, రోడ్డు వెంబడి ఇరువైపులా యీ ఖిప్స్ పెట్టను పెంచితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు: అధ్యక్షా ముఖ్యమైనటువంటి డిమాండ్సు ఈరోజు సభలో ఉన్నాయి వ్యవసాయ శాఖా మాత్యులు ఇచ్చినటువంటి వివరాలను ప్రభుత్వం ఇచ్చినటువంటి అంకెలను బట్టి పరిశీలించితే మన రాష్ట్రములో ధాన్యం ఎకరా దిగుబడులు గణనీయంగా పెరగడం లేదనేది స్పష్టంగా కనబడుతూ ఉంది దాదాపు 130 సంవత్సరాల క్రితం ఆంధ్రా జిల్లాలో గోదావరి కృష్ణలలో సర్ ఆర్డర్ కాటన్ నాటి పాలకులు తీసుకున్న చొరవ వల్ల దాదాపు ఒక 13 లక్షల ఎకరాలు మాగాణి చేసుకోడానికి ఆయకట్టు ఏర్పడింది, అయితే అప్పటినుంచో ధాన్యం పండిస్తున్న మన రాష్ట్రం కన్నా ఇప్పుడు పంజాబు హర్యానా రాష్ట్రాలు చాలాముందుకు వెళ్ళిపోయాయి మన రాష్ట్రంలో ఎకరానికి 1066 కిలోలు పండితే అక్కడ 2919 కిలోలు అటువంటి నిన్న మొన్నటి వరకు గ్రాసం కొరకు మన మీద ఆధారపడి ఉన్న తమిళనాడు కూడా మనకన్నా ముందుకు వెళ్ళిపోయింది. అక్కడ ఎకరం మీద బోలెడంత వరి పండుతున్నది. అటువంటి తమిళనాడులో కూడా 2250 కిలోలకు రిజల్టు వారు తీసుకు వెళ్ళగలిగారు మొత్తం అన్ని రంగాలలో న్యాయాలతో పోలిస్తే-మనం ఈ రాష్ట్రాలతో పోలిస్తే-చాలా వెనుకబడి ఉన్నాము. దీని ప్రధానమైన కారణం— రాష్ట్రంలో ఏమి లోపం ఉందని పరిశీలిస్తే-ఇక్కడ నదులు ఉన్నాయి, మంచి భూమి ఉంది, కష్టపడి పనిచేసే రైతాంగం ఉంది-అన్నీ ఉన్నాయి గానీ అల్లుడు నోట్లో శని అన్నట్లు-మనకు పటిష్టమైన రాజకీయ నాయకత్వం లేకపోవడంవల్ల ఇలా జరుగుతున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను ఢిల్లీకి దగ్గరలో ఉన్న పంజాబు, హర్యానా రాష్ట్రాలలో లేవీ కొన్ని మిలియను టన్నులు వసూలు జరుగుతున్నా మన రాష్ట్రంలో కొన్ని వేల టన్నులు దొరకడం కష్టంగా ఉంది. ప్రధానమైన కారణం—ఢిల్లీకి దగ్గరలో పంజాబు, హర్యానాలు ఉండడం, ఎఫ్ సి ఐ లో చాలామంది ఆ రాష్ట్రాల వారు ఉన్నత స్థానాలలో ఉండడం. వారు ఎఫ్ సి ఐ ని బాగా ఉపయోగించుకొని లాభం పొందడం జరుగుతున్నది. అధికారపక్షంలో చాలామంది చెప్పారు. ప్రత్యేకంగా చిన్నకారు, సన్నకారు రైతులు పండించిన ధాన్యం అమ్ముదామని అనుకొన్నప్పుడు ఎఫ్.సి.ఐ. రంగంలోకి రాకపోవడం, వారు కొంటారు అని కొని రాష్ట్రప్రభుత్వం ఊరుకొని చివరికి రంగంలోకి రాకపోవడం, ఈలోగా ప్రయివేటు వ్యాపారులు వచ్చి ఇష్టమొచ్చినట్లుగా తక్కువ ధరలకు కొనుక్కొనిపోవడం, ఇది నిస్సంకోచంగా జరుగుతున్నది. తమిళనాడులో, కర్ణాటకలో అక్కడ ఉన్న ప్రభుత్వాలు ఎఫ్.సి.ఐ. నిర్ణయించిన రేటుకన్నా ఎక్కువ ధర—బోనస్ రేటు ఇచ్చి కొనుక్కొంటున్నారు. మన రాష్ట్రం నుంచి కొన్ని లక్షల మంది రైతులు కొన్ని దశాబ్దాల క్రితం తమిళనాడులోని కోయంబత్తూరు అల్కాటు మొదలైన ప్రాంతాలకు వెళ్ళారు. అలాగే కర్ణాటకలోని రాయచూరు బళ్ళారి మొదలైన ప్రాంతాలకు వెళ్ళారు. వీరంతా వ్యవసాయంకోసం అక్కడికి వెళ్ళారు. తమ పూర్తి శక్తి ఉపయోగించి బ్రహ్మాండమైన ఫలితాలు సాధిస్తున్నారు మన రైతాంగం అక్కడ. అక్కడి ప్రభుత్వాలు 1.50 p.m

రైతాంగం కష్టసుఖాలు పట్టించుకోవడంవల్ల, వారికి అధిక ధర ఇవ్వడం మూలంగా వారు మంచి ఫలితాలు సాధిస్తున్నారు కనీసం-ఈ సంవత్సరం రాష్ట్రంలో ఉన్న లక్షలాది రైతాంగం ప్రతిపక్షాల ఆధ్వర్యంలో జరిపిన ఉద్యమంలో పాల్గొని, తమ తీవ్రమైన భావాలను ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, చర్చలు జరిగిన ఫలితంగా, ఇస్తామన్న బోనస్ కూడా ఇంతవరకు ఇవ్వకపోవడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి పెద్దలు అందరూ ఉండి, ఎఫ్.సి.ఐ. ఈ ఖరీఫ్ సీజన్‌లో కొన్న ధాన్యానికి రూ. 10 ఇస్తామని అంగీకరించడం జరిగింది. వ్యవసాయమంత్రి కూడా అక్కడే ఉన్నారు. ప్రయివేటువారు కొన్నదానికి ఇవ్వము, ఎఫ్.సి.ఐ. కొన్నదానికి ఇస్తామని అన్నారు. కానీ ఇప్పటివరకు ఇవ్వడం జరగ లేదు. తాసిల్దార్ల దగ్గర దానికోసం ఇచ్చిన డబ్బు ఉంది. కానీ మీకు ఆర్డర్సు ఇంతవరకు పంపనందున ఇవ్వడం లేదు. రాష్ట్రప్రభుత్వంయొక్క ఈ నిరక్ష్యానికి తోడు ప్రధానంగా భారతదేశం మొత్తంమీద జరుగుతున్నటువంటి నష్టం—ఈ వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘంవల్ల జరుగుతున్నది. వ్యవసాయాన్ని మీరు ఒక పరిశ్రమగా గుర్తించడం లేదని చెప్పారు. అది నూటికి నూరు పాళ్లు నిజం. కాని తతిమ్మా వాటి విషయంలో ఆ పరిశ్రమల్లో ఆ వస్తువులు తయారు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చులు దృష్టిలో పెట్టుకొని, ఆ మెషినరీ డిప్రీసియేషన్, పెట్టుబడి మీద ఇంట్రెస్టు, వారికి రావలసిన లాభాలకు మార్జిన్ ఇవన్నీ లెక్కగట్టి ఆ వస్తువులకు ధరలు నిర్ణయిస్తున్నారు చిన్న టంగ్ క్లీనర్ నుంచి ఉక్కు వరకు సరైనటువంటి గిట్టుబాటు ధరలను బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీస్ వారు నిర్ణయిస్తున్నారు ప్రభుత్వంయొక్క అనుమతితో పారిశ్రామికులు వాటిని అలా అమ్ముకొంటున్నారు. కానీ వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో అలా చేయకుండా వినియోగదారుల కొనుగోలు శక్తిని మాత్రమే పరిగణనలోకి తీసుకొని ఎగ్రికల్చరల్ ప్రయిస్ కమీషన్‌వారు ధరలు నిర్ణయించడంవల్ల చాలా నష్టం జరుగుతున్నది. వ్యవసాయ పంటల విషయంలో మీరు వినియోగదారుల యొక్క కొనుగోలు శక్తి చూసి ధర ఇవ్వాలంటున్నారు. కానీ పారిశ్రామిక వస్తువుల విషయంలో-తతిమ్మా ప్రజల ఇంట్రెస్టు కోసం-ధరలను ఇదేవిధంగా నిర్ణయించడానికి—ఈ ప్రభుత్వానికి గానీ కేంద్రప్రభుత్వానికి గానీ దమ్ములు లేవు. కాని ఈ వ్యవసాయ రంగం అన్ ఆర్గనైజుడుగా ఉండడంవల్ల ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం దీనిని నిర్లక్ష్యం చేయగలుగుతున్నది మనదేశంలో పండించిన దానికి సరైన ధర ఇవ్వడానికి వీరికి కష్టం. కానీ విదేశాల నుంచి తెచ్చుకొన్న గోధుమలకు, బియ్యానికి మాత్రం ఎక్కువ ధరలు ఇస్తున్నారు. ఏడు వేల కోట్ల రూపాయల ధాన్యం దిగుమతి చేసుకొంటున్నారు రైతాంగానికి గిట్టుబాటు అయిన ధర-వ్యవసాయంలో అతను ఉపయోగించే అన్ని వస్తువుల ధరలు, అతను పెట్టే అన్ని ఖర్చులు లెక్కలోకి తీసుకొని-నిర్ణయిస్తే ఇలా ఇతర దేశాల నుంచి కొనుక్కునే ఖర్మ పట్టేది కాదు. కానీ అలా చేయకుండా ఈనాడు ఎడిబుల్ ఆయిల్స్, పంచదార మొదలైనవన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. పోనీ మన రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రభుత్వం

రైతుకు కావలసిన వస్తువులు-ఎరువులు, పెస్టిసైడ్స్, డీజిల్ ఆయిల్, ఎనర్జీ తక్కువ దరకు ఇస్తుందా అంటే-ఇక్కడ ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. ప్రపంచం మొత్తం మీద చూస్తే ఎరువుల రేటు మన దేశంలో ఉన్నంత ఎక్కువ మరే దేశంలోను లేదు. జపాన్‌లో కిలో ధాన్యం రేటు రూ. 7.92. అక్కడ నత్రజని కిలో రూ 5.94 అంటే జపాన్‌లో ఒక కిలో ధాన్యంతో రైతు 1.76 కిలోల నత్రజని కొనుక్కోగలుగుతున్నాడు. కానీ భారతదేశంలో 3 39 కిలోల ధాన్యం ఖర్చుపెట్టవలసి వస్తున్నది ప్రస్తుతం రేటు ప్రకారం చూస్తే 4.42 ఖర్చుపెడితే గానీ కిలో నత్రజని రావడం లేదు. ఎంతో అభివృద్ధి చెందిన దేశం, తలసరి ఆదాయం ఎక్కువ ఉన్న అమెరికాలో కిలో నత్రజని రూ. 1.53కు దొరుకుతుంది. ఇక్కడ కిలోకి మూడున్నర రూపాయలు చెల్లిస్తున్నాము వ్యవసాయానికి కావలసిన ముడి వస్తువులు తక్కువ ధరకు రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నించడం లేదు. డీసిల్ ఆయిల్‌కి మన దేశములో రు 1-50 చెల్లిస్తూ ఉంటే అమెరికాలో 72 2-00 p.m. పైసలే చెల్లిస్తున్నారు. ఇకపోతే ఇతర వస్తువులు, అంటే రైతులు వాడుకొనే వస్తువుల ధరలు ఏరకంగా పెరిగాయని చూసినట్లయితే 1970-71 కి జూలై 1975 ఇండెక్స్ టేబుల్ చూస్తే డీసిల్ ఆయిల్ 167 పాయింట్లు పెరిగింది, లూబ్రికేటింగు ఆయిలు 216 పాయింట్లు పెరిగింది. టూల్స్ అండ్ ఇంప్లిమెంట్ 92.6 పాయింట్సు పెరిగింది, సిమెంటు 68 4 పాయింట్సు పెరిగింది. పిగ్ ఐరన్ 76.9 పాయింట్సు పెరిగింది, ఫెర్టిలైజర్సు 115.3 పాయింట్సు పెరిగింది. పెస్టిసైడ్ ఇన్‌సెక్టిసైడ్స్ 98.3 పాయింట్సు పెరిగింది. కాని ఇదేకాలములో గత సంవత్సరం ప్రొక్యూర్‌మెంటు ప్రయిస్ కేవలం 28.16 మాత్రమే పెరిగింది. పోతే బియ్యము విషయములో చూసినట్లయితే కేవలం 31.46 పర్సంట్ పెరిగింది అంటే రైతు పండించిన వాటికి తక్కువ వస్తోంది. కాని అతను వ్యవసాయానికి ఉపయోగించుకొనే వస్తువులకు కాని, తన కుటుంబానికి అవసరమైన వస్తువులకు కాని అధికంగా చెల్లించడం మూలాన అతని యొక్క పావర్టీ నానాటికి పెరిగిపోతోంది. అట్లాగే అతను తనకు కావలసిన వస్తువులు పల్లెటూర్లో ఉండి కోనుక్కోవడానికి వెడుతున్న వాటి ధరలు-గవర్నమెంటు ఇచ్చిన లెక్కలే- చూస్తే జనవరి 1970 కి జనవరి 1975 కి ఎంత పర్సంటేజ్ పెరిగింది అంటే కిరసనాయిలు ఒక లీటరు 67 పైసలు ఉండేది రు. 1-39 అయింది, అగ్గిపెట్టె 8 పైసలు ఉండేది 18 పైసలు అయింది, పంచె రు. 11-50 నుండి రు 25-52 అంటే రెట్టింపు కన్నా ఎక్కువ అయింది అట్లాగే చీర ధర 84 పర్సంట్ పెరిగింది షర్టింగు క్లాత్ 189 పర్సంటే పెరిగింది, బట్టలు గుంజుకునే సబ్బు 99 పర్సంట్ పెరిగింది, అల్యూమినియమ్ వెసల్స్ ధర 31·7 శాతం పెరిగింది. కాని ఇదే పీరియడ్‌లో రైతులు పండించిన గోధుమ, రైస్ చూసుకుంటే 38. 16 పర్సంటు, 31. 46 పర్సంటు మాత్రమే పెరిగింది. దీనివల్ల రైతు దారిద్ర్యానికి గురవుతున్నాడు. దురదృష్టం ఏమిటంటే అగ్రికల్చరల్ ప్రయిసెస్ కమిషను నిర్ణయించే ధరలు రైతులకు ఇన్‌సెంటీవ్స్‌గా ఉపయోగపడే దానికి బదులు అవి అర్బన్ ఏరియాస్‌లో ఈ పట్టణాలలో, నగరాలలో ఉండే వారి యొక్క ఇంటరెస్టును ప్రొటెక్టు చేయ్యు

దానికి మాత్రమే ఉద్దేశించబడుతూ ఉన్నాయి. మన నిజాంవలి గారు మీరు రైతులకు ఇంతింత రేట్లు కావాలని అడుగుతున్నారు, మరి పట్టణాలలో ఉండే ప్రజలు ఎలా బ్రతుకుతారు అని అన్నారు ఎంతమందని నేను అడుగుతున్నాను? Almost all among them are salaried employees. ప్రతి ప్రభుత్వోద్యోగికి, ఇండస్ట్రియల్ వర్కర్ కి, ప్రైవేటు ఇండస్ట్రియల్ వర్కరుకు, పని చేసే ప్రతి వారికి అదనంగా డబ్బు డి.ఏ.గా వస్తోంది. ఏ కొద్ది మంది-రిక్షా తొక్కేవారో లేక ఆర్గనైజ్డ్ సెక్టారులో కాని వారు మాత్రమే ఉంటారు. ఒక 10శాతం ఉంటే గవర్నమెంటు సబ్సిడైజ్ చేయాలి.

ఈవేళ రు. 46 మార్జిను వేసుకొని యఫ్ సి ఐ మిల్లర్స్ నుంచి కాని రైతుల నుంచి కాని క్వింటాలు రు. 125 లకు తీసుకుంటున్నారు. 7, 8 నెలల తరువాత ఇష్యూ ప్రైస్ రు.166, 167 పెడుతున్నారు. రు. 40 మార్జిను వేసుకుంటూ ఉంది. అయితే రు. 40 మార్జిను వేసుకుంటున్నామని వారు ఒప్పుకోరు. కృష్ణా జిల్లా బియ్యము తీసుకువెళ్లి నిజామాబాదులో ఇస్తారు నిజామాబాదు బియ్యము కృష్ణా జిల్లాలో ఇస్తారు. తీసుకువచ్చి బైట పెడతారు. వర్షము పడుతున్నా వాటి మీద టార్పాలిన్ కప్పే నాధుడు ఉండడు. అవి ముక్కిపోయినా, పుచ్చిపోయినా ఏ ఉద్యోగస్తుడి మీద వాటి ధర రాబట్టడానికి గాని, కనీసం సస్పెండు చేయడానికి గాని యఫ్.సి.ఐకి ధైర్యము లేదు. అనేక రకాలైనవి జరుగుతున్నాయి. దానివల్ల రైతు సఫర్ అవుతున్నాడు. అన్నీ వచ్చి కన్స్యూమర్ మీద పడుతున్నాయి. ఇది అన్యాయం, సహించరాని విషయం. 1950-51లో గ్రామాలలో, పట్టణాలలో ఉండే వ్యక్తి యొక్క ఆదాయం నిష్పత్తి చూస్తే ఆ రోజున 1:2 ఉంది. 30 సంవత్సరముల తరువాత చూస్తే గ్రామాలలో ఉండే వ్యక్తి అప్పటి ఆదాయం అర్థ రూపాయి ఇప్పుడు అర్థ రూపాయిగానే ఉంది. పట్టణాలలో ఉండే వ్యక్తి ఆదాయం మాత్రం రెండు రూపాయలు అయింది. The disparity between the income of a person in urban and rural areas has increased terribly.

## ANNOUNCEMENT

re: Appointment of Enquiry Commission in regard to Eleswaram works.

శ్రీ జి.వి. సుధాకరరావు :—అధ్యక్షా, ఈ ఏలేశ్వరం పనిని గురించి కనస్ట్రక్షన్ కార్పొరేషన్ వారు సిఅర్ డబ్ల్యుయస్, ఇతర కంట్రాక్టర్సుకు ఇచ్చిన పని సందర్భములో ఈ ఉదయం జరిగిన ప్రశ్న సందర్భములో అనేక అభిప్రాయములు ప్రకటించబడ్డాయి. ముఖ్యమంత్రిగారితో సంప్రదించిన తరువాత ప్రభుత్వము శ్రీ యం. ఆర్. పాంగ్స్, ఐఏయస్ చైర్మన్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ ను ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసింది. ఆయన అన్ని విషయాలు పరిశీలించి 15 రోజులలోగా రిపోర్టు ఇవ్వాలని నిర్ణయించాము కాబట్టి అది ప్రకటిస్తున్నాను.

Chairman ; The House, now stands adjourned till 4.00 p.m. today.

(The House' then adjourned till 4.00 p.m.)

(The House ressemobled at 4-00 p.m.

(Sri A. Eswara Reddy in the Chair)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 198-1982

DEMANDS—Co-Operation etc (continued)

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, మనదేశంలో నూటికి 80 మంది ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారన్నది అందరూ ఒప్పుకున్న విషయమే. రైతాంగం పండించిన పంటలకు తగిన గిట్టుబాటు దర ఇవ్వనందువల్ల ఎన్నో పళ్లుగా వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా పల్లెటూళ్లలో రైతు తన క్రింది పనివారికి ఇచ్చే వేజెస్ ఇన్ కైండ్ ఉంటుంది. కాష్ ఇవ్వడం జరగదు. చాలా కొద్ది సందర్భాలలో మాత్రమే కాష్ ఇవ్వడం జరుగుతుంది. అట్లాగే గ్రామీణ వ్యవస్థలో ఒక భాగంగావుంటూ ప్రజావసరాలను తీర్చే కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చర్మకారుడు మున్నగు వృత్తి పనివారలకు ఇచ్చే ప్రతిఫలం కూడా సాధారణంగా ఇన్ కైండ్‌లోనే ఇవ్వడం జరుగుతుంది. కాష్ ఇవ్వడం జరగదు. Denying the farmer, his remunerative Price, the Government is making the entire rural population to suffer. ఇది మా కంటెంషన్. కేవలం స్వల్పశాతం ప్రజానీకం కోసం జనాభాలో ఛాదాపు 70 శాతం ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారు కాబట్టి దానిని సెట్ రైట్ చేయవలసిన అవసరం ఉంది. ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రమైన మన రాష్ట్రంలో రైతాంగానికి గిట్టుబాటుధర రావడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి అయినా ప్రయత్నించాలని కోరుతున్నాను. పారిశ్రామికోత్పత్తులకు ఏ విధంగా ధరలు నిర్ణయించబడతాయో అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తులకు అయ్యే ఖర్చును దృష్టిలో పెట్టుకొని వాటికి తగిన గిట్టుబాటు ధరలు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం రాబోయే ఖరీఫ్ సీజన్‌నుండైనా కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇకపోతే కాటన్ విషయంలో నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం లేదు. అసలు కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనే ఖాదీ, నూలు వస్త్రాల ఉత్పత్తిని ప్రోత్సహించే బదులు ఇతర దేశాల నుండి ఈ ఫ్యాబ్రిక్స్‌ను, ఐస్కోస్‌ని ఇంపోర్ట్ చేసుకొంటున్నారు. అందుకు ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఇది ఎవరి కోసం అంటే చాలా ఎక్కువ ఆదాయం గల వర్గాల ప్రజల కోసం చేస్తున్నారు. పట్టణాలలో ఉండే ప్రజల కోసం సింథటిక్ క్లాత్ కావాలని వాటిని ఉత్పత్తి చేసే టాటాస్, బిర్లాస్, గోయెంకాస్, మఫత్‌లాల్ మొదలైన వాళ్ల మిల్స్‌కు వసతులు కల్పించడంకోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నది దీని ఫలితంగా ఏమి జరిగిందంటే సాంబయ్యగారు చెప్పినట్లుగా కొద్ది

సంవత్సరాల క్రితానికి ఇప్పటికీ చూసుకొంటే కాటన్ ప్రైస్ చాలా తగ్గిపోయింది. అదే సమయంలో ఉమెన్-మేడ్ ఫ్యాబ్రిక్స్ ఇంపోర్ట్ విషయం తీసుకొంటే అది 1975-76లో 0.52 మిలియన్ బేల్స్ ఉండగా 1977-78 వచ్చేసరికి 1.14 మిలియన్ బేల్స్‌కి పెరిగింది అదే పీరియడ్‌లో మన దేశంలో తయారైన కాటన్ కన్‌జంప్షన్ 7.55 మిలియన్ బేల్స్ నుండి 6.54 మిలియన్ బేల్స్‌కి తగ్గిపోయింది. ఇది ఒక రకంగా భారత దేశంలో ప్రత్తి పండించే రైతులను దెబ్బతీయడమే అవుతుంది. ఇక రెండవ విషయం ఏమిటంటే మనం ఇతర దేశాల నుండి బోలెడంత ఆయిల్‌ను ఇంపోర్ట్ చేసుకొంటున్నాం. అంటే మనదేశంలో కాటన్ సీడ్‌నుండి ఆయిల్‌ను ఎక్స్‌ట్రాక్ట్ చేసే అవకాశాన్ని మన ప్రభుత్వమే చేతులారా నాశనం జేస్తున్నది. అంతే కాకుండా ప్రభుత్వం మీద ఆధారపడకుండా అనేక లక్షల కుటుంబాలు చేనేత రంగంలో పనిచేస్తున్నాయి. పెద్ద పెద్ద యజమానులనుంచి ఈ మెన్-మేడ్ ఫ్యాబ్రిక్స్‌ను తీసుకువచ్చి వీళ్ళ వృత్తిని దెబ్బకొట్టే పరిస్థితి ప్రభుత్వం తెస్తుంది. కాబట్టి ఆ పద్ధతిలో మార్పు రావాలని మనవి చేస్తున్నాను. అట్లాగే మన రాష్ట్రంలో ప్రధానమైన వాణిజ్య పంట అయిన పొగాకు విషయంలో కంపెనీల వాళ్ళకు ఇతర దేశాలకు పొగాకును ఎక్స్‌పోర్ట్ చేయడానికి మినిమమ్ ఎక్స్‌పోర్టింగ్ ప్రైజ్ అని వుంది, ఆ రేటు ఖచ్చితంగా వాళ్లకు లభించి తీరుతుంది. కాని పొగాకును పండించే రైతులకు మాత్రం మినిమమ్ ప్రైస్ లేదు. కేవలం ఇండికేటివ్ ప్రైస్ అని నిర్ణయించారు. ఆ రేటుకు కూడా వాళ్లు కొంటే కొంటారు, లేక పోతే లేదు. కొద్దో గొప్పో ప్రభుత్వం కూడా వాళ్లను పులప్ చేస్తూవుంటే ఆ రేటుకు వాళ్లు కొనడం జరుగుతున్నది, ఇంత చేసి కూడా తాను అమ్మినటువంటి పొగాకు తాలూకు డబ్బు రైతుకు ఖచ్చితంగా వెడుతోందా అంటే అదికూడా నమ్మకంలేదు. 15 రోజుల్లోగా 50 పర్సంటు, 180 రోజులలోగా మిగతా 50 పర్సంట్ డబ్బు రైతుకు ఇవ్వాలని టొబాకో బోర్డులో రూలైతే ఉంది కాని అలా ఇవ్వడం జరుగుతోందో? 180 రోజుల లోపల అంటే ఇవ్వవలసిన డబ్బుకు వడ్డీ కూడా లేదు, పోని వడ్డీ లేకపోయినా సరే ఇవ్వవలసిన డబ్బు ఇస్తారు కదా అనుకొంటే అది కూడా ఎగ్గొట్టే కంపెనీలు కూడా తయారైనాయి. లోగడ ఆ విషయాలు మన శాసన సభలో ప్రస్తావనకు వచ్చాయి. రాధికా ఎంటర్‌ప్రైసెస్ వ్యవహారం, కారంచేడులో ఇద్దరు చనిపోవడం ప్రస్తావనకు వచ్చింది, ఇప్పుడు వాటిని గురించి తిరిగి చెప్పదలచుకోలేదు. కాని ఒక విషయం అడగదలచుకొన్నాను. రాధికా ఎంటర్‌ప్రైసెస్ యజమాని సుబ్బారావుగారు కారంచేడులోని రైతులకు సుమారు రు. 12, 18 లక్షలు ఇవ్వవలసి వుండగా ఆ డబ్బును ఇప్పించడానికి ఇంతవరకూ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని వ్యవసాయశాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. అట్లాగే రాష్ట్రంలోని ఇక కంపెనీలు పొగాకు రైతులకు ఇవ్వవలసిన డబ్బు ఎగగొడితే ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఎవరైనా బక్క రైతు ప్రభుత్వానికి 20 రూపాయల టాక్సు కట్టవలసివస్తే వాడి ఇంటిలో రెండు, మూడురోజుల్లో పెళ్లి జరగబోతున్నా సరే బలవంతంగా తలుపులు పీక్కుపోయిన నీచమైన సంఘటనలు

ఉన్నాయి. ఇంటిలో ఉన్న పాలు ఇస్తున్న గేదలనుకూడా తోలుకుపోయిన సంఘటనలు ఉన్నాయి. పల్లెటూళ్లలో ఉండే అమాయకులైన చిన్న రైతుల దగ్గర నుండి కేవలం 20 రూపాయలు రాబట్టడానికే ఇలాంటి చర్యలు తీసుకొంటున్నారే మరి ఎందుకు, వానన కష్టపడి అతడు పండించిన పంట క్షామం వచ్చినష్టమైపోతే అందుకు వారు ఇచ్చింది ఏమిటి? మళ్లీ పంట వేసుకోనడానికి లోన్ ఇచ్చారు, దానిని కాదనడం లేదు. కాని నష్టపోయిన పంటకు in the absence of the Insurance, the Government can do nothing, అటువంటి పరిస్థితులలో రైతాంగానికి పెద్ద పెద్ద కంపెనీలనుండి రావలసిన డబ్బును వాళ్లకు ఇప్పించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోతే దీనిని ఏ రకమైన ప్రభుత్వంగా రైతాంగం భావించవలసి వస్తుందని అడుగుతున్నాను. ప్రధానంగా పొగాకు బోర్డులో 50 శాతమైనా రైతాంగానికి రిప్రజెంటేషన్ లేనిదే వారికి న్యాయ జరగదు కాబట్టి భారత దేశంలో పండే పొగాకులో నూటికి 90శాతం ఆంధ్ర ప్రదేశ్ పండించడం జరుగుతున్నందున ఈ రాష్ట్రంలోని పొగాకు రైతులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా టొబాకో బోర్డును రి-కానిస్టిట్యూట్ చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆ బోర్డును రీ- కానస్టిట్యూట్ చేసేటప్పుడు అందులో 50 పర్సెంట్‌కు తగ్గకుండా రైతాంగానికి ప్రాతినిధ్యం ఉండేట్లు చూడాలని కోరుతున్నాను. ఇకపోతే ఎడిబిల్ అయిల్స్ విషయం తీసుకొంటే మన ఆంధ్ర దేశంలోనే కాదు, యావత్ భారత దేశంలోకూడా వాటి ఉత్పత్తి పెరగకపోవడం దురదృష్టకరమైన విషయం, గత రెండేళ్లుగా 1200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మనం ఇంపోర్టు చేసుకున్నాం. ఒక్క 1980-81వ సంవత్సరంలోనే ఎడిబుల్ ఆయిల్స్ ఇంపోర్టు చేసుకొనడానికి ప్రభుత్వం 650 కోట్లు ఖర్చు పెట్టింది. అదేగనక ఇండియన్ ఫార్మర్స్‌కు ఇప్పుడున్న ప్రైస్ కంటే కాస్త ఎక్కువ ప్రైస్, అట్రాక్టివ్ ప్రైస్ గనుక ఆఫర్ చేస్తే వాళ్లు ఎక్కువ ప్రొడ్యూస్ చేస్తారు. ఇదిగో వచ్చే సంవత్సరం మేము వేరుసెనక్కు ఇంత ఇస్తాం, కాస్టర్ సీడ్‌కు ఇంత ధర ఇస్తాం అని అట్రాక్టివ్ ప్రైసెస్ గనుక ఆఫర్ చేస్తే definetly Indian farmers and farmers in Andhra Pradesh will be in a position to produce necessary quality of oil seeds. ప్రభుత్వం చొరవ తీసుకొని ఇది చేయకపోతే చాలా ప్రమాదమని మనవి చేస్తున్నాను, అది ప్రభుత్వం చొరవ తీసుకొని చేయకపోతే చాల ప్రమాదం జరుగుతుందని మనవి చేసున్నాను. చెరుకు వున్నది, గత సంవత్సరం రైతులకు ఎక్కువ రేట్ రాలేదు. రు. 125 నుంచి 150 వరకు మన రాష్ట్రంలో వెళ్ళింది. 4-10 p.m.

ఉత్తరాది రాష్ట్రాలలో కాస్త ఎక్కువ యిచ్చారు. కన్‌స్యూమర్ యింటరెస్టు ఏమి చూస్తున్నారని నిజాంవలిగారు అడిగారు. పోయిన కొద్ది నెలల క్రితం మూడున్నర నాలుగు రూపాయలకు మించి పంచదార అమ్మవలసిన అవసరం లేదు. But the consumers including the Producer is made to pay Rs. 8 to 9 per Kg., of sugar, becausc of inefficiency of Government's machinery. ఆ రగంగా జరుగుతున్నది. ఇతర దేశాలకు స్మగుల్ అయిపోతున్నది. ప్రభుత్వం చూస్తూ ఊరుకొన్నది. బూర్జువా ఫార్ములాలా వున్నది. వ్యవసాయమంత్రి,

షుగర్ యిండస్ట్రి మంత్రి ఎంతవరకు దీని విషయం తెలుసుకొన్నారో నాకు తెలియదు. గవర్నమెంట్ ఆఫ్ యిండియా నిర్ణయించినటువంటి స్టాట్యూటరి మినిమమ్ ప్రైస్ పైన ఫ్యాక్టరీలకు వచ్చిన అదనపు లాభాల నుంచి రైతాంగానికి అదనంగా ధర వచ్చేదానికి ఒక ఫార్ములా వున్నది. ఎల్. అని ఒక ఫాక్టరీని గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఎనౌన్స్ చేయాలి. షుగర్ కేన్ తోలడం జనవరి ఫిబ్రవరి నెలలో అయిపోయింది. కొన్ని ఫ్యాక్టరీలలో ఏప్రిల్ మే తో అయిపోయింది. ఇంతవరకు నిరుడు తోలిన రైతులకు ప్రైస్ యివ్వలేదు. నిజాంషుగర్ ఫాక్టరి గవర్నమెంటు ఫాక్టరి. గత సంవత్సరానికి టన్నుకు నాలుగు రూపాయలు, అయిదు రూపాయలు షుగర్ కేన్ గ్రోయర్‌కు యివ్వ లేదు. ఈ మధ్యనే ఎల్ వచ్చినది. ఇంతవరకు యివ్వలేదు. షుగర్ ఫాక్టరి ఒనర్స్ అందరు పెద్ద పెద్దవారు అవడం మూలంగా వారందరు కలిసి సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉండె అధికార యంత్రాన్ని కట్టుకొని ఎల్ ను లేట్ గా డిక్లేర్ చేస్తున్నారు, దాని వల్ల కొన్ని వందల కోట్ల రూపాయలు రైతులకు యివ్వవలసిన ఎమౌంట్ ఫ్యాక్టరి వారు వడ్డీ లేకుండా ఉపయోగించుకోడానికి వీలు అవుతున్నది. ఈ విషయాన్ని అర్థం చేసుకొని నదరన్ స్టేట్స్ అన్ని కలిపి కాకుండా కేవలం మన ఆంధ్రప్రదేశ్‌లో కోస్టల్ జిల్లాలో వున్నటువంటి షుకర్ ఫాక్టరీస్‌ను వేరే జోన్‌గా నిర్ణయించక పోయినట్లయితే మనకు చాల నష్టం జరుగుతుంది. దానికోసం ప్రత్యేకంగా షుగర్ యిండస్ట్రి మంత్రిగారు, అగ్రికల్చర్ మంత్రిగారు ప్రయత్నంచేయాలని మనవి చేస్తున్నాను.

అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకంగా జోన్, 1, జోన్ 2, కు సంబంధించి అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్స్‌కు 20 ఏళ్లు పని చేసిన వారికి అతనికి కూడ ప్రమోషన్ యివ్వడం లేదు. అది జోనల్ సిస్టమ్‌లో వచ్చిన తప్పు. 30 ఏళ్లు చేసిన అతనికి అసిస్టేంట్ డైరక్టర్ గారు యివ్వకపోతే వారి దగ్గర నుంచి బెటర్ వర్క్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు ? డిస్‌క్రిమినేషన్ మాత్రం జరుగుతున్నది. దానిని ప్రభుత్వం పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

డేయిరి డెవలప్‌మెంట్‌కు సంబంధించినంతవరకు ఆపరేషన్ ఫ్లడ్-2 ప్రోగ్రామ్ వీలైనంత త్వరలో అమలు చేయాలి. మహారాష్ట్రలో లీటర్‌కు రెండున్నర రూపాయలకు లీటర్ యిస్తూ ఉంటే మన రాష్ట్రంలో 49 పైసలు యివ్వడం వల్ల పాల ఉత్పత్తిదారులకు నష్టం చేకూరుస్తున్నారు. ఈ పెరిగినటువంటి ఫీడ్ కాస్ట్, పశువుల పెంపకం, వీటి వల్ల పాల ఉత్పత్తి అనేది చాల అన్‌రెమ్యూనరేటివ్ అవుతున్నది. అక్కడ ఎట్లా యివ్వగలుగుతున్నారో, మనంఎందుకు యివ్వలేకపోతున్నామను అనే విషయం గురించి క్షుణ్ణంగా పరిశీలించి తగినటువంటి చర్యలు తీసుకోకపోతే నష్టం జరుగుతుంది. ఆపరేషన్ -2 ఫ్లడ్ ద్వారా ఎదైతే సత్ఫలితాలు సాధించాలి అనుకుంటున్నారో అది నెరవేర్చడానికి ప్రతిబంధకం అవుతోందని మనవి చేస్తున్నాను.

ఫిషరీస్‌కు సంబంధించినంతవరకు విదేశాలలో చేపల గిరాకి ఉన్న దృష్ట్యా Government is giving good assistance to fishermen but at the same time

''catching of fish within the Travellers areas" should be modified. మామూలుగా పడవల మీద పట్టుకొనే వారికి, సాంప్రదాయకంగా వృత్తి మీద ఆధారపడ్డవారికి చాల ప్రమాదకరంగా పరిణమించింది. మామూలుగా పడవల మీద 5 కిలో మీటర్ల లోపలకు వెళ్లి ఫిషర్ మెన్ పట్టుకొనేందుకు ఆటంకం అవుతున్నది. ఆ విషయాన్ని పరిశీలించి 5 కిలో మీటర్ల లోపు స్థానికంగా అక్కడ ఉండే ఫిషర్ మెన్ పట్టుకొనేటట్లు. 5 కిలో మీటర్స్‌పైన ఉండేటటువంటివి ట్రాలర్స్ మీద పట్టుకొనేటట్లుగా చేయాలి. ట్రాలర్స్ విషయంలో మల్టి నేషనల్ కంపెనీలు, లేకపోతే బిర్లాలు వంటి సంస్థలకు పెద్ద పెద్ద ట్రాలర్స్ ఆయిల్ సబ్సిడి యిస్తూ చిన్న ట్రాలర్స్‌కు ఆయిల్ సబ్సిడి యివ్వకపోవడం న్యాయం కాదు. ఆ విషయం మంత్రిగారు ఆలోచించి ఆయిల్ సబ్సిడి యిచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ విషయంలో మంచిగా జరుగుతుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం ఎప్పాయింట్ చేసిన మనుష్యుల మీదనే మార్కెటింగ్ కార్యకలాపాలు అన్నీ ఆధారపడతాయి. తెనాలిలో మార్కెటింగ్ కమిటి వున్నది. అక్కడ చైర్మన్‌గారు చేస్తున్న కథల గురించి చెప్పడానికి వీలు లేదు. రైతాంగాన్ని నష్ట పరుస్తూ కేవలం కమిషన్ ఏజెంట్స్‌కే అన్నిరకాలైన సౌకర్యాలు. లాభాలు చేకూరుస్తూ అక్కడున్నటువంటి చెక్ పోస్ట్‌లో డబ్బులు వసూలు చేసి సరకు యివ్వమని బాధించే పరిస్థితులు జరుగుతున్నాయని మాకు సమాచారం వస్తున్నది ప్రభుత్వం వారు ఎంక్వయిరి చేయించి అటువంటి వారికి అవకాశం యివ్వకుండా మంచి వారిని వేయాలి. మార్కెటింగ్‌కు చాల ఖర్చు పెడుతున్నారు. It will play a vital role in the betterment of the rural areas in the coming time. అది ఈ మంత్రిగారి చేతి మీదుగా జరుగుతుందని ఆశిస్తున్నాను. కోఆపరేషన్స్ విషయంలో క్రిందటి సంవత్సరం చాల కాంక్రిట్‌గా, ఫరమ్‌గా ఎఫర్ మేటివ్‌గా Before the end of 1980 we will hold co operative election. అన్నారు. ఈ రోజున అయినా ఎనౌన్స్ చేస్తే చాలసంతోషకరమైన విషయంఅవుతుంది అధికార పక్షం వైపు నుంచే సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. స్మాల్ ఫార్మర్స్ డిస్ట్రెస్డ్ సేల్ చేసుకోవలసి వస్తున్నది. దాదాపు 15 సంవత్సరాల ముందు ధాన్యంగాని యింకొకటి గాని పురులలో పెట్టుకుంటే దాని చుట్టూ సీల్ వేసి గవర్నమెంట్ డబ్బులు యిస్తూ ఉండే వారు. దానివల్ల రైతు డిస్ట్రెస్డ్ సేల్ కు అమ్ముకోవలసిన అవసరం ఉండేది కాదు. ముందు కొంత డబ్బు తీసుకొని చేబదులు తెచ్చుకొన్నవి తీర్చుకొనే వారు, మంచి రేట్‌కు అమ్ముకొనే వారు. ఆ సౌకర్యాన్ని పునరుద్ధరించకపోయినట్లయితే రైతాంగానికి చాల అపకారం జరుగుతుందని మనవి చేస్తున్నాను. విజయవాడ చాల పెద్ద పట్టణం. విజయ కృష్ణ సూపర్ బజార్ చాల అధ్వాన్న పరిస్థితిలో వున్నది. గత సంవత్సరం మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చినప్పుడు, ఒకటిన్నర లక్షల రూపాయలు యిచ్చారు. ఇప్పటివరకు నడిచింది. అది మీగర్ ఎమౌంట్. కన్‌సిడరబుల్ ఎమౌంట్ యిచ్చి విజయ కృష్ణ సూపర్ బజార్

నడిపేదానికి కావలసిన సహకారాన్ని యివ్వమని కోరుతున్నాను. పెయిడ్ సెక్రటరీస్ అనేక వేలమంది ఆందోళన చేస్తున్నారు. వారి డిమాండ్స్ మీ ముందు ఉన్నాయి, వాటిని సత్వరమే పరిష్కరించి వారికి కూడ న్యాయం చేయాలని కోరుతున్నాను. కమాండు ఏరియా డెవలప్‌మెంట్ విషయంలో రైతులు మీద బెటర్‌మెంట్ లెవి వేయడం జరుగుతూ వున్నది. నీరు యిచ్చిన వెంటనే బెటర్‌మెంట్ లెవి వేయడం సరికాదు. అంతకుముందు డ్రైలాండ్‌గా ఉన్నదానిని వెట్ లాండ్‌గా చేసుకోడానికి లోన్స్ తెచ్చుకొని వారి స్వంత డబ్బు ఖర్చు పెట్టి, బోలెడంత ఖర్చు పెట్టి లెవెలింగ్ చేసుకుంటారు. మొదటి సంవత్సరం ఈల్డ్ ఫలితాలు రావు. నీళ్ళు యిచ్చిన తరువాత మూడవ సంవత్సరం నుంచి వసూలు చేసే ఆలోచన చేయండి, లేకపోతే ఆ రైతాంగం చాల సఫర్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో సానుభూతితో పరిశీలించుకుని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ మీరు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు, స్వపక్ష సభ్యులు మంచి సలహాలు విమర్శలు కూడ చేశారు. సలహాలను గౌరవంగా స్వీకరించుకొని నిర్మాణాత్మకమైన విమర్శలను కూడ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మొత్తం శాసనసభ్యులు ఎన్నికల గురించి మాట్లాడారు. ఎన్నికల గురించి ఎంతో ఆందోళన వున్నది. గత 10 సంవత్సరాల నుంచి సహకార సంస్థలతో సంబంధం లేకుండా ఉన్నా సహకార సోదరులు శాసనసభ బైట ఉన్న ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతులలో ఈ ఎన్నికలు జరగాలి, అనధికారులు అధికారంలోకి రావాలని ఎంతో ఆశ పెట్టుకొని ఉన్నారు. గత సంవత్సరం ప్రభుత్వం ఎన్నికలు జరుపుతామని చెప్పడం వాస్తవం. ఇదే శాసనసభలో చెప్పాము. అయితే పరిస్థితుల దృష్ట్యా ఈ సహకార సంస్థల ఎన్ని

4-20 p.m. కలు ప్రజలకు సంబంధించిన యింకో శాఖ ఎన్నికలలో ముడిపడి వున్నది. పంచాయతీరాజ్ ఎన్నికలతోబాటు యీ సహకార సంస్థల ఎన్నికలు కూడ ముడిపడి వున్న సందర్భంగా, పంచాయతీరాజ్ ఎన్నికలు ఎప్పుడు జరపాలి, అన్ని మీమాంసతో యీ సహకార సంస్థల ఎన్నికలు కూడ వెనుకబడిపోవడం జరిగింది. ఐతే సహకార సంస్థల ఎన్నికలు అన్నీ నిలుపుదల చెయ్యాలేదు. మీకు తెలుసు ఎక్కడయితే రిజర్వేషన్సు—అర్బన్ బ్యాంక్సు లేదా హౌస్ బిల్డింగ్ సొసైటీస్ లేదా కన్స్యూమర్ స్టోర్సు సూపర్ బజార్స్—వీటన్నిటికి యీ ప్రభుత్వం పదవిలోకి వచ్చిన తరువాత వీటన్నింటికి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మరల వారికి ఎన్నికలు వచ్చాయి అధ్యక్షుల వారికి తెలుసు—వారి దగ్గర వున్న అపెక్స్ బ్యాంకు యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికలు జరిపాము. మూడు సంవత్సరాలకు తిరిగి ఎన్నికలు వచ్చాయి. వీటికి దీర్ఘ కాలిక అప్పులు ఇచ్చే అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్ – ఇంతకుముందు లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్— అనేవారు—స్వల్పకాలిక మధ్యకాలిక యీ గ్రామ పరపతి సంఘాలు— యీ వీవర్స్ సెక్షన్స్ సొసైటీస్ మార్కెటింగ్ సంఘాలు యీ మొదలయిన

వాటికి ఎన్నికలు జరపాలి. నోట్‌లో 81లో జరుపుతామని చెప్పడం జరిగింది. మీకు ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే— ఆగష్టు 10 ప్రాసెస్ మొదలుపెట్టి అక్టోబర్ ముగిసేలోగా ఎన్నికలు జరుపుతామని మనవిచేస్తున్నాను. ఆగస్టు 9తో పంచాయితీరాజ్ ఎన్నికలు అయిపోతాయి కాబట్టి 10 నుంచి ప్రాసెస్ మొదలుపెట్టి, అక్టోబర్ ముగిసేలోగా అన్ని రకాల సహకార సంఘాలకు ఎన్నికలు జరుపుతామని మనవి చేస్తున్నాను ఆగస్టులో పంచాయతీరాజ్ ఎన్నికలు అయిపోతాయి కాబట్టి 10నుంచి ప్రాసెస్ మొదలుపెట్టి అక్టోబరు నెలాఖరులోగా అన్ని రకాల సహకార సంఘాలకు ఎన్నికలు జరపుతామని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— పంచాయితీరాజ్ ఎన్నికలు జరుగకపోతే?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:— అవి జరుగుతాయి. వీటికి జరుగుతాయి. ఎన్నికలు తప్పక జరుగుతాయి ప్రజాసంస్థలు, ప్రజాప్రతినిధులు లేకుండా యీ సహకార సంస్థలు యిట్లా ఎన్ని దినాలు వుండటానికి వీలేదని ప్రభుత్వం కూడా భావిస్తున్నది. ఇప్పుడు కరువు నివారణ కార్యక్రమ లో ప్రభుత్వ యంత్రాంగమంతా మునిగివున్నది. ఆగస్టు వరకు యీ కార్యక్రమం వుంటే తరువాత పంచాయితీరాజ్ ఎన్నికలు ఆ తరువాత సహకార సంస్థల ఎన్నికలు యీవిధంగా జరుగుతాయని మనవిజేస్తున్నాను. ఎటువంటి పరిస్థితులలోను సహకార సంస్థలకు ఎన్నికలు జరపాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం వున్నదని మనవిజేస్తున్నాను.

ఇంక; రాయితీల విషయంలో ప్రతిపక్షసభ్యులతోను, నాయకులతోను, అధికారులతోను, రైతు ప్రతినిధులతోను ఎప్పటికప్పుడు మాట్లాడి, ప్రతి సంవత్సరం కరువుగాని, సైక్లోన్ గాని వస్తున్నదని విషయం దృష్టిలో పెట్టుకుని, రైతులకు రాయితీలు కల్పించాలని, సౌకర్యాలు కల్పించాలని, వడ్డీగాని, చక్రవడ్డీగాని తీసివెయ్యాలనిగాని ప్రభుత్వం ఎంతో చొరవ తీసుకుని చేస్తున్న విషయం సభ్యులకు తెలుసు, సుమారు 66 కోట్ల రూపాయల వరకు సన్నకారు రైతులు స్వల్పకాలిక అప్పులు తీసుకున్నవారైతేనేమి, మధ్యకాలిక, దీర్ఘ కాలిక అప్పులు తీసుకున్నవారైతేనేమి, 30-6-80 నాటికి ఓవర్‌డ్యూస్ వున్నవారికి రిషెడ్యూల్ చేయకమైతేనేమి, రిఫేజ్ చెయ్యడమైతేనేమి, స్వల్పకాలిక అప్పులను, మధ్యకాలిక అప్పులుగా, మధ్యకాలిక అప్పులను దీర్ఘకాలిక అప్పులుగా చేయడమైతేనేమి, కరువు ప్రాంతాలుగా ప్రకటించినచోట్ల రైతాంగం వడ్డీ చెల్లించకపోతే, అటువంటి ప్రాంతాలలో కూడా వడ్డీని మాఫీ చెయ్యడం, వడ్డీని చెల్లించివుంటే అసలుకు దానిని కలపడం యీ కార్యక్రమమంతా జరిగింది. ఇటువంటి ఎన్నో రాయితీలు ప్రకటించడం మీకు తెలుసు. ఇది సరియైన పంథాలో జరగడానికి, కేవలం అధికారులపైగాక అనధికారులను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చెయ్యాలని శాసనసభ్యులు, ఎం.పిలు, మిగతా సహకార సంస్థలతో సంబంధం వున్న అధికారులను కూడా దీనిలో కలపాలని ఉద్దేశంతో వీరందరితో ఒక కమిటిని, సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ రాయితీలు అమలులో మీరంతా సహకరిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత, నిధుల దుర్వినియోగం గురించి చెప్పారు. నేనుఎక్కడా దుర్వినియోగం కాలేదని చెప్పడం లేదు. ఇంత పెద్ద సంస్థలో ఇప్పుడు 36 వేల

సంఘాలు వున్నాయి అయిదున్నార కోట్ల ఆంధ్రప్రజానీకంలో, యీ సహకార సంస్థలలో ఒక కోటి మంది వున్నారు. ప్రపంచంలోని కొన్ని దేశాల జన సంఖ్య కంటే మన సహకార సంస్థలలో వున్న సభ్యుల సంఖ్య ఎక్కువ, ఇంత పెద్ద సంస్థలో దుర్వి నియోగం జరగలేదంటే నేను కూడా ఒప్పుకోను అయితే, అన్ని చోట్లా దుర్వినియోగం జరిగింది, సక్రమంగా పని చేయడం లేదు అంటే కూడా అది సక్రమమైన విమర్శ కాదు. అక్కడక్కడ ఇంత పెద్ద సంఖ్యలో వున్న దీనిలో జరిగింది, అయితే ప్రభుత్వం ఎవరికి రక్షణ ఇవ్వదు, ఇవ్వలేదు. ఇంత పెద్ద ఉద్యమం, ఇన్ని సంవత్సరాల చరిత్రకలిగినది అధికారులు, అనధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేతప్ప ముందుకు వెళ్లలేదని మీతోపాటు నేను కూడా అంగీకరిస్తున్నాను. 1,2

4.30 p.m. గత 20-30 సంవత్సరాలుగా సహకార సంఘాల నిధులు దుర్వినియోగం గురించి గత రెండు తీసుకున్న చర్యలు గురించి చెప్పదలచాను.

| | |
|---|---|
| Total number of Misappropriation cases | 1086 |
| Total number of cases disposed by Corporation | 171 |
| Total number of cases pending as on 12-10-1980 | 915 |
| No. of persons convicted so far .. | 78 people |
| No. of persons acquitted so far .. | 83 people |
| Total amount of misappropriation | Rs. 3,31,081,959 |
| Total amount recovered | Rs. 43,10,259 |
| Balance | Rs. 3,07,98,720 |
| Amount misappropriated covered | Rs. 1,14.03,090 |
| Amount covered by surcharge | Rs. 71,29,056 |
| No. of cases referred under orbitration | 628 cases |
| amount involved | Rs. 60,47,055 |

ప్రభుత్వం ఈనాడు చిత్త శుద్ధితో పని చేస్తున్నది. ఎక్కడ లోపం జరిగినప్పటికి బైట పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఈల్డ్ కాదలచుకోలేదు. నన్ను చెప్పనివ్వండి.

శ్రీ ఎం.ఓంకార్ :—వారిని ఖండించడం లేదు, ఒక విషయం క్లారిఫికేషన్...

శ్రీ బి.టి.ఎల్.ఎస్. చౌదరి :—సహకార మంత్రి గారికే సహకార ఇవ్వకపోతే ఎట్లా ?

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ చెప్పిన లెక్కలు మొత్తం మిస్‌ఎప్రాప్రియేషన్లకు సంబంధించిన లెక్కలా, ఆడిటు పార్టీ వారు ఇచ్చినవి మాత్రమేనా? నాకు అనుమానం ఎందుకు వస్తున్నదంటే, మా జిల్లాలోనే కోటి రూపాయిల వరకు మిస్‌ఎప్రాప్రియేట్ ఐనది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ప్రభుత్వం బైట పెట్టకపోతే అందరూ కోట్లు అని అంటూనే ఉంటారు. అదంతా వాస్తవం కాదు. ఉన్న పరిస్థితి నేను చెబుతున్నాను. నిధుల దుర్వినియోగమైన సందర్భాలలో ఏమి చర్యతీసుకుంటున్నారో ఎంక్వైరీ చేసి ప్రతి మూడు మాసాలకు అన్ని వివరాలతో 2 కాలములతోకూడిన సమాచారాన్ని అధికారులు పంపవలసి ఉంది. ఆ వివరాలనీ

పెద్ద ఛార్టు రూపంగా ఉంది. ఆ చార్టు సుమారు 8 అడుగుల పొడుగు ఉంటుంది.

ఛైర్మన్:—మీ కంటె పొడుగు అన్న మాట.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—ఇందులో ఉండే కాలములు మీకు చెబుతాను,

There are nearly 29 columns.' namely,
How the misappropriation of funds came to the Notice?
Date of detection of the fraud
Amount of misappropriation
By whom it is misappropriated
Date of enquiry ordered
Date of completion of enquiry
Date of enquiry
Results of enquiry
How long they are out-standing
For date of surcharge notice
Amount
Civil Action
Orbitration
Execution petition-
Stages of Civil Action
Recovery
Date of prosecution
Date of comlpaint filed by Police
Stage of Action and........etc.,

శ్రీ ఎం. ఓంకార్ :— పట్టిన వాటిలోనే కనీసం 10 శాతం పూర్తి చేయలేకపోయారని మీరిచ్చిన ఫిగర్సుబట్టి తెలుస్తున్నది

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి —పట్టీలతో అధికారులకు చెప్పడం జరిగింది. 29 కాలములతో ప్రతి మూడు మాసాలకు జిల్లాలనుంచి ప్రభుత్వానికి పంపాలి. ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిధులు దుర్వినియోగం చేసినవారిలో అనధికారులు, అధికారులు, డిపార్టుమెంటువారు, అక్కడి సిబ్బంది రకరకాల వారున్నారు. రిజర్వుబ్యాంకు ఇచ్చిన ఆదేశాలు ప్రకారం సహకార సంఘాలను వయబుల్ సంఘాలుగా చేసుకున్నాము. సెంట్రల్ బ్యాంకులో కాని స్టేటు కో-ఆపరేటివ్ బ్యాంకులో కాని, స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలకు సంబంధించిన స్ట్రక్చర్ మార్చాలనుకుంటున్నాం. అందుకు వయబుల్ సంఘాల నిర్మాణం అవసరం. కేరళలో గ్రామీణ సహకార సంఘాలు ఎంతగానో డిపాజిట్లను ఎట్రాక్టుచేసి వాటంతట అవే చక్కగా పనిచేస్తున్న సందర్భాలు వున్నాయి. అక్కడ ఉండే గ్రామీణ సహకార సంఘం అక్కడ ఉండే ప్రజానీకానికి ఒక రకమైన నమ్మకం క్రియేట్ చేసింది. ఇది ఏ ఒక్కరి స్వంత ఆస్థి కాదు, సహకార సంఘం అనేది అందరికీ సంబంధించినది, అందరికి ఉపయోగపడే సంస్థ అనే భావం అక్కడ క్రియేట్ కావడంవల్ల అక్కడ బాగా పని చేస్తున్నాయి. మొన్నటివరకు వీటికి ఒక భవనం కాని, ఒక కార్యదర్శి కాని లేకుండా పనిచేస్తూ వచ్చాయి. ఇవి ఒక కుల సంస్థలుగా ఒకరి ముఠా సంస్థలుగా జేబు సంస్థలుగా పని చేస్తూ వచ్చాయి. అక్కడ వయబుల్ సంఘాలకు ఏర్పాటుచేసి కార్యదర్శులను పెట్టి కార్యక్రమం రూపొ ది ప్ర ...రించి ...ంతపము మ మాదిరి కాకుండా

పరపతి ఇచ్చేటప్పుడు చెక్ సిస్టం పెట్టడం జరిగింది. ప్రపంచ బాంకునుంచి వచ్చిన 26 కోట్ల సహాయంతో గ్రామీణ సహకార సంఘాలకు గోడౌన్లు, ఆఫీసునిర్మాణం చేయడానికి ఈ సంవత్సరం ప్రయత్నం చేస్తున్నాము. డిపాజిట్ల పరిస్థితి చూచి నప్పుడు గ్రామీణ సంఘాలలో ఎక్కువగా డిపాజిట్లు లేవు. సెంట్రల్ బ్యాంకు స్థాయిల్లో ఎక్కువగా ఉన్నాయి. సెంటల్ బాంకులో 1979వ సంవత్సరంలో రూ. 64,70,00,000 లుంటే 1980లో రూ. 73,60,00,000ల వరకు సేకరించు కోగలిగాము. ఎ.పి. స్టేటు కోఆపరేటివ్ బ్యాంకులో 1979లో రూ.75,65,00,000 లు డిపాజిట్లు ఉంటే ఇప్పుడు సుమారు రూ. 81 కోట్లు వరకు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ స్టేటు కోఆపరేటివ్ బ్యాంక్‌లో, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో కాని 157 కోట్ల డిపాజిట్స్ వున్నాయి. 156 కోట్లు ఎపెక్స్ లెవెల్‌లోగాని, స్టేటు లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లోగాని వున్నాయి. గ్రామీణ సహకార సంఘాలలో ఇంకా డిపాజిట్స్ సేకరించవలసిన అవసరం వుంది. ప్రకటించిన రాయితీవల్ల 14 కోట్ల రూపాయలను సెంట్రల్ బ్యాంక్‌కు అయితే నేమి, రాష్ట్ర సహకార బ్యాంక్‌కి అయితేనేమి పాస్ ఆన్ చేస్తున్నారు. వాటితో యింకా పటిష్టముగా సేవ చేయడానికి వీలు కలుగుతుంది. దీర్ఘకాలిక ఋణాలిచ్చే లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ 206 వున్నాయి. వాటిలో ఎన్నో మార్పులు తీసుకు రావడం జరిగింది. ఎన్నికల తేదీల ప్రకటనతోపాటు వాటికికూడ ఎన్నికలు జరుగుతాయి. 1977-78లో 47,68,00 00 పంపిణి జరిగింది. 1978-79లో 57 కోట్ల 38 లక్షలు యివ్వడం జరిగింది. 1979-80లో 58 కోట్ల 14 లక్షలు యివ్వడం జరిగింది. 1980-81లో యి తవరకు 46 లక్షల 8 వేలు యివ్వడం జరిగింది. గత సంవత్సరం వరకు 55 కోట్లు, ఈ సంవత్సరం 65 కోట్లు, మరో సంవత్సరం 70 కోట్లు టార్గెట్‌తో ఈ కార్యక్రమం జరుగుతున్నది. 80-81లో టార్గెట్ 65 కోట్లు. రకరకాలైన కార్యక్రమాలకోసము కమ్యూనిటీ వెల్స్‌కి గాని, డెయిరీకిగాని, సిరికల్చర్‌కిగాని, బుల్ కార్ట్స్‌గాని మైనర్ యిరిగేషన్ గాని అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌ద్వారా యివ్వడం జరిగింది. చాల మంది ఇంటరెస్టు గురించి చెప్పారు. 11,12,13 శాతం వుందని చెప్పారు. అట్లా లేదు. అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంక్ మైనర్ యిరిగేషన్ పనులకు, లాండ్ డెవలప్‌మెంట్‌కి 9.5 పెర్సంటు చొప్పున సన్నకారు,చిన్నకారు రైతులనుంచి తీసుకొంటున్నది. ఎ.ఆర్.డి.సి గాని, రిజర్వ్‌బ్యాంక్ గాని ఇచ్చిన పద్ధతిలోనే ఈ పద్ధతి వుంది. చిన్నకారు రైతులకు ఇతర పనులకు ట్రాక్టర్స్‌కి అయితేనేమి, మిగతా మైనర్ యిరిగేషన్ పనులకు అయితేనేమి 10.5 పెర్సంటు చొప్పున వడ్డీని తీసుకొంటున్నాము. షార్టుటరమ్ స్ట్రక్చర్‌లో వయబుల్ సంఘాలద్వారా ఫైనల్‌గా తీసుకొనేది 11.25 పెర్సంటు వుంటున్నది. భారత దేశములో వున్న అందరితోపాటు మన రాష్ట్రములోను వుంది. అక్కడవున్న సిబ్బంది, ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఇక్కడ మన రాష్ట్రంలో పెద్ద ఇంట్రెస్టు లేదు. చాలమంది గౌరవ సభ్యులు చాల విషయాలకు మాట్లా డారు. దీర్ఘకాలిక ఋణాలకు సంబంధించి రైతులు బాధ పడుతున్నారు. ఆ 1 పెర్సంటును రద్దు చేశామని మనవిచేస్తున్నాను. ఫెయిల్డు వెల్స్‌కి సంబంధించి

ప్రభుత్వమిచ్చిన ఆదేశాలు సక్రమంగా అమలు జరగలేదని ఇక్కడ ఫిర్యాదువస్తే షెయిల్డు వెల్ఫ్ విషయములో ఒక రీజనల్ ఆఫీసరును పెట్టి అమలుచేయడానికి కలెక్టరుకు అధికారాలు యివ్వడం జరిగింది. రికవరీలో అయితేనేమి, లెండింగ్‌లో అయితేనేమి మన అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ భారతదేశములోనే ప్రథమ స్థానము వహించి వున్నది. మార్క్‌ఫెడ్ కుంటుపడిపోయిన సందర్భముగా స్పెషల్ ఆఫీసర్‌ని వేసి 2 సంవత్సరాలనుంచి దాని నష్టాలను పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సంవత్సరాలలో మార్క్‌ఫెడ్ కుంటుపడింది కుదుటపడి ఇంతకుముందులెవెల్‌కి వస్తుందని ఆశిస్తున్నాను. ఫెర్టిలైజర్స్ సప్లయి, యితర కార్యక్రమాలు చేస్తున్నారు. ఎక్స్‌పోర్టు ప్రామోషన్ వచ్చింది యిటీవల మార్క్‌ఫెడ్‌కి. ఇటు పొగాకు గాని రైస్‌గాని ఎక్స్‌పోర్టు చేసే అవకాశం కల్పించడం జరిగింది. కన్స్యూమర్ ఫెడరేషన్ పని చేస్తున్నది. లాభదాయకంగానే వుంది. ఇంకా పటిష్ఠము చేసి గ్రామ లెవెల్‌లో వున్న వయబుల్ సొసైటిలు కన్స్యూమర్ ఆర్టికల్స్ సరఫరా చేయడానికి, కన్స్యూమర్ ఫెడరేషన్‌ని చేయడానికి ఆలోచన వుంది. గ్రామలలో నిత్యావసర వస్తువుల సరఫరా బాగా చేయాలనే ఆలోచన వుంది. సూపర్ బజార్ల విషయలలో వచ్చిన విమర్శను కొంత ఒప్పుకోకతప్పదు. కొన్ని బాగానే జరుగుతున్నాయి. కొన్ని సరియైన పంథాలో జరగడంలేదు. వాటిని ఏవిధంగా పటిష్ఠము చేయాలనే ఆలోచన వుంది. కన్స్యూమర్ మూవ్‌మెంట్‌కి బ్యాంకుసనుంచి తీసుకొన్నదే కాకుండా పెద్ద ఎత్తున సేకరించి డిపాజిట్స్‌కి ఎక్కువ ఇంట్రెస్ట్ యివ్వవలసివచ్చింది. కన్స్యూమర్ మూవ్‌మెంట్ సరియైన పంథాలో జరగడం లేదని ఒప్పుకొంటున్నాను. ఏవిధంగా చేస్తే కన్స్యూమర్ మూవ్‌మెంట్ బాగు పడుతుందనే ఆలోచన వుంది. చాలమంది పెయిడ్ సెక్రటరీల గురించి చెప్పారు. వీరు హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీములో వచ్చారు. వీరు పని రు. 120 లతో మొదలుపెట్టారు. వయబుల్ సొసైటీలయిన తరువాత ప్రతిదానికి వేతన కార్యదర్శి వుండాలని రిజర్వ్ బ్యాంకు చెప్పినదానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ సందర్భముగా ఈ పెయిడ్ సెక్రటరీని ఎంతో మందిని ప్రతి సంవత్సరం రిక్రూట్ చేయడం జరిగింది. రు. 120 లతో మొదలై, 150, 200, 250 అయి యిప్పుడు 300 రూపాయలు చేయడం జరిగింది. వీరు స్ట్రయికు నోటిసు ఇవ్వక ముందే గత సంవత్సరమే 50 రూపాయలు ఎక్కువ చేయడం జరిగింది. మరల స్ట్రయికు నోటిసు యిచ్చారు. వారితో అధికారులు మాట్లాడుతున్నారు. శ్రీ బి.కె. రావు గారితో ఒక కమిటిని వేయడం జరిగింది. ఆ కమిటి రిపోర్టు ఇవ్వడం జరిగింది. గ్రామ సంఘాలు 0.2, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 0.25, ఎం.పి. స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు 0.2. పెర్సంటు కేడర్ ఫండ్‌కి యిస్తే 1 కోటి 80 లక్షలు డబ్బు కేడర్ ఫండ్‌కి వస్తుంది. ఆ కేడర్ ఫండ్‌తో పెయిడ్ సెక్రటరీల జీతాలు యివ్వాలనే నిర్ణయం జరిగింది. అన్ని సంఘాలు రాష్ట్ర కేడర్ ఫండ్‌కి చెల్లిస్తే తప్ప సాధ్యముకాదు. ఇప్పుడు 5,000 పెయిడ్ సెక్రటరిలు వున్నారు. ఇంకా 6,600 మందిని చేయవలసి వుంది. అన్ని సంఘాలు నియమించ దలచుకుంటే 6,600 మంది అవుతారు. అంతా లెక్క వేస్తే ఇప్పుడున్న కేడర్ ఫండు

చాలదు. 5౩ లక్షల 60 వేల వరకు వున్న డిపాజిట్లు తక్కువ అవుతుంది. 6,600 మందిని నియమించడంవల్ల ఎక్కువ భారము కలుగుతుంది ఇటువంటి పరిస్థితులలో సహకార సంఘాలు భరించే పరిస్థితి లేదు అని వారితో మాట్లాడినప్పుడు చెప్పాను. కేంద్ర ప్రభుత్వం కొన్ని రిస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు యిస్తే, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు యిస్తుందని, 5000 కు మించకుండా వుండాలని, 3 సంవత్సరాలకు తక్కువ పని చేసినవారు ఉండకూడదని నిబంధనలు పెట్టారు. అంతా పరిశీలన చేసినపుడు పెయిడ్ సెక్రటరీలకు జీతాలు ఎక్కించే ఉద్దేశ్యము లేదని మనవి చేస్తున్నాను. సానుభూతితో ఆలోచన చేయాలి. వీరిని బాగు చేయాలని చెప్పడం జరిగింది. వారు ఈ జీతాలతోనే జీవిస్తారని అనుకోవడం లేదు. ఇది ఒక స్టెప్పింగ్ స్టోన్ సెంట్రల్ బ్యాంక్ కి పోవడానికి, సూపర్ వైజర్స్‌గా అబ్జార్బ్ కావడానికి స్టెప్పింగ్ స్టోన్‌గా పెట్టుకోండని చెప్పడం జరిగింది వారితో సంప్రతించడం జరిగింది. ఇద్దరితో ఒక కమిటీని వేస్తున్నాము. ఆ కమిటీ వారితో సంప్రదించి ప్రభుత్వానికి రిపోర్టు యిస్తారు. ఎన్నికలను జరిపించాలని ఓంకార్ గారు చెప్పారు. ఇప్పుడే ఆ విషయం చెప్పాను. శివరాంపల్లి సహకార హౌసింగ్ సొసైటీ గురించి చెప్పారు. ఆ హౌసింగ్ సొసైటీవారిని రక్షించాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు. ఇంతకుముందు ఎంక్వయిరీ చేశారు. ఆ ఎంక్వయిరీ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో వుంది. దుర్వినియోగము జరిగిన ముంగట వెంకటాపురం సొసైటీకి సంబంధించి సెక్షన్ 51 ఎంక్వయిరీకి ఆదేశమివ్వడం జరిగింది. అక్కడ పరిస్థితి తెలుసుకొని ఆ కరస్పాండెన్స్ మేరకు వారికి తెలియచేస్తాను. ఒకాయి పడితే పరపతి యివ్వడం లేదని కోటేశ్వరరావు గారు అన్నారు. సైక్లోన్ ఏరియాస్‌లో ఒకాయిసిరి కొంత యిబ్బంది వచ్చింది. మచిలీపట్నం బ్యాంక్‌ని పునరుద్ధరించి పరపతి సౌకర్యాన్ని పెంపొందించడానికి స్టెబిలైజ్ చేయడం జరిగింది. కన్స్యూమర్ స్టోర్స్ గురించి చెప్పారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అమలు జరగాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. లంచాలు యిస్తే తప్ప పరపతి దొరకదని చెప్పారు. కొంతమంది లంచాలు తీసుకొనేవారు వుంటారు. మొత్తము సహకార ఉద్యమమే బాగాలేదని చెప్పడం బాగాలేదు. అది కూడ సరియైన పంథాలో జరిపించి అవినీతికి అవకాశం లేకుండా చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. పాస్ బుక్ సిస్టమ్ అమలు చేయడం మంచిదన్నారు. గ్రామాధికారులు సకాలములో రైతులకు సర్టిఫికెట్స్ యివ్వడం లేదు. రైతులకు క్రెడిట్ సౌకర్యము లభించేదానికి వీలుగా పాస్ బుక్ వుండడం చాల అవసరమే. రెవిన్యూ డిపార్టుమెంటు పాస్ బుక్స్‌ని యిచ్చారు. దానిని ఆధారం చేసుకొని ఈ పాస్ బుక్స్‌ని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడదు. సకాలములో వ్యవసాయానికి పరపతి దొరుకుతుంది. గోడౌన్స్ కావాలని రత్తయ్యగారు చెప్పారు. ఎన్నికలగురించి పూల సుబ్బయ్యగారు చెప్పారు. డిఫాల్ట్ అయిన మెంబర్స్ ఓటు హక్కు గురించి చెప్పారు. ప్రభుత్వం పరిశీలిస్తున్నది. దీనిలో వీకర్ సెక్షన్స్‌వారు ఎక్కువగా వుంటారు. వెనుకబడిన

కళాల బాగోగుల కొరకు ప్రభుత్వం ప్రతినిశ్చయపూర్వకం వుంది. కాబట్టి ఆ రూలును సవరించడాని ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. అప్పులను రద్దుచేయాలని సాంబయ్యగారు చెప్పారు. చక్రవడ్డీ మాఫీయం చేయబడిన బ్యాంక్‌లు ఇంకా అమలు చేయలేదు. ప్రభుత్వ రంగంగా వున్న సహకార సంఘాలలో ఈ చక్రవడ్డీని తీసివేయడం జరిగింది. ఇప్పుడు తక్కువ రేటుకు యిస్తున్నాము. ఇంతకన్న తక్కువ రేటుకు ఇవ్వలేము. చెరుకు రేటు గురించి చెప్పారు. గత సంవత్సరం 130 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం 195 చేసి తరువాత 220 చేయడం జరిగింది. కొన్ని చోట్ల ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ యివ్వడం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో ప్రభుత్వోద్యోగులను పెట్టడం గురించి జనార్ధనరెడ్డి గారు చెప్పారు వారికి ఎంతమంది అవసరమో అంతమందినే ప్రభుత్వ ఉద్యోగులను, పెట్టడం జరిగింది. ఎక్కువమందిని పెట్టలేదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి: — ప్రభుత్వం పంపించడమెందుకు? వారే అపాయింట్ చేసుకొంటారు.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి: — ఇంతవరకు వున్న సాంప్రదాయ ప్రకారమే జరుగుతున్నది. ఉద్యోగులను పంపడం. హుజూరాబాదు కమిటీ గురించి చెప్పారు. ప్రభుత్వం పరిశీలన చేసినది. ఉపయోగం లేదని చెప్పడం జరిగింది. సహకార సంఘాలకు యింకా ఉజ్వల భవిష్యత్తు వుండాలని ధనరాజ్ గారు చెప్పారు. వాని అభినందిస్తున్నాను. వెంకటేశ్వరరావు గారు ఎన్నికలు జరపాలని చెప్పారు. ప్రాథమిక సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పారు. ఏ విధంగా వాటి ఆర్థిక పరిస్థితి పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. బండలు పడిన బావులకు సహాయం అందించే కార్యక్రమం పెద్దరైతులకు కూడ ఏర్పాటు చేయాలని చెప్పారు. పెద్దరైతులకు కూడ ఏర్పాటు చేయడానికి పరిశీలన చేస్తాము. పోలిన చిన్నగారు భూమి తనఖా బ్యాంకు గురించి చెప్పారు. సరియైన పంథాలో జరిగేదానికి చర్యలు తీసుకొంటాను. కరువు ప్రాంతాలు రాయలసీమ అయితేనేమి, తెలంగాణాప్రాంతము అయితేనేమి, ఆంధ్రప్రాంతములో అయితేనేమి 8 లక్షల బావులు వుంటే వాటిని డీపెన్ చేయడానికి ఏమీ ఆర్గనైజేషన్ లేదు. బావులను లోతు చేసుకొనడానికి, కొత్త బావులను త్రవ్వుకొనడానికి ఒక ఆర్గనైజేషనుని సృష్టించాము అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంకుద్వారా యిచ్చే అప్పులను ఈ కార్పొరేషను ద్వారా యిచ్చి ఇన్‌వెల్ బోర్స్ వేసి రైతులకు ఉపయోగపడాలనేఉద్దేశ్యముతో, ఈ కార్పొరేషన్‌ని సృష్టించామని చెప్పడం జరిగింది. నూనె విత్తనాలను తయారు చేసుకొనడానికి, ఉత్పత్తిని ఎక్కువ చేసుకొనడానికి సొసైటీలను అభివృద్ధి చేయడం జరిగింది. ఇతర దేశాల నుంచి ఛారిటీగా వచ్చే నూనెను తీసుకోనక్కర్లేకుండా మన దేశంలోనే ఎక్కువ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశముతో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 10 కోట్లు యిచ్చే సందర్భము ఉంది. దానిని రిజిష్టరు చేసి గ్రామ గ్రామాన ఈ నూనె విత్తనాలను అభివృద్ధి చేయడానికి ఆ సొసైటీలను అభివృద్ధి చేయడం జరిగింది. హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలు గ్రామాలకు విస్తరణ.

చేసి రిజిస్టరు చేయాలని ఆదేశం అనుమతి యివ్వడం జరిగింది. విశాఖజిల్లాలో విశాఖ సహకార బ్యాంకును ప్రారంభం చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో 3 గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘాలు పని చేస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, విశాఖపట్టణం జిల్లాలో అనకాపల్లి, కడప జిల్లాలో రాయచోటిలో ఈ సంఘాలు వున్నాయి. పైన చెప్పిన సహకార సంఘములే కాకుండా విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, చిత్తూరుజిల్లాలో కుప్పంలో, మెదక్ జిల్లాలో అంధోల్‌లో మూడు కొత్త సహకార సంస్థలు ప్రారంభించడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలోని కదిరి, నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు, నిజామాబాదు జిల్లాలో బన్సవాడ, విశాఖపట్నం జిల్లాలో అరకు, పాడేరు తాలూకాలలో పెట్టడం జరిగింది. సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకొని సహకార ఉద్యమానికి భవిష్యత్తు వుండేలాగ, ఎన్నికలను జరపడములో వెనుకకు పోకుండాను, సహకార సంఘాలు ప్రజలకు చెందినవి అనే భావముతో చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

5-00 p. m

శ్రీ పోతిన చిన్న:—అధ్యక్షా, మంత్రిగారు బావుల గురించి చెప్పారు. బావుల గురించి చర్య తీసుకొని సహాయం చేస్తామన్నారు చిన్న రైతులకు. ఇంకొక దానికి సమాధానం రాలేదు. చక్ర వడ్డీ లేకుండా బాకీ వున్నవారికి రాయితులు యిస్తున్నారు. నీతిగా కట్టినవారికి రాయితులు యిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—77, 78, 79, 80 వ సంవత్సరాలలో గాని కరువు ప్రాంతాలుగా ప్రకటించిన వారికి వడ్డీ కట్టి వుంటే అసలుకు కూడ వేస్తారు. అట్లాగాకుండా ఎవరైనా అసలుకన్నా వడ్డీ ఎక్కువ కట్టి వుంటే దానిని రద్దు చేస్తారు. అధ్యక్షా, పోతే ఇంతసేపు అన్ని విషయాలు చెప్పి ఒక విషయం మరచిపోయాను, కట్ మోషన్స్‌కు అన్నింటికి నేను రిప్లయి చెప్పాను. అందుకని వాటిని విత్‌డ్రా చేసికొని యీ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్న మల్లయ్య:—వేతన కార్యదర్శుల గురించి సానుభూతితో చూస్తామన్నారు. వారి కోరికలు అంగీకరిస్తామనే మాట చెప్పలేదు. కనీస వేతనాల చట్టం మేరకు అయినా వారి జీతాల గురించి ఆలోచించకపోతే సానుభూతి అంటే ఏమి వుంటుంది? కాబట్టి కనీస వేతనాల చట్టం మేరకు అయినా వారి కోరికలను ఆమోదించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? రెండవది, ఎండిపోయిన బావుల్లో రిగ్స్ వేసి భూగర్భ జలాలను పైకి తీసుకువచ్చే దానికి సబ్సిడి యిచ్చే ప్రతిపాదన ప్రభుత్వానికి వుందా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:- మార్క్‌ఫెడ్ ద్వారా ఫారిన్‌కు ఎక్స్‌పోర్టు చేయడానికి ఎలాట్‌మెంటు తీసుకున్నామన్నారు, ఎంత క్వాంటిటి ఎప్పుడు ఎక్స్‌పోర్టు చేస్తారు, రైతులనుండి కొంటారా లేదా?

శ్రీ బి. నారాయణస్వామి:—చిన్న క్లారిఫికేషను. ఫీల్డ్ వెల్స్ గురించి ఆలోచిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కేవలం పెద్ద రైతులు అనే కాదు,

పరిమితికి మించి పది సెంట్లు ఎక్కువ వున్నా చాలా యిబ్బందులు వున్నవి లోన్సు యిన్‌స్టాల్‌మెంట్లు రెండు మూడు సంవత్సరాలవి దబాయించి వసూలు చేసే పరిస్థితి వుంది. దాని గురించి తొందరగా నిర్ణయం తీసుకుంటారా? గ్రామాలలో చేపల పెంపకం గురించి 15, 20 వేలు లోన్సు యిచ్చినుయ్యి త్రవ్వితే దాని వల్ల సరిగా రావడం లేదు. చేపల పెంపకం గురించి పదివేల రూపాయలు యిచ్చి ట్యాంక్ త్రవ్విస్తే బాగుంటుంది. విస్తృత స్థాయిలో ఎల్.ఎం.బి ల ద్వారా వాటిని తీసుకుంటారా? ముఖ్యమైన విషయం ఏమంటే స్థానికంగా వున్నటు వంటి సూపర్వయిజర్సును ఎల్ ఎం.బి ల నుండి ట్రాన్స్‌ఫరు చేయకపోతే అమరనాథరెడ్డిగారు గదా దేవేంద్రుడు వచ్చి పరిపాలన చేసినా కోఆపరేటివ్ సొసైటీల ప్రతిష్ట వుండదు. ట్రాన్స్‌ఫర్సు చేస్తే తప్ప యీ సంస్థలు బాగుండవు. రుణాలు తీసుకున్న రైతులకు సరైన న్యాయం జరుగదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. టి. ఎల్. యస్. చౌదరి:— వెనుకబడిన ప్రాంతాలలో వ్యవసాయ బావులు లోతు చేసుకునేందుకు మరమ్మత్తులు చేసుకునేందుకు రిగ్స్ వేసుకునేందుకు సహకార రంగములో భూమి అభివృద్ధి బ్యాంకుల నుండి కొంత లోన్సు యిస్తున్నారు. ఆ లోన్సు 55 పర్సెంట్ మించిన వాయిదా మీరిన బ్యాంకులకు లేదట. ఆ సదుపాయం కేవలం కరువు ప్రాంతం అయినటువంటి మా జిల్లాలో మూడు తాలూకాలు వున్నవి. ఆ మూడు తాలూకాలకు రాష్ట్ర సి. యల్.ఎం.బి నుండి వున్నటువంటి అదనపు నిధులు అయినా యిచ్చి సబ్సిడైజ్ చేసి ఆ మూడు ప్రాంతాల ప్రజలను ఆదుకుంటారా?

శ్రీ యం. ఓంకార్:— ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగు సొసైటీ శివరామనగర్, హైదరాబాదు విషయములో 1969 నుండి విచారణ జరుగుతున్నది. ఇప్పుడు 81లో ఉన్నాం. ప్రతి సంవత్సరం విచారణలు జరగడం, నిందితులకు అరెస్టు వారెంటు జారీ చేయడం తరువాత వుపసంహరించుకోవడం, యీ విధంగా కాలయాపన జరిగిపోతుంది. నిన్న నేను బలమైన ఆరోపణ చేసిందేమంటే శ్రీ హయగ్రీవాచారి గారు ఆయన అనుచరులు ఇందులో వున్నారు గాబట్టి మీరు రాజకీయ పక్షపాతములో ముఠా తగాదాలలో దానిని అణచిపెడుతున్నారు. తొందరగా బయటకు తీసుకువచ్చే పరిస్థితి ఎప్పుడు చేస్తారో చెప్పాలి.

శ్రీ డి. సత్యనారాయణ:— పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఒక మంత్రి గారు సభలో లేనప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదు. ఆయన వున్నపుడు చెప్పి వుంటే రిప్లయి చెప్పడానికి అవకాశం వుంటుంది. దయచేసి ఆ ప్రస్తావన చేయడం మంచిది కాదు.

శ్రీ పి. శోభనాద్రీశ్వర రావు:— హి యీజ్ ఎ మెంబర్.

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి:— అనంతపురం జిల్లాలో రిస్ట్రిక్టెడ్ లోనింగు వుంది అని బి. టి. ఎల్. ఎన్. చౌదరిగారు అన్నారు. 30-6-80 ముందు వున్న ఓవర్‌డ్యూ వల్ల రిస్ట్రిక్టెడ్ లోనింగు వుండవచ్చు. ప్రభుత్వం రాయితీలు ప్రకటించిన తరువాత రిస్ట్రిక్టెడ్ లోనింగు పోతుంది. అనంతపురం జిల్లాలో

వాటికి కూడ—పరపతి ఇచ్చే వాటికి—అర్హత వస్తుందని అనుకుంటున్నాను. అది మళ్ళీ పరిశీలన చేసి గౌరవ సభ్యులకు చెబుతాను. నిన్న మల్లయ్యగారు పేడ్ సెక్రటరీస్ గురించి చెప్పారు. ఫైనాన్షియల్ పొజిషను తెలుసుకోకుండా శాసనసభలో ఏదంటే అది మాటాడడం మంచిది కాదు. అవి అన్ని పరిశీలించి ప్రభుత్వం గురుతరమైనటువంటి బాధ్యతతో నిర్వహిస్తుందని మనవి చేస్తున్నాను. ఓంకార్ గారు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. కాని అంత పెద్ద ఎత్తున వున్నట్లు నాకు రిపోర్టుల్లో కనబడడం లేదు సహకార సంస్థలలో ఎవరున్నా ఏదైనా పెట్టడానికి వీలుంది. ఆ శాఖ వశాసింగు మినిష్టరుగారు చూస్తున్నారు, మళ్ళీ తెలుసుకొని వారితో మాట్లాడి చెబుతాను శ్రీ నాగ్రేశ్వర రావు గారు మార్కెఫెడ్ గురించి చెప్పారు. వారు మిగతా శాఖల గురించి బాగా మాట్లాడారు, సహకార శాఖమీద ఎక్కువ మాట్లాడలేదు. పదివేల టన్నులకు ఎక్స్‌పోర్టు ఆర్డరు వచ్చింది, అనుకుంటాను. దానిలో 5 వేల టన్నులు ఎక్స్‌పోర్టు చేయడం జరిగింది. అవి రైతులనుండి కొన్నదే, మిగతా 5 వేల టన్నుల గురించి సమాచారం సేకరించి గౌరవసభ్యులకు చెబుతానని మనవి చేస్తున్నాను. ఇంకా 20 30 వే టన్నులను ఎక్స్‌పోర్టు చేయడానికి అవకాశం వుందని యీ సందర్భములో తెలియజేస్తున్నాను ఫేర్ వెస్ గురించి జి ఓ. వుంది, 1979 లో యిచ్చాము. అమలు చేయడానికి కలక్టర్లకు అధికారం వుంది.

శ్రీమతి జి. ధనలక్ష్మమ్మ — అధ్యక్షా, దుర్భర పరిస్థితులలో వున్న చిన్నకారు సన్నకారు రైతులకే ఏ యితే వాయిదా చేశారో ఆ విధంగానే నా నియోజకవర్గములో సముద్ర తీర ప్రాంతములో వున్న సన్నకారు చిన్నకారు రైతాంగానికి వాయిదా వేయాలి. చాలా రైతాంగం యిబ్బంది పడి పోతున్నారు. చాలామంది వలస వెళ్ళిపోయారు. ఉన్నవారికి మిగతా సన్నకారు చిన్నకారు రైతాంగముతో పాటు వాయిదా వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

5-10 p.m. శ్రీ సి హెచ్ రాజేశ్వర్ రెడ్డి —అధ్యక్షా, గత శాసనసభలో మంత్రిగారు ఒక విషయం ప్రకటించారు భూమి అభివృద్ధి బ్యాంకునుంచి వ్యవసాయ బావులు త్రవ్వుకొనడానికి లోన్సు ఇస్తే దురదృష్టవశాత్తు రాయిపడితే వాటికి ఎగ్జంప్షను ఇస్తామని చెప్పారు దానికి జి ఒ కూడా ఇస్తామని చెప్పారు. కాని ఇంతవరకు జి.ఒ ఇష్యూ చేయలేదు, కాబట్టి ఆ కేసుల గురించి పరిశీలిస్తారా? గో మార్ సొసైటీ విషయంలో 1979 లో విచారణ చేయించారు. అందులో 2 లక్షల 80 వేలు అపహరించినట్లు తెలిసింది. దానిమీద చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇచ్చారు. వారిమీద క్రిమినల్ కేసు పెట్టలేదు. రికవరి కూడా చేయలేదు.

శ్రీ వి రంగారావు . క్రిందటిసారి మంత్రిగారు వాగ్దానం చేసారు. కాటన్ గ్రోయర్సు సొసైటీ ఇవ్వవలసిన డబ్బు పే చేస్తామని మంత్రిగారు వాగ్దానం చేసారు, అది నెరవేరుస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—శ్రీ రంగారావుగారు చెప్పిన విషయం చేస్తాము. కాటన్ గ్రోయర్సు సొసైటీకి ఇచ్చి వేసాము. శ్రీ విఠల్ రెడ్డిగారు ఒక విషయం చెప్పారు. గోమార్ సొసైటీకి ప్రోపర్టీ అటాచ్ చేయడం జరిగింది, క్రిమినల్, సివిల్ కేసులు ఏమి ఉంటే అవి చేస్తాము, ఫైయిల్లు వెల్సుకు కలెక్టరులో కమిటీ వేయడం జరిగింది. ఆ కార్యక్రమం విషయంలో తీసుకోవలసిన చర్య ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. నారాయణస్వామిగారు సూపర్ వైజర్స గురించి చెప్పారు Alrerdy the G. O. is there. అగ్రికల్చరల్ డెవలప్ మెంటు బ్యాంక్ లో ప్ల్యాను తప్ప మిగిలిన వారినందరిని ఒక జిల్లానుంచి ఒక జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని ఇప్పటికే పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి :—అధ్యక్షా, నేను చెప్పిన విషయం గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—తమరు చెప్పింది దృష్టిలో ఉంది. అది పరిశీలన చేయించి చెబుతాను.

Sri M. A: Aziz: —Mr. Speaker Sir, Several members have shown keen interest and have spoken about the functioning of the Department. Some have praised, some have criticised and some have made very valuable suggestions, I thank all those members and I assure them that their suggestions, their criticisms have been taken note of and wherever it possible and also in the best interests of the Department, they would be certinly implemented. Certain members have made certain allegations which I would like to reply.

Sri Omkar has said that the Forest Department is destroying the forest itself. My submission is that it is very uncahritable and unwarranted remark. The Forest Depertment is doing its best and is trying to preserve and conserve the forests in the best interest of the forests. As we are all aware it is a national wealth and it should be taken care of not only by Depatment but also by every citizen of the country. They were relying only on the department for its protection and its proper utlity. I think, we will be failing in our duty as it is the duty of every citizen also to see that the forests are reserved and properly utilised. He has referred to about 6,000 acres land being sold away. My submisson I is have already answered this qustion once in this House. There is the dispute between the land-lord and the Forest Department. Actully, this land is not a forest land but steps have been taken to includ it in the Reserve forest. The landlord went to the High court and obtained the stay. I do not know he is selling that. But without any kind of doubt I can say that the forest Depertment is trying to includ it in the reserve forest area and the landlord is putting several obstaoles in this process.

Sri Ganga Reddy also has given very useful suggestions. He said that our basic minium is 33% and we are less than this area under forest. we are also trying expand and we are increasing the forestry also and the Forest Development Coporation also taking step to increase

the area of the forests by planting trees. Etc communal lands belonging to the Panchayats and Municipalities.

As regards encroachments, after the ordinance was issued by the Central Government, most of the encroachments are removed and heir operation has been restricted. Now a forest land cannot be utilised for the purpose other than forestry without the permission of the Central Government.

Sri C.N. Reddy has suggested that posts of Deputy Watchers should be created. This will certainly be examined and if it is necessary, it shall be given effect to.

Sri Narasimhareddy has remarked that land which is fit for cashew crop is being used for some other plantation. But before plantation is taken up it is examined by the experts and on the suggestion of the experts only, plantation was undertaken.

Sri Owaisi referred to 40 D.F.Os. Transfers being made. But this is an administrative matter and so, as and when necessary officers are transferred.

Sri Poola Subbaiah has suggested that teak is being applied to Godavari Ply Wood Factory at a cheap rate. This year the division of royalties is due. We will take into account while revising the rates for the raw material that is supplied to the Industries.

Sri Narasimha Raddy said that Rayalaseema Paper Mills are cutting hard wood besides bamboo also. It has got a plant which utilises not only bamboo but also other hard wood and therefore they are being supplied to the Rayalaseema Paper Mills.

Sri Omkar has referred to about the wages for beedy leaves collectors, i,e. tribal people are not being properly paid. There is a Wage Revision Committee and it has recommended unanimously in which there is labour representative also, that the rates prevalent in 1980 should be paid in 1981 season also. However, since we got a good price this year for the beedy leaf when compared to last year, as a good will measure I would suggest that they would pay; on an adhoc payment of one paisa for each bundle of leaves as a sympathetic gesture to these collectors of beedy leaves.

I now request the Members to withdraw their cut motions and to pass the demand unanimously.

Thank you.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :— మానుకోట తాలూకాలో 8 వేల ఎకరాలు భూస్వాములు అమ్ముకున్నారంటే మంత్రిగారు ఒక స్టేట్ మెంటు చేసారు. అది ఫారెస్టు డిపార్టమెంటు భూమి కాదని అన్నారు. అది ఫారెస్టు డిపార్టుమెంటు భూమి కాకపోతే ఇప్పుడున్న లాండు సీలింగు యాక్టు ప్రకారంగా వీరందరికి ఇదివరకే సర్ ప్లస్ లాండు ఉంది. ఆటోమాటిక్ గా ఈ 8 వేల ఎకరాల సర్ ప్లస్ లాండు అయిపోతుంది. అది గవర్నమెంటు తీసుకొని పేదలకు ఇవ్వ

వచ్చు కదా దానిని భూస్వాములు అమ్ముకున్నారు అని చెప్పాను. అడవి నరికివేసారు, ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్లు, వారు కొల్యూడ్ అయి చేసారు ఇప్పుడు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు కూడా కొల్యూడ్ అయ్యారు. నేను రుజువు చేస్తాను. ఇట్లా భూమి ఉంటె రిజర్వుడు ఫారెస్టుగా డిక్లేర్ చేయకపోయినా ప్రిపాజల్సు ఉంటే ఫారెస్టు భూమి అయిపోయినట్లే తరిమి వేస్తారు, కాని అక్కడ భూస్వామి కనుక అయనకు మాత్రము మాభూమి కానే కాదు అని ఓపెనుగా ఈ హౌసులో ఈవేళ కమిట్ అవుతున్నారు అన్నమాట. రివెన్యూ డిపార్టుమెంటు వేరు, ఫారెస్టు డిపార్టుమెంటు వేరు కాదు కదా? అంతా కలిసి ఒకే గవర్నమెంటు క్రింద ఉన్నారు కదా. ఏ ప్రకారం చూసినా కూడా అతను అనర్హుడు అంటాడు కదా ఇప్పటికైనా మొన్ననే కోరినట్లుగా మీరు ఒక సీనియర్ ఐ. ఏ. యస్ ఆఫీసరును, ఎవరైతే ఈ వ్యవహారాలలో సంబంధం లేకుండా, కాస్త హానెస్టుగా ఉంటారో అటువంటివారిని పంపి మీరు ఎంక్వయిరీ చేయిస్తారా? 5-20 pm.

Sri M A Aziz:—The land, as I said, is being sought to be taken under reserve forest to be classified as reserved forest. For that Gazette notification was published and before the Forest Settlement Officer could give any decision, the party went to the High Court and obtained stay In these circumstances, we are helpless This has been sub judice. It is pending before the High Court. The Hon'ble Member wants that an I A. S Officer be appointed to go into this matter to find out if there is any collusion between the Forest Department or the Revenue Department with the landlords, I will certainly do it.

శ్రీ జి. రామస్వామి.—అధ్యక్షా, దాదాపు పది మంది గౌరవనీయ సభ్యులు ఈ మత్స్య పారిశ్రామిక శాఖను గురించి తమ అమూల్యమైన అభిప్రాయాలు వెలిబుచ్చారు. శ్రీ ఓంకార్ గారు ఈ బెస్తవాళ్ళు, ముదిరాజు కులాలలో వాళ్ళు ఇద్దరు కలసి ఈ సంస్థలలో సభ్యత్వం ఇవ్వడంలేదు అన్నారు. అది Under Section 6 (2) (c) of the A P. Co-operatives Act. ఈ వృత్తికి చెందినవారు ఎవరైనప్పటికి ఈ కోపరేటివ్ సొసైటీస్‌లో చేరవచ్చు. అటువంటి ఇబ్బంది ఏమైనా ఉన్నట్లయితే, ఇదివరకు చాల సందర్భంగా ఈ రెండు తెగలలో బెస్తలు వీరు ఇద్దరు ముదిరాజు ఎవరైతే ఈ చేపల వృత్తిలో ఉన్నారో ఎప్పుడైతే సమస్యలు వస్తున్నాయో అపుడు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం వారు అటువంటివారిని చేర్చుకోవడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు ఈ ఉదయం చాకలివారు కూడా ఇందులో చేరవచ్చునా అని అన్నారు. ఇది కులప్రాతిపదిక పైననే కాకుండా కేవలం వృత్తి చేపట్టి ఎవరెవరు ఈ చేపలు పట్టే వృత్తిపైననే ఆధారపడి ఉంటే వారు ఏ కులంవారు అయినా చేయవచ్చు. అటువంటి ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే గౌరవసభ్యులు ఎవరైనా ప్రభుత్వం దృష్టికి తెస్తే వాటికి వెంటనే చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. తరువాత ఈ బోట్లు గురించి కూడా చెప్పినారు. అధ్యక్షా, ఈ విషయంలో ఈ శాఖ నేను నిర్వహిస్తున్న

[illegible] ఒక [illegible] జేంజేస్ను [illegible] జరిగింది ఏదైతే మన ఓంకారుగారు చెప్పినారో అది ఆస్పరక్కుగారికి ఇంజను రస్టరు ఇంజను గురించి చెప్పినారు. అక్కడ [illegible] వారి ఇష్టముపైన కోరికపైన ఉంటుంది దీనిలో [illegible] లాండు, [illegible] స్టను, [illegible] సు, కిరో [illegible] రు అని నాలుగు ఇంజనులు ఉన్నాయి. ఆ నాలుగు [illegible] కోస్టు ఆంధ్రలో మెక నైజుడు బోట్సుకు [illegible] తయారుచేసి నడపించడం జరుగుతుంది. మల్లాది స్వామిగారి పైన ఏమిటంటే ఈ రస్టను ఇంజను కేవలము [illegible] కుండా [illegible] వారు మాత్రము కొన్ని రెస్ట్రిక్షన్సు పెడుతున్నారు. కేవలము [illegible] ఏదైతే ఉన్నదో [illegible] హార్సు పవరుపైన, 50 హార్సు పవరు [illegible] లేక తక్కువ [illegible] పడుతుంది ఈ ప్రయిసు పెరిగిన తరువాత [illegible] తరువాత 67 హెచ్ పి. [illegible] ప్పుడు తేలాండు [illegible] ఉంది, ఈ [illegible] యిలు, [illegible] ఓనరుకి [illegible] ఎక్కువ ఎంత అయినా పైన [illegible] తరువాత దీనిని చెప్పడం [illegible] ంది. [illegible] ప్రభుత్వం [illegible] తరువాత దీనిని కేర్ ఫుల్ గా [illegible] చేసి [illegible] గట్టిగా [illegible] ప్పుడు అదే ఇద్దామని [illegible] ప్రభుత్వ [illegible]. 11 [illegible] ఫారెస్టు రూరల్ డెవలప్ మెంటు [illegible] డి. [illegible] 1 [illegible] 9 [illegible] దీని కేవలము ఈ చాయిస్ ఏదైతే [illegible] ఇంజను తీసుకోవాలి అనేది చాయిస్ బెనిఫిషరీస్ కే వదిలిపెట్టాలి అని చెప్పి ఈ జి [illegible] ద్వారా వారికి [illegible] జరిగింది, కాబట్టి అది బెనిఫిషరీ చూసుకోవాలి [illegible] బ్యాంకు [illegible] ఎస్టేట్సులో కూడా ఈ క్లాజు ఉంది. నారాయణ స్వామిగారు ఈ సహకార సంఘాలద్వారా [illegible] తర సంఘాల ద్వారా [illegible] అభివృద్ధి చేయాలని చెప్పి చెప్పినారు. [illegible] ఒక లేచేస్తే ఈ పరిశ్రమఅభివృద్ధి [illegible] అగ్రికల్చర్ డిపార్టుమెంటు [illegible] మొత్తం ఫండ్సు ప్రభుత్వం ఇవ్వడ లేదు బ్యాంకులు ఇస్తున్నాయి [illegible] ఇస్తున్నాయి. రుణాలు ఇస్తున్నాయి. అందుకొరకు అగ్రికల్చరుకి ఇచ్చినట్లు దీనిలో కూడా ఇచ్చినట్లయితే బాగుంటుంది. నేను అక్కడక్కడ [illegible] లలో చెప్పాను. దానిలో 10 శాతము ఫిషరీస్ కి ఇచ్చినట్లయితే మంచిది అన్నాను [illegible] అయిపోయే లోపు అందరిని పిలిచి ఫిషరీసు ఆ ప్రాంతంలో డెవలప్ చేసే ఇంటరెస్టు ఉన్న వారిని అందరినీ పిలిచి, ఎక్స్ పర్ట్సుని, బ్యాంకుల వారిని ఉన్నతాధికారులను గ్రూపులవారిగా ఒక డిప్యూటీ డైరెక్టరు రీజియన్ లో వారినందరిని కూర్చోబెట్టి మన ముఖ్యమంత్రిగారితో ప్రారంభోత్సవము చేయించాలని అది ఏప్రిల్ 8 లోపల చేయించాలని ఆలోచిస్తున్నాము. ఇప్పుడు గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలు అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులకు ఎక్కడెక్కడ నీరు ఉందో నీరు లేకపోతే ఏ విధంగా నీరును మనం తీసుకువచ్చే అవకాశం ఉందో చెప్పే విధంగా ఆలోచించడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. నారాయణస్వామిగారు ఒక చక్కనిసలహా ఇచ్చారు తరువాత మల్లాది స్వామిగారు 50శాతం ఆయిల్ సబ్సిడీ అనేది పెద్ద వెసెల్సుకి మాత్రమే ఇస్తున్నారు అనిఅన్నారు.

అన్నారు. మొన్న నేను కినాక్ చేసిన సందర్భంగా చిన్న పడవల యజమానులు నా ప్రతినిధులను అవ్వడం జరిగింది. దానిపై మా డిపార్టుమెంటు వారితో చర్చించి వారికి 50 శాతం కాకుండా 100 శాతము సబ్సిడీ యివ్వాలని చెప్పి మేము గవర్నమెంటుకు ప్రతిపాదన చేయడం జరిగింది. భారత ప్రభుత్వము అది ఒప్పుకున్నట్లయితే అది [illegible] వుతుంది మల్లాది స్వామిగారు హార్బర్ పెంచాలని అన్నారు. అంత పెరగలేదని, మా ప్రభుత్వ పార్లమెంటు వారు దీనిపైన ఆలోచించి డీజిల్ పైన ఉన్న టాక్సు తగ్గించి ఈ కరప్రికొనే విషయంగా గవర్నమెంటు సేల్సు టాక్సు రేటు తక్కువ చేసి వారికి ఇచ్చేసి దీనిని తగ్గించేందుకొరకు కూడా ప్రయత్నం జరిగింది. అదే విధంగా ఫిషరీసు ఎస్టాబ్లిష్ మెంటుకి సుమారు వచ్చిన క్రింద [illegible] స్టాటు అయినటువంటి శాఖ ఈ రోజు దాదాపు ఏడు కోట్ల దాకా పెరిగింది కాబట్టి ఈ శాఖలో కొన్ని రిసెర్చి డెవలప్ మెంటు కొత్త పద్ధతిలో ఉన్నందువల్ల చేపల పెంపకం సముద్రతీరాలలో పెద్ద ఎత్తున ఒక విప్లవ లాగ దాదాపు 7 వేల హెక్టార్లలో ఈ చేపల పెంపకం బ్రాకిష్ వాటర్ ఫార్మింగ్ జరపాలని చెప్పి చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఈ సందర్భంలో మొదటి స్టేటుగా ఉంటుంది. ఉప్పునీటిలో చేపలు రొయ్యలు పెంపకం గురించి ఒక పెద్ద సదస్సు జరుగుతుంది. ఇండొనేషియా నుంచి ముగ్గురు ఎక్స్‌పర్ట్స్ వచ్చి ఈ మధ్య కాలంలో నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు వారు తిరిగి రావడం మొత్తం కోస్టులో ఈ బ్రాకిష్ వాటర్ ఫార్మింగు చేయాలి అది ఏవిధంగా చేయాలి అనేకాకుండా ఎం. ఎస్. సి., బి. ఎస్. సి. బయాలజీ చదువుకున్న వారికి ఈ శాఖ ఏవిధంగా ఉపయోగపడాలి, కేవలం ఉద్యోగాలే కాకుండా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రాము క్రింద ఈ చేప పెంపకం గాని రొయ్యల పెంపకంగాని నడుపుకునేందుకు పోవాలి అనే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది అని మనవి చేస్తున్నాను. ఇనకు ఈ ఇన్ లాండు ఫిషరీసుతో బాటు మెరైను ఫిషరీసు, బ్రాకిష్ వాటర్ ఫిషరీసు ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టినట్లయితే చిన్న తరహా వారికి ఇబ్బంది అవుతుంది అంటున్నారు. మేము పెద్ద పడవలు ఈ ఇన్ లాండు ఫిషరీసులో మాత్రము పెట్టడంలేదు. మెకనైజుడ బోట్లు డీప్ సీ ఫిషింగులో ఎంప్లాయి చేస్తున్నాము. దాదాపు 1/3వ వంతు ఈ మెకనైజుడు బోట్సు ద్వారా వచ్చే కాచ్ అంతా ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తుంది. గరుంత మల్లాది స్వామిగారు ఈ రెండు ఐస్ ప్లాంట్సు 5-30 p. m
తీసుకున్నారు అని చెప్పారు. అవి రెండూ కూడా డిపార్టుమెంటుకి అవసరము కాబట్టి అవి తీసుకోవడం జరిగింది మల్లాది స్వామిగారు చాలా యోగ్యులు. ఈ సంఘంతో వారికి చాలా సంబంధం వుంది. అందులో వారు బి. సి. ఫైనాన్సు కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉన్నారు వారు ఫిషరీస్ బోర్డులో మెంబరుగా కూడా ఉన్నారు. అక్కడ జరిగేవన్నీ వారు చూస్తున్నారు. వారు కూడా ఆమోదిస్తేనే ఇవి జరుగుతున్నాయి. ఎక్కడైనా లోపాలుంటే సవరించడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. కొల్లేరు డెవలప్ మెంట్ విషయం చెప్పారు. కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల మధ్య ఉన్న

ఈ కొల్లేరులో పెద్ద ఎత్తున చేపల పెంపకానికి అవకాశం ఉంది. కాంటూరు ప్లస్ 3 ప్లస్ 5 కాంటూరుల మధ్య హార్నెస్ చేస్తే అక్కడ చేపల పెంపకం అభివృద్ధికి బాగా అవకాశాలు ఉన్నాయి. బ్యాంకులు కూడా లోన్సు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయి. కొల్లేరులోని అవకాశాలనన్నిటినీ పూర్తిగా వినియోగించుకుంటే 30, 50 కోట్ల రూపాయల చేపలు లభ్యమయ్యే అవకాశం ఉంది. పూల సుబ్బయ్యగారు బ్రాకిష్ వాటర్ ఫిష్ ఫార్మింగ్ గురించి చెప్పారు. దానిని ప్రయివేటు సెక్టారులో కంటే పబ్లిక్ సెక్టారులో పెట్టాలని అన్నారు. ఎవ్వరికైనా 10 ఎకరాల కంటే ఎక్కువ కాకుండా ఇస్తున్నాము. నిన్న మొన్నటి వరకు ఇండోనేషియావారు వచ్చి చెప్పే వరకు మనకు దాని గురించి తెలియదు. అక్కడ 5 లక్షల హెక్టార్లలో బ్రాకిష్ వాటర్ ఉందంటే ఆశ్చర్యం వేసింది. ఇక్కడ కూడా మనకు ఉప్పునీటి కయ్యలు ఉన్నాయి. అవి ఉన్న 17 వేల హెక్టార్ల ద్వారా ఎంత సంపద వస్తుందని చూసినప్పుడు-పెద్దసంపదే వస్తుందనేది తెలుస్తున్నది. ఇంకా వేరే ఎక్స్‌పర్ట్స్ ఉంటే మాపించి, బ్రాకిష్ వాటర్‌లో ఇంకా ఎక్కువమంది యువకులు పాల్గొని, వారికి ఉపయోగపడేటట్లు చేయవచ్చును. సబ్సిడీ ఇదివరకు పెట్టాము. సబ్సిడీ క్రింద ఇన్‌లాండ్ ఫిషింగ్ చాలా విజృంభించడం జరిగింది ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చాలా అభివృద్ధి చెందింది. దానిని ఏ విధంగా అయినా సమకూర్చడానికి బడ్జెటులో ప్రయత్నిస్తాము. వెంకటరామయ్యగారు, రామరావుగారు, శోభనాద్రీశ్వరరావుగారు మొదలైన సభ్యులు చెప్పిన సలహాలు దృష్టిలో పెట్టుకొని చేస్తాను. బోట్స్- విశాఖపట్టణమునకు 150, కాకినాడకు 150, నిజాంపట్నమునకు 60 ఇచ్చాం. ఇది వరల్డు బ్యాంకు ఇచ్చిన రుణం ద్వారా చేశాము. అక్కడ బోట్స్ ల్యాండ్ అయ్యే వసతి ఉంటేనే ఇస్తాము. అక్కడ హార్బరు నిర్మాణం అయ్యేలోగా బోట్స్ ఇవ్వడం జరిగింది. విశాఖపట్టణం ఫిషింగ్ హార్బరు విషయం చెప్పారు. దాని సెకండ్ స్టేజి కూడా ఇప్పుడు తీసుకోవడం జరిగింది. శ్రీకాకుళంలో భావనీపాడు ఫిషింగ్ సెంటర్‌కు కేంద్రసహాయంతో రు 1,50,000ల పథకం ప్లానులో పెట్టడం జరిగింది. అది అనేకమంది మత్స్యకారశ్రామికులకు ఉపయోగపడుతుంది. నైలాన్ యారన్‌ను ఎన్. ఎఫ్. డి. ఎ., ఐ ఆర్. డి. పి. ద్వారా సరఫరా చేయడం జరిగింది. కొందరు ఒకవైపు ట్రాలీలు ఉండకూడదు అంటున్నారు. కొందరు ట్రాలీలు పెంచాలని అంటున్నారు. కొత్తగా రెండు ట్రాలీలను ప్రభుత్వపరంగా ఎ. పి. ఫిషరీస్ కార్పొరేషన్ తీసుకొంది. ఫిషరీస్ ట్రైనింగ్ సంస్థలు తగినంతలేవు అన్నారు. అవి ఇప్పుడు హార్బరుతో జతపరచి ఉన్నాయి. కాకినాడ, మచిలీపట్నంలలో ఇప్పుడు ఉన్నాయి. శిక్షణ పొందుతున్న వారికి రు. 75 స్టయిపెండ్ ఇస్తున్నారు. కేంద్రప్రభుత్వం సిఫ్‌నెట్ అనే స్కీము మంజూరు చేయడం జరిగింది. అది త్వరలో వస్తుంది. శోధనాశాలలు-పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలో ఒక ట్రైనింగ్ సెంటర్ పెట్టటం జరిగింది. గౌరవ సభ్యులను కోరేది ఏమంటే-అసంబ్లీ అయిపోయేలోగా ఏప్రియాంలో ఏవిధంగా డెవలప్ చేసే అవకాశం ఉంది? మీరు సలహాలు ఇస్తే, అందుకు అవసరమైన

చర్యలు నేను తీసుకుంటాను. సభ్యులు అందరిని ఆవిధంగా సలహాలు ఇవ్వాలని కోరుతూ, మీరు ఇచ్చిన కట్ మోషన్సును విత్ డ్రా చేసుకుని, ఈ బడ్జెటును ఏకగ్రీవంగా పాస్ చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— మంత్రిగారు కొల్లేరు ప్రాంతంలో 30, 40 కోట్లు వరకు ఖర్చు పెట్టగలము. ఆ ప్రాంతాన్ని డెవలప్ చేయగలము అని అన్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. డెవలప్ మెంట్ చేయడానికి ముందు ఎంత డెవలప్ మెంట్ చేయదలచుకున్నారో దానికి అవసరమైన ట్రాన్సుపోర్టు సౌకర్యాలు ఏమీ లేవు. విశాఖపట్టణంలో పల్లెకారులకు ఇళ్లు కడుతున్నారు. రోడ్లు వేస్తున్నారు. వారికి కావలసిన అన్ని వసతులు ఏర్పస్తున్నారని విన్నాము. మా ప్రాంతంలో కొన్ని లక్షలమంది పల్లెకారులు ఉన్నారు. వారికి కూడా ఇలాంటి వసతులు అన్నీ కలుగజేస్తారా ? కోల్డు స్టోరేజి ప్లాంటు ఒకటి మాకు కూడా ఏమన్నా ఇస్తారా ?

శ్రీ వడ్డె రంగారావు.—మచిలీపట్నం అనే పేరు సార్థకం కావడం లేదు. దానికి ఈ బడ్జెటులో ఏమీ ఇవ్వలేదు అక్కడ చేపల రేవు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. నారాయణస్వామి:— శ్రీకాకుళం జిల్లా భవానీపాడు ఫిషింగ్ సెంటర్ ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రు 6 లక్షలతో తీసుకున్నారని అనుకొంటున్నాము కానీ మంత్రిగారు చదువుతూ రు. 1 లక్ష 50 వేలు అన్నారు దానితో నాకు భయం వేస్తున్నది. దానికి మంజూరు అయింది రు 1 లక్షా 50 వేలా లేక రు. 6 లక్షాలా తెలపాలి.

శ్రీమతి జి. ధనసూర్యావతి.— ఇప్పుడే అందిన వార్తా-నాచుకుంట ఎదుమూరుమండి మొదలైన సముద్రతీర ప్రాంత గ్రామాలలో పడవలు కొట్టుకు పోయాయని, మంత్రిగారికి చెప్పమనీ నాకు దరఖాస్తు ఇచ్చారు. వారు పడవలు లేక చాల ఇబ్బంది పడుతున్నారు. వారికి పడవలు ఇప్పించమని కోరుతున్నాను

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :— భీమునిపట్నంలో ఫిషింగ్ హార్బరు పెట్టే ఆలోచన ఉందా ? విశాఖపట్టణంలో ఎక్కువగా ఉంది. అది మంచి రేవు అనే అభిప్రాయం ఉంది.

శ్రీ ఫ్రా లసుబ్బయ్య: —ఈ మెరైన్ ఫిషింగ్‌లో ఏరియా ఆఫ్ ఆపరేషన్ 5 మైళ్లు లోపల బోట్సు తోటి ఫిషర్ మెన్ పట్టుకోవచ్చునని నిర్ధారణ చేశారా, లేదా? చేయకపోతే ప్రైవేటు వారు పెద్ద పెట్టుబడితో పెద్ద పెద్ద బోట్సుతో తోటి 10 మైళ్లు డీప్ ఫిషింగ్ కాకుండా 5 మైళ్లు లోపలే ఫిషింగ్ చేయడం వల్ల జాలర్లను దోపిడి చేస్తున్నారు. కాబట్టి తప్పనిసరిగా ఈ విధంగా మెరైన్ ఫిషింగ్‌లో ఏరియా ఆఫ్ ఆపరేషన్ నిర్ధారణ చేస్తారా, చేసి జాలర్లను రక్షిస్తారా? 5-40 p.m.

శ్రీ యం.ఓంకార్ :—జాలర్లు తమకు ఇష్టం వచ్చినటువంటి ఇంజనును సెలక్టు చేసుకొనే స్వేచ్ఛ ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషం. ఒక్కొక్క ఇంజనుకి

15 నుంచి 20 శాతం దాకా కమీషను ఉంటుంది. ఆ కమీషను ఆ ఖరీదు చేసి పెట్టినటువంటి జాలరికి పోయేటటువంటి ఏర్పాటు చేస్తారా?

శ్రీ గోకా రామస్వామి:— కొల్లేరు ప్రాంతము గురించి అడిగారు. ఒకటి తరువాత ఒకటి అన్నీ జరుగుతాయి. ఒక చీర కొనాలి అంటే ఈ అంచు కావాలి, ఈ నెరవు కావాలి. ఈ ధర కావాలి అంటే కుదరదు. మనకు ఉన్న ఈ బడ్జెటులోనే చేర్చడం జరిగింది. మరి స్నేహితులు రాజుగారు చెప్పినట్లు వారి కొల్లేరు ఏరియాలో పిషరీస్ పెద్ద స్కోప్ ఉంది. కాబట్టి కొల్లేరు ఏరియాను డెవలప్ చేయాలని ప్రభుత్వానికి కూడా ఉంది. వారు కోరిన ప్రకారం గా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఇవన్నీ చేయించేందుకు ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను. మచిలీపట్నంలో ప్రీ ఇన్వెస్టిమెంట్ వారితో సర్వే చేయించాలని మేము నిర్ణయం తీసుకోవాలని ఉన్నది. అది కూడా త్వరితంగా సర్వే చేయించి అక్కడ ఏ విధంగానైనా ఒక ఫిషింగ్ హార్బరు వచ్చేందుకు ప్రయత్నం చేయాలని ప్రభుత్వం కూడా ఆలోచిస్తోంది. భవనిపాడు ఫిషింగ్ హార్బరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వరకే ఇది ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుగా ఉంటుంది. ఇప్పుడు రు.1.50 కోట్లతో ఫిషింగ్ హార్బరు నిర్మాణం గురించి గౌరవసభ్యులు నారాయణస్వామిగారికి చెప్పారు దాని తరువాత నాగాయలంకలో బోట్స్ పోయాయని ధనసూర్యావతి గారు చెప్పారు. అటువంటిది ఏమైనా ఉంటే వారు నాకు రిప్రెజెంటేషను ఇస్తే దాని గురించి ఆలోచిస్తాము. భీమునిపట్నంలో, శ్రీకాకుళం జిల్లాలో ఒక ప్రాజెక్టు వచ్చింది తూర్పు గోదావరిజిల్లాలో వచ్చింది. పశ్చిమగోదావరిలో అవకాశం ఉంది కృష్ణా జిల్లాలో మచిలీపట్నంలో అవకాశం ఉంది. గుంటూరులో నిజాంపట్నం ప్రాజెక్టు వచ్చింది. నెల్లూరులో కృష్ణాపట్నం ప్రాజెక్టు, దీనికి సర్వే జరిగింది. కాబట్టి త్వరలో బ్రిటీష్ ఎయిడ్‌తో మినిస్ట్రీ ఆఫ్ ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ ద్వారా ఒక ప్రాజెక్టు వర్కవుట్ అవుతుంది. కోస్టల్ లైనులో ప్రతి జిల్లాలో ఒక ఫిషింగ్ హార్బర్ ఉంటే దీనివల్ల ఫలితాలు బాగా వస్తాయనే విశ్వాసముతో ముందుకు పోతున్నామని చెప్పి, ఇవి అన్నీ ఆలోచిస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— స్పెసిఫిక్‌గా వితిన్ సర్టెన్ వరకు మామూలుగా పడవలలో పట్టుకునే వారు చేపలు పట్టుకోవచ్చునని, మెకనైజుడు బోట్స్ తోటి లోపలికి కొంత దూరం వెళ్ళి పట్టుకోవచ్చునని ఇది దాటి వారు డీప్ ఫిషింగ్ చేసుకోవచ్చునని ఉంది ఇది స్ట్రిక్టుగా యింప్లిమెంట్ చేయకపోతే మత్స్య పారిశ్రామికులు, పల్లెకారులు దెబ్బతిని పోతారు. కనుక కాస్త క్లారిఫై చేయాలి.

శ్రీ గోకా రామస్వామి :—అలాంటిది యేదయినా వుంటే తప్పకుండా చేస్తాము. అయితే జోన్సు ఫిక్స్ అయి ఉన్నాయి. వాటిని యింప్లిమెంటు చేసేందుకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. బాపిరాజు :—కోల్డు స్టోరేజ్ ప్లాంటు అవసరమని చెప్పాను. అది అడిగితే చీరలు, రవికల గురించి చెప్తున్నారు 30 కోట్ల రూపాయలు విలువ

గల చేపలు వస్తాయి. వాటిని ఎక్కడ పెట్టాలి, ఎలా చేయాలి. కోల్డు స్టోరేజ్ ప్లాంటు అవసరం. అది ఉందా లేదా ?

శ్రీ గోకా రామస్వామి :— చూస్తాము.

శ్రీ యస్. భాస్కరరావు :—అధ్యక్షా, వ్యవసాయ డిమాండుకు సంబంధించి 16 మంది గౌరవ సభ్యులు మాట్లాడి మంచి సలహాలు ఇవ్వడం జరిగింది. ఎక్కువ మంది సభ్యులు, దాదాపు ఎవరో ఇద్దరు ముగ్గురు తప్ప మిగిలిన సభ్యులు అంతా కూడా వ్యవసాయ శాఖ బాగానే పనిచేస్తూ ఉందని అయితే చాలా ఇంప్రూవ్ మెంట్సు కనపడ్డాయని, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ఇంకా కొన్ని అవకాశాలు అందేటట్లుగా డిపార్టుమెంటును ఉపయోగించవలసిందిగా సలహాలు ఇవ్వడం జరిగింది. నా మటుకు నాకు తెలిసినంతవరకు, నాకు ఇన్ఫర్‌మేషన్ ఉన్నంతవరకు మన ఆంధ్రప్రదేశ్‌లో టోటల్ లాండ్ 3 27 కోట్లు ఉంది. రెయిన్ ఫెడ్ గాని ఇరిగేషన్ క్రింద గాని మనము వ్యవసాయం క్రింద సాగుచేసుకొనేది 1.[illegible]5 కోట్లు నెట్ కల్టివేషన్‌కి ఉంది. అయితే 31 శాతం ఆంధ్రదేశములో ఉన్నటువంటి భూమిలో సాగవుతూ ఉంది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో మనకు 70 లక్షల టన్నుల ధాన్యం వచ్చింది. ఇప్పటి ప్రాథమిక అంచనాల ప్రకారంగా దగ్గర దగ్గర 30 లక్షల టన్నుల దాకా రబీలో ఉంటుందని ఆఫీసర్సు అంచనా వేస్తూ ఉన్నారు. అలాంటి స్థితిలో మనము ఉన్నాము. కనుక మనకు ధాన్యము పండించలేని మనము ఏదో క్రిందికి పోతున్నాము, కడమ రాష్ట్రములు ముందుకు పోతున్నాయి అని అనే దానిలో యధార్థము లేదని మనవి చేస్తున్నాను. మనకు నైరుతి ఋతుపవనాలు ఈ సంవత్సరములో సకాలములో వచ్చాయి. జూన్, జూలై నెలలో వస్తాయి బాగానే వున్నాయి అనుకున్నాము జూలై ఆగష్టులో ఏ వర్షాలనైతే మనము ఆశాభావముతో చూశామో అవి కాస్తా ఆగిపోయాయి. తత్కారణంగా అటు రాయలసీమలో గాని, ఇటు తెలంగాణా ప్రాంతములో గాని వర్షాభావం వల్ల రైతాంగానికి కొంత ఇబ్బంది కలిగింది. బావులలో నీరు లేకపోవడం, చెరువులు నిండకపోవడం కారణంగా రైతు ఏదయితే ఆశించాడో మరి దానిని సాధించలేకపోయాడని మనవి చేస్తున్నాను. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదికి వరదలు వచ్చి రైతులు చాలా నష్టపోయారు, ఆ ప్రాంతంలో అప్పటికప్పుడు మన ప్రభుత్వం ఒక రు. 50 లక్షలు వారు సేద్యం చేస్కోడానికి గాని ఇసుక మేటలు తీసుకోడానికి గాని లేక ఇంకొక కార్యక్రమానికి గాని ఆ విధంగా మన ప్రభుత్వం రైతాంగానికి సహాయపడిందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఒక కోటి రూపాయలు స్వల్పకాలిక ఋణాల క్రింద మంజూరు చేసి పంపిణీ చేశారు. అదే విధంగా ఖరీఫ్, రబీ ఉత్పత్తి కార్యక్రమం, అధిక దిగుబడి కార్యక్రమం, విత్తనాల మార్పిడి, కనీస దిగుబడి హామీ కార్యక్రమం, విత్తనాల ధృవీకరణ సంస్థ కార్యక్రమం గాని ప్రతి ఒక దానిని కూడా ప్రభుత్వం తూచా తప్పకుండా ఎంతో చిత్తశుద్ధితో ముందుకు తీసుకోవాలని చెప్పి చేస్తుంది. అంతేకాకుండా పప్పు ధాన్యాల అభివృద్ధి తీసుకోవాలని, ఇడిబుల్ ఆయిల్స్ కోసం ఆయిల్ సీడ్సు చాలా తక్కువగా ఉన్నాయని మన ప్రియతమ

నాయకురాలు ప్రధాన మంత్రి లెటర్ వ్రాయడం ఒక 4 లక్షల హెక్టార్లలో వేసే రబీ కాలములో వేయడానికి కొంత ప్రయత్నము చేస్తే ఈ సీజనులో వర్షాభావంవల్ల వెనుకబడవలసి వచ్చింది. ఏది ఏమైనప్పటికి కొంత గ్రౌండ్ నట్ లో వెనుకపడ్డాము తప్ప కడమ క్రాప్స్‌లో ఏ విధంగానూ వెనుకపడలేదు. శక్యరక్షణ వ్యవహారములో 80 కోట్ల దాకా పెస్టిసైడ్సు నిరుడు మన రైతాంగము ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం దగ్గర దగ్గర రు.1 పెస్టిసైడ్సు బఫర్ స్టాక్సు తెచ్చాము. కనుక రైతాంగానికి ఏ విధంగానూ ఇబ్బంది కలగదు. ఇటు ఫెర్టిలైజర్స్ అటు పెస్టిసైడ్స్ రైతాంగానికి లేవు అనుకోడానికి వీలు లేకుండా వారికి సప్లయి చేయడానికి గిడ్డంగులలో ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఎలాంటి భయాందోళనలు పడనక్కరలేదు. ఏ విధంగానైనా రైతాంగానికి అందించాలని ప్రభుత్వం తహ తహ లాడుతూ ఉంది. మిత్రులు కొంతమంది హార్టికల్చర్ గురించి చెప్పారు చెరకు ధర గురించి అడిగారు. చెరకు ధర రు. 185 పెట్టినాము. ఏరియా ఆఫ్ అగ్రికల్చర్‌లో చెరకు క్రింద వేసే దానిని గిట్టుబాటు ధర లేదని తగ్గించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రు 200 చేయమని కేంద్రాన్ని అడిగింది. మేము ఆర్డర్సు కోసం ఎదురు చూస్తున్నాము. ప్రభుత్వం రైతాంగానికి ఏ విధంగా సేవ చేయాలని చెప్పి ఎదురు చూస్తున్నది రైతును కించపరచాలని గాని రైతులకు చేయకూడదని కాని అపోజిషన్ వారు చెప్పినట్టు ఎక్కడా అలాంటిది కనపడడం లేదు. హార్టికల్చర్ డిపార్టుమెంటుకు వేరే డైరక్టరేట్ పెట్టాలని కూడా ప్రయత్నం చేస్తున్నాము. కేష్యూనట్ విషయములో ప్రపంచ బ్యాంకు ఎయిడ్ తీసుకొని 8 వేల హెక్టారులో పండించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఉంది. కొంతవరకు సాధించాము, ఇంకా ముందుకు పోవడానికి ఉన్న అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. సీడ్ సబ్సిడీ లేదని కొంతమంది సభ్యులు చెప్పారు. సీడ్ సబ్సిడీకి రు 99. 8 లక్షలు ఇస్తున్నాము. అదే విధంగా పెస్టిసైడ్సుకు రు. 1. 85 కోట్లు ఇస్తున్నాము. రకరకాల సబ్సిడీలు అటు సెంటర్ నుంచి కాని ఇటు రాష్ట్రం నుంచి కాని— రెండింటిని కలపి రకరకాల ప్రోగ్రామ్స్ కొరకు సబ్సిడీలు అందిస్తున్నాము అని మనవి చేస్తున్నాము. ఈ రకరకాల కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని చాలా మంది అభినందించారు. వారికి నేను ధన్యవాదాలు చెబుతూ ఉన్నాను. అయితే కొన్ని సామాన్యుడికి అందడం లేదని ఓంకార్ గారు చెప్పారు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ఇవి చేస్తున్నామని మనవి చేస్తున్నాను. గిట్టుబాటు ధర లేదని అడుగుతున్నారు. గిట్టుబాటు ధర క్రింద ఈ మధ్య సి.హెచ్ రాజేశ్వరరావుగారు ఒక నాన్ అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేశారు. చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. నేను ఒకటే తెలియజేసుకుంటు న్నాను. ఈ గిట్టుబాటు ధర చాలడం లేదని ఇది మంచిది కాదని, ఇంకా పెంచాలని కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వ్రాశాము. పట్టి ఉంది కావాలంటే చదువుతాను, ప్రత్తి చెరకు, ధాన్యం, పప్పుధాన్యాలు

ఆయిల్ సీడ్సు—ప్రతి ఒక్కదానికి మన రాష్ట్రం నుంచి ఎక్కువ రికమండేషన్సు వెళ్ళాయి. కేంద్రములో వీటిని వారు రకరకాలుగా నిర్ణయం చేస్తున్నారు దానిని మార్చాలని చెప్పి మరల రిప్రెజెంటు వేయడం జరిగింది. ప్రభుత్వం ఈ గిట్టుబాటుధర విషయములో ప్రయత్నం చేస్తోందని మనవి చేస్తున్నాను మల్యాల గ్రామంలో భూస్వాముల సహకార సంఘం అన్నారు ఓంకార్ గారు. 5-30pm వారు 329 రూల్ క్రింద ఆ విషయం తెచ్చినప్పుడు దానిగురించి పూర్తిగా వివరించడం జరిగింది. మళ్ళీ అవసరం అయితే ఆ ఫైల్ తీసి చదువుతాను నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం అక్కడ ఏమి జరిగిందంటే కో-ఆపరేటివ్ బేసిస్ మీదో దేని మీదో ఒక సొసైటీ పెట్టుకోవడం, దానిలో ఈ పొలం చేర్చడం, అందులో మెంబర్స్ కావడం జరిగింది. అందులో వైస్-ఛాన్సలర్ గా వున్న అతను కూడా మెంబర్ అయ్యారు, దానిని ఏదో మేనేజ్ చేస్తున్నాడు. ఇంకో 40 ఎకరాలు ఉంటే దానిని కూడా హార్టికల్చర్ డిపార్టుమెంట్ వాళ్ళకు అప్పగించి తద్వారా ఏదో లాభం పొందాలని చూస్తున్నాడు అని చెప్పారు ఇవి పర్సనల్ వ్యవహారాలు. అది ఎందుకు జరిగిందో ఏమిటో అని విచారణ చేయడానికి నేను అడిగాను డిపార్టుమెంట్ వారిని ఆ ఫైలు కూడా తెప్పించమని చెప్పాను. ఎందుకంటే ఇటువంటి అనుమానాలకు ఆస్కారం ఇవ్వకూడదనే ప్రభుత్వం లక్ష్యమని మీకు మనవిచేస్తున్నా. ఉన్నత పదవిలోనూ వైస్-ఛాన్సలర్ పై ఈ విధంగా ఆపాదించబడినప్పుడు ఏమి జరిగింది ఎందుకు జరిగింది అని తెలుసుకోవడం ప్రభుత్వం లక్ష్యం గనుక ప్రభుత్వం నుంచి మేము తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. దాని గురించి కమిటీని వేయాలనీ లేక ఇంకో రకంగా ఆలోచన చేయాలని ఓంకార్ గారు అన్నారు, దానిని విరమించుకోవలసిం-దిగా వారిని కోరుతున్నాను. ఇకపోతే బి. నారాయణస్వామిగారు మాట్లాడుతు సబ్సిడి ఇవ్వడం లేదని అన్నారు. దాని గురించి ఇప్పుడే చెప్పాను. సబ్సిడి ఇచ్చినాము. అయితే ఎక్సైజ్ డ్యూటీ వేస్తున్నారు అన్నారు. ఇది సెంట్రల్ సబ్జెక్ట్. ఈ మాన్యుఫ్యాక్చరింగ్ డ్యూటీలలోనే ఇదంత ఇన్క్లూడ్ అయివుంటుంది కనుక దానికి మనం చేయకలిగింది ఏమిలేదని మనవిచేస్తున్నాను. కేంద్రంనుంచి మనకు ఏదైన రావలసిందే తప్ప మనం చేయకలిగింది ఏమిలేదు. ఇకపోతే పెస్టిసైడ్స్, విత్తనాలు, ఎరువులు మొదలైనవన్ని కూడా మే నెలలోనే అందించ అని అవసరమైతే ఏప్రిల్ నెలలోనే అందించాలని గౌరవ సభ్యులు సెలవిచ్చారు. తప్పకుండా ఎక్కడ ఏ ప్రాంతంలో వర్షం ముందుగా వస్తుందో వర్షం వచ్చే ముందుగానే అక్కడి గోదాములకు పంపించి అందరికి అందేటట్లు ప్రయత్నం చేస్తున్నాము, ప్రభుత్వం నుంచి ఇదివరకే ఆర్డరులు వెళ్లాయని మనవిచేస్తున్నాను. ఇక సపోర్టు ప్రైజ్ గురించి నారాయణస్వామిగారు, ఇతర గౌరవ సభ్యులు చెప్పారు. నేను ఇప్పుడే మనవిచేసాను, మనం అడిగేదానిలో ఏమీ లోపం లేదు, మనం అడుగుతూనే ఉన్నాం, కాని కేంద్రంనుంచి ఫిక్సేషన్ రేట్ మాత్రం కార్డిగా వస్తున్నది. దానిని ఏ విధంగా మనం మార్చుకోవాలని తెలుసుకొంటూ దానికోసం ప్రయత్నం చేసి వారు చెప్పిన సలహాలను కూడా మనసులో పెట్టుకొని

దానిని ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇకపోతే బ్లాకులో ఉన్న ఆఫీసర్లు గ్రామాలకు వెళ్లడం లేదని గోవర్ధన్‌రెడ్డిగారు చెప్పారు. ఒక చిన్న విషయం. ఈ బ్లాకులోని ఆఫీసర్లు ప్రతి గ్రామానికి వెళ్లడానికి వీలులేదని చెప్పిన దానిలో కొంత యధార్థం వుంది. ఊరికేనే ఆఫీసర్లు వెళ్లి వచ్చినారు, ప్రతి గ్రామంలోనూ లెక్కలు కట్టినారు, అంతా చూచి వచ్చేవారు అని నేను చెప్పను. ఎందుకంటే వాళ్లా ఏరియా ఆఫ్ ఆపరేషన్ 2000 హోల్డింగ్స్. 2000 హోల్డింగ్స్ అంటే ఒక్కొక్క విలేజి డెవలప్‌మెంట్ ఆఫీసర్ చాలా ఇబ్బంది పడుతున్నాడు. ఆయనకు సైకిల్ కూడా మనం ఇవ్వ లేదు. ఒక్కొక్క వి. డి ఓ కు ఆ విధంగా 2000 హోల్డింగ్స్ పెడితే ఆయన చాలా యిబ్బంది పడిపోతున్నాడు అని చెప్పి ఈ మధ్యనే ప్రభుత్వం దానిని 800 హోల్డింగ్స్ కుతగ్గించడానికి నిర్ణయం చేయడంజరిగి దని మనవిచేస్తున్నాను. ఈ విధంగా కొంత పరిధిని తగ్గిస్తే అతను తిరగడానికి అవకాశం వుంటుందని ఈ విధంగా ఏర్పాటు చేశాం. అంతేకాకుండా వరల్డు బ్యాంక్ నుంచి 1 పర్సెంట్ ఎంతో ఎయిడ్ ఇస్తుంటారు. ఆ ఎయిడ్ క్రింద కొంత తీసుకొని అతనికి సైకిలు కొనివ్వడానికి, అలాగే ఎ. ఎ. ఓ. లకు మోటారుసైకిళ్ళు కొనుక్కోవడానికి ఏర్పాటు చేస్తే తిరిగి వారు తీర్చుకుంటారు. ప్రభుత్వం ప్రయత్నం చేసి ఆ ఏర్పాటు చేస్తే అసిస్టెంట్ ఎగ్రికల్చరల్ ఆఫీసర్లు మరియు వి. డి. ఓ. లు ప్రతి గ్రామానికి వెళ్లే వీలు వుంటుంది కాబట్టి ఆ ప్రయత్నం ప్రభుత్వం చేస్తువుంది. ఇకపోతే గౌరవ సభ్యులు పిన్నమనేని కోటేశ్వరరావుగారు మాట్లాడుతూ గుడ్లవల్లెరులో బి. యస్‌సి అగ్రికల్చరల్ కాలేజి పెట్టాలని కోరడం జరిగింది. ఈ అగ్రికల్చరల్ కాలేజిలు 1965లో మనకు యూనివర్సిటీ వచ్చినపుడు ఏ విధంగా 3 వుండినవో ఇప్పుడు కూడా అన్నే ఉన్నాయి. కొత్త కాలేజిలు రాలేదు. ఇతర డిగ్రి కాలేజిలు, ఇంజనీరింగ్ కాలేజిలు, మెడికల్ కాలేజీలు పెరిగినట్లుగా ఈ అగ్రి-కల్చరల్ కాలేజిలు పెరగలేదు. కాబట్టి వీటిని కూడా పెంచాలని రైతాంగం కోరడంలో తప్పులేదు. మాకు బి. యస్. సి. అగ్రికల్చర్ చదువుకున్నవారు ఎక్కువమంది కావాలి, అప్పుడు ఎంతమంది వుండేవారో ఇప్పుడుకూడా అంతే మంది అగ్రికల్చర్ బి. ఎస్‌సి. చదివినవారు ఉన్నారు అని చెపుతున్నారు. నేను ఆఫీసర్ను అడిగి తెలుసుకోగా ఇదివరకు చదువుకొన్నవాళ్లకే కొంతమందికి ఉద్యోగాలు లేవు అని తెలిసింది. అయిన ఈ విషయం గురించి కూలంకషంగా చర్చించి కేంద్రం వారితో కూడా మాట్లాడి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా దానినికూడా ఇవ్వడానికి ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయదని మనవి చేస్తున్నాను. ఇకపోతే హైదరాబాదు నగరంలో అగ్రికల్చర్‌ను ప్రొహిబిట్ చేస్తారా ఒక ఆర్డినెన్సును తీసుకురమ్మని ఓవైసీగారు అన్నారు. హైదరాబాదులో వ్యవసాయం చేయకుండా ఇదివరకే మునిసిపాలిటి వాళ్లు తగు చర్యలు తీసుకొన్నారని తెలుసుకొన్నా. దానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆ విధమైన చర్యలు తీసుకోవలసిందని ఆ శాఖకు సంబంధించిన మంత్రిణిగారిని కూడా కోరడానికి నేను వెనుకాడనని, మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు రత్తయ్యగారు గిట్టుబాటుధరల గురించి మాట్లాడుతూ చెప్పారు.

అవసరమైతే పొగాకు, చెరకు, పత్తి మొదలైన పంటలగురించి సెమినార్‌ను ఏర్పాటు చేసి రైతు సమస్యలను గురించి చర్చించాలన్నారు. నా మనవి చేసేది ఏమిటంటే అందరము కూడా వైతాంగంనుంచి వచ్చినవారమే. ఏదో ఒక విధంగా రైతులతో సంబంధం ఉన్నవారమే అందువల్ల ఏవైనా అవస్థలు ఉంటే తప్పకుండా ఒక సెమినార్‌ను ఏర్పాటు చేసుకొని మనమంతా కూర్చొని చర్చించడానికి ప్రభుత్వ పక్షం నుంచి ఎలా టి ఆటంకం ఉండదని ప్రభుత్వంనుంచి వుండవలసిన సహకారం, సానుభూతి వుంటుందని మనవి చేస్తున్నాను అయితే పొగాకు, ప్రత్తి, చెరకు పంట గురించి మాట్లాడుతూ వారు కొన్ని సూచనలు చేసారు. అదే విధంగా పూల సుబ్బయ్యగారు మాట్లాడుతూ వాటిని ఎస్.టి.సి. కొనాలని, అగ్రో-ఇండస్ట్రీని ఎనంం డెవలప్ చేయాలని, ఇప్పుడు ఉన్నది చాలడం లేదు, ఇంకో కోటి రూపాయలైనా కావాలని చెప్పారు. ఎస్.టి.సి.-కొనడం లేదని. కాదు, ఎస్ టి సి రైసును కొని ఎక్స్‌పోర్ట్ చేస్తున్నది. పరిమితంగా ఇప్పటికే బిజినెస్ చేస్తూ వున్నది. ప్రభుత్వ పక్షంనుంచి అన్ని బిజినెస్‌లు తీసుకోవడం మంచిదే, అయితే మనకు అలాంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నదా అనేది ఆలోచించాలి మనకు అందునా కావలసి సాధనసంపత్తుల విషయంకూడా ఆలోచించడానికి కొంత వ్యవధి కావాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పక్షంనుంచి దానికి ఏవిధంగా కార్యక్రమం చేయాలో ఆ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. నేను ఇదివరకే మనవి చేసాను; ఈ పొగాకు రైతులను నెంచరిస్ టుగెదర్ ఏ విధంగా మధ్యదళారులు పాడుచేసి, తింటూ ఉన్నారని విషయంతో నేను, ప్రభుత్వం కూడా ఏకీభవిస్తున్నదని మనవి చేస్తున్నాను. అవసరమైతే ఎనమే టబాకో బోర్డుగాని, కాటన్ బోర్డుగాని పెట్టుకొనడానికి ఏమాత్రం సంశయించమని ఈ మధ్యనే మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసారన్న విషయం మీద్వారా గౌరవ సభ్యులు ఓంకార్ గారికి గుర్తుచేస్తున్నాను రైతులకు రక్షణ కల్పించాలన్న కోరిక ఉ దబట్టె వారు చెప్పినట్లు రైతులకు ఎన్ని రాయితీలు కావాలంటే అన్ని రాయితీలు ముఖ్యమంత్రిగారు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను ఎకపోతే టుబాకో బోర్డు రూల్సు ఒక విధంగా పరిమితమై ఉన్నాయి. నేను ఈ మధ్య కేంద్ర మంత్రిగారి వద్దకు వెళ్లినప్పుడు ఇది ఆ రకంగా కాదు, ఫాం గ్రేడింగ్‌గా కాదు పబ్లిక్ ఆక్షన్ ప్లాట్‌ఫామ్స్ పెట్టించాలి అన్నాను అంతేకాక కేంద్రంక్రింద ఉన్న ఈ బోర్డులో రైతాంగం ప్రతినిధులు కూడా అందులో పెట్టుకోమ్మని చెప్పడం జరిగింది. అందులో ఒక్క బిజినెస్‌వాళ్ళనే పెట్టుకొంటే నోరూ, వాయి లేని రైతులు ఏమైపోతారు, వారిగురించి ఎవరు మాట్లాడుతారు అని చెప్పడం జరిగింది. అంతేకాదు కేంద్రంవారు పెట్టిన టొబాకో బోర్డు ఒక సెంట్రల్ ఏజెన్సీగా ఉండి వీళ్ళ తరఫున పొగాకును ఇతర దేశాలకు ఎగుమతి చేసి ఏదైతే ధనం సంపాదించడం జరుగుతున్నదో ఆ ధనాన్ని రైతులకు కూడా అందజేయాలని కోరడం జరిగింది. ఆ విధంగా ఆయన ఒప్పుకొన్నాడని కూడా నేను మనవిచేస్తున్నాను పొగాకు బోర్డును రి-కానిస్టిట్యూట్ చేసి రైతాంగానికి ఈ బోర్డు ఎంతవరకు ఉపయోగపడడానికి ఎలా చేయాలో అందుకు ఆయన తన సహకారాన్ని కూడా అందిస్తానని అన్నాడని కూడా నేను మనవి

చేస్తున్నాను. కాబట్టి ఆ విషయంలో బాధపడవలసిన అవసరం లేదు. అదేవిధంగా కాటన్ కార్పొరేషన్ వారు కూడా మన రాష్ట్రంలో పండిన ప్రత్తిని క్రిందటిసారి 15 పర్సెంట్ కొంటే ఈ 25 పర్సెంట్ ఇదివరకే కొన్నారు. నిన్న మొన్నటివరకు 30 శాతం కూడా కొన్నారని విన్నాను. అంతేకాదు ఈ రాష్ట్రంలో ఏ మూలలో ప్రత్తిని పండించినా ఆ ప్రత్తినంతా కొనడానికి సిద్ధంగా ఉన్నామని ఈ మధ్యన కాటన్ కార్పొరేషన్ చైర్మన్‌గారు వస్తే ఆయనతో మాట్లాడినప్పుడు వారు హామీ కూడా ఇచ్చారని మనవిచేస్తున్నాను. కాబట్టి ఏ విధంగానూ వాణిజ్య పంటలకు దెబ్బ లేదు. వాణిజ్య పంటల విషయంలో, ముఖ్యంగా వారు చెప్పిన పొగాకు, ప్రత్తి పంటల విషయంలో సమస్యలన్నీ పూర్తిగా తీరిపోయాయని మనవిచేస్తున్నాను. పొగాకు సుమారు 90 నుంచి 95 శాతంవరకు అమ్మకము జరిగిపోయింది. కాటన్ విషయంలో మాత్రం ఇంకా కొనడం జరుగుతున్నది. వరలక్ష్మి ఇంకో 30 పర్సెంట్ ఉంది, అట్లాగే సువిన్ ఇంకో 40 వేల బేళ్ళ దాకా ఉంది. దానిని కూడా కొంటున్నారు. సువిన్‌ను 900 దాకా కొంటామని చెప్పారు, మార్కెట్ ఓపెన్ చేసి కొంటున్నారనికూడా తెలిసింది. అదేవిధంగా వరలక్ష్మి విషయంలో కూడా సమాచారం వచ్చింది, మార్కెట్ రేటుకు కొంటున్నారు. అందువల్ల రైతాంగానికి ఏవిధమైన భయభ్రాంతులు వుండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఇకపోతే పసుపు అమ్మకం జరగలేదని చెప్పారు. వాస్తవమే. నేను ఆఫీసర్లను తెలుసుకోగా పసుపు అమ్మకం జరగలేదని తెలిసింది, ఎందువల్లనంటే బొంబాయిలోనో, కలకత్తాలోనో, ఒక సేటు ఉన్నాడు, ఆయన దీనిని కంట్రోలు చేస్తుంటాడు. ప్రభుత్వంనుంచి దానిపై ఏ విధమైన కంట్రోలు లేదని విన్నాను ఈ పసుపు రైతాంగం దిక్కూ దివాణం లేకుండా ఉన్నారు. నిజామాబాదులోగాని, గుంటూరులోగాని, దుగ్గిరాలలోగాని, చిత్తూరు, కడప మున్నగు ప్రాంతాలలో వాళ్ళు నానా బాధలు పడుతున్నారని విన్నాను. కనీసం 400 రూపాయలైనా గిట్టుబాటుధర వస్తే తప్ప రైతు బ్రతకలేడు అని ఆఫీసర్లు చెప్పారు. నేను ఈ రోజు ఉదయం డైరెక్టరుగారిని, సెక్రెటరీగాని పిలిపించి ఆఫీసర్లను మీరు ఢిల్లీ పంపిస్తారో, కలకత్తాకుపంపిస్తారో, బొంబాయికి పంపిస్తారో పంపించి ఆ సేటుతో ఏమి మాట్లాడిస్తారో మాట్లాడించి పసుపును వెంటనే కొనుగోలు చేయిస్తే తప్ప రైతులు బాగుపడరు కాబట్టి వెంటనే ఆ పని చేయండని కోరడము జరిగిందని మనవిచేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం తరఫునుంచి ఎటువంటి నిదానంగాని, జాప్యంగాని, స్తబ్దతగాని వుండదనీ రైతాంగంగురించి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తోందనీ మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు జనార్దనరెడ్డిగారు పంజాబులో ఎంతో పండుతూఉన్నది. ఇక్కడ మనకు తగ్గిపోయింది అన్నారు. పంజాబ్‌లో లాండ్ ఏమిటి, మనకు ఉన్న లాండ్ ఏమిటి అని తెలుసుకోవాలి. పంజాబులో యిరిగేటెడ్ ఏరియా 80 పర్సంట్ కన్న ఎక్కువవున్నది. ఇక్కడ మనకు 31 పర్సంట్. వారి పద్ధతులు వేరు. అక్కడ డ్రయినేజ్ ప్రాబ్లెమ్ లేదు. సైక్లోన్ ప్రాబ్లెమ్ లేదు. మనది లో లయింగ్ ఏరియా. సైక్లోన్ ప్రాబ్లెమ్. డ్రౌట్ ప్రోన్ ఏరియా. పెస్ట్స్. 30 లక్షల టన్నుల ధాన్యం పండుతుంది అనుకుంటే పురుగులు వచ్చినాయని.

దోమకాటు వచ్చినదని, తెల్లకంకి వచ్చినదని తెల్లవారేటప్పటికి 5 లక్షలు పోయింది అన్నారు. ఎత్తు ప్రాంతంలో ఉండడంవల్ల అక్కడ ఒక్క ఖరీఫ్ పంట వేస్తారు. వారు ఆ పంట దిట్టంగా పండించారు. వారి ఏరియా 80 పర్సంట్ వున్నదని మనది 31 పర్సంట్ వున్నదని మనవి చేస్తున్నాను కనుక దానికి దీనికి కంపేర్ చేయడానికి అవకాశం ఉండదని తెలియజేసుకుంటున్నాను. డబ్బు ఎక్కువ కేటాయించాలని రత్తయ్యగారు, జనార్దనరెడ్డిగారు చెప్పినారు. మంచిదే. ఈ పద్దు క్రింద డబ్బు ఎక్కువ కేటాయించాలి. 1961 లో 22 పర్సంట్ వున్నది. తరువాత 81 పర్సంట్ వున్నది. ఇప్పుడు 10 పర్సంట్ దిగి పోయింది అని చెప్పారు. ఆ రోజున యిరిగేషన్, పవర్ కు ఎంత. ఈ రోజున యిరిగేషన్, పవర్ కు ఎంత పోయిందని చూస్తే యిరిగేషన్, పవర్ అగ్రికల్చర్ క్రింద వస్తుందిగదా? ఇరిగేషన్ కు ఖర్చుపెట్టే డబ్బు అగ్రికల్చర్ క్రిందకు వస్తే ఎంత డబ్బు ఖర్చుపెట్టినారు. పవర్ కు ఎన్ని కోట్లు పెడుతున్నారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— పవర్ కు పెట్టేదానిలో 18 పర్సంట్ మాత్రమే అగ్రికల్చర్ కు యూజ్ అవుతున్నది. ఈ రాష్ట్రంలో మిగిలినది యిండస్ట్రీస్ కు ఎలాట్ చేసినారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అగ్రికల్చర్ కు 10 పర్సంట్ రెడ్యూస్ చేశారని గౌరవ సభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తూ ఏవిధంగా చేశారు, ఎందుకు చేశారు, ఎందుకు తగ్గవలసివచ్చినదని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ పద్దు తీసుకుంటే ఇరిగేషన్ ఎవరికోసం? సిటీవారి కోసమా? రైతాంగానికే గదా! గ్రామ ప్రజలకు కాదా? అయితే ఒక పక్షాన్ని గురించి నేను వాదించడం లేదు. వాస్తవంగా చూస్తే ఇరిగేషన్ కు ఖర్చుపెట్టే డబ్బు రైతాంగం మేలు కోసమే గదా? ఇక్కడ 31 పర్సంట్ వున్నది. ఇరిగేషన్ పద్దు క్రింద ఖర్చుపెట్టే డబ్బు అంతా కలిపి రివర్స్ అన్నీ హార్ నెస్ చేస్తే దగ్గర దగ్గర 50 పర్సంట్ లాండ్ యిరిగేట్ అవుతుంది. మిగతా 50 పర్సంట్ లాండ్ వర్షం కొరకు ఆకాశం వైపు ఎదురు చూస్తూ ఉండాలి తప్ప మరొక మార్గం లేదు. ఇంతడబ్బు పెట్టినా 50 పర్సంటే రైతాంగానికి వచ్చేది. అప్పుడు ఎంత ఖర్చు పెట్టాము, యిప్పుడు ఎంత ఖర్చు పెట్టాము అనేది చూసినప్పుడు మనం రైతాంగానికి ఖర్చుపెట్టిన దానిలో ఏమి తగ్గలేదని మనవిచేస్తున్నాను. వ్యవసాయ రంగంలో అభివృద్ధి గడించాము. ధన రాజగారు ఆ ప్రాంతానికి వెళ్లి చూడమన్నారు. 1235 ఎక్కువ దిగుబడి వచ్చినది, ఎకరానికి 40 బస్తాలు వస్తుంది అనుకొన్నాము. 5 బస్తాలు, 10 బస్తాలు దాకా పోయింది. తెల్లకంకి వేసి పోయిందని చెప్పారు. నేను ఊరికే కూర్చున్నాను అనుకోవద్దు. ఖాళీగా ఉన్నప్పుడల్లా అన్ని ప్రాంతాలు తిరగడానికి ప్రయత్నం చేస్తున్నాను. శుక్రవారం శనివారం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు పోయి చూద్దాము అనుకొన్నాను. ఊరికే చూచివచ్చి ప్రయోజనం లేదు. నాకు ఎప్పటికప్పుడు ఆఫీసర్స్ ప్రతి ఒక విషయం తెలియజేస్తున్నారు. ఎందుకువచ్చింది తెల్లకంకి? ఎందుకు వచ్చింది దోమకాటు. దానికి తీసుకొన్న నిర్ణయాలు ఏమిటి? చర్యలు ఏమిటి? అని ప్రతి ఒక్క నిముషం నాకు

తెలియజేస్తున్నారు. అవసరం అయితే అక్కడకు పోయి వారిని ఏవిధంగా ఆదుకోవాలనేది చూస్తాము అని మనవిచేస్తున్నాను. అగ్రో యిండస్ట్రీస్‌కు యిచ్చిన డబ్బు చాలదు అని జి. రామచంద్రిరాజు గారు చెప్పినారు. ఇదివరకు ప్లాన్‌లో అగ్రో యిండస్ట్రీస్‌కు డబ్బు పెట్టలేదు. మొదటిసారిగా ఆరవ పంచవర్ష ప్రణాళికలో కోటి రూపాయలు యాలాకేట్ చేయించాము. దానిలో నుంచి యిండస్ట్రీస్ రావడానికి అవకాశం ఉంటుంది కనుక బాధపడవలసిన అవసరము లేదు. వెంకటరావుగారు రైతు వ్యవస్థ బాగుపడాలి అని చెప్పినారు. రైతు వ్యవస్థ బాగు పడడానికి క్రొత్త కార్యక్రమాలు ఎనౌన్స్ చేయబోతున్నామని చెప్పాను. కనుక అలాంటి బాధ పడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఉత్పత్తి గురించి, ధర గురించి యిదివరకే తెలియజేయడం జరిగింది. రామారావు గారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు లోనై రైతు బాధ పడుతున్నాడు, ఎన్నో అవస్థలు పడుతున్నారని చెప్పినారు. నిజమే. ప్రతిదీ చూస్తూనే ఉన్నాము. ఎన్ని అవస్థలు పడినా ఈ సంవత్సరం చేయి యెత్తి జై కొట్టాలి ఎన్ని అవస్థలలో ఉండి కూడ రైతాంగం 30 లక్షల టన్నుల రబీ పంట పండించినాడు 70 లక్షల టన్నుల ధాన్యం ఖరీఫ్ పండించినాడు అలాంటి రైతాంగం మనకున్నది. కిందటిసారి నేను చెప్పినట్లు గుర్తు 1935 లో రాయల్ కమిషన్ ఇండియా వచ్చినప్పుడు ఆంధ్రి రైతాంగం గురించి, తంజావూరు రైతుల గురించి పంజాబ్ రైతుల గురించి మాట్లాడుతూ ఈ ముగ్గురికి ప్రపంచంలో ఎవరూ సాటిరారు అని వ్రాసినారు 47, 48 సంవత్సరాల క్రితం. అలాంటి రైతాంగం వున్నది దిగులు చెందవలసిన అవసరం లేదు. ఆ రైతాంగాన్ని ఏవిధంగా కాపాడాలి ఏవిధంగా గిట్టుబాటు ధర యివ్వాలి. అవతలి పక్షంవారి కంటె మాపక్షం వారు ప్రశంసగా సపోర్టు చేస్తున్నారని మనవి చేస్తున్నాను. దిగుబడులు గణనీయంగా పెరగడం లేదని రకరకాలుగా చెప్పారు. శోభనాద్రీశ్వరరావుగారు చెరకు గురించి చెప్పారు. మనది లో లయింగ్ ఏరియా సైక్లోన్ ఏరియా. డ్రాట్ ప్రోన్ ఏరియా. కొన్నియిబ్బందులు ఉన్నాయి. ఏమైనా పంట పండించడంలో పెస్టిసైడ్స్ అందించడంలోగాని, ఫర్టిలైజర్స్ సప్లయి చేయడంలో గాని ఏ విధమైన లోపము చేయలేదు. రైతాంగాన్ని ఆవిధంగా ఆదుకోడానికి ప్రయత్నం చేసినాము జోన్-1, జోన్-2 లో ప్రమోషన్స్ గురించి చెప్పారు 20ఏళ్ల నుంచి ప్రమోషన్స్ జరగలేదు అన్నారు. అది తప్పకుండా ఆలోచన చేసి ఎందుకు జరగలేదో తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. సెస్ వేస్తున్నారని అన్నారు క్రొత్తగా స్కీమ్ పెడుతున్నాము ఆ స్కీమ్ అసెంబ్లిలో ఎనౌన్స్ చేయమని చెప్పినారు. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కోసం డబ్బు కావాలి. దానికొరకు యాక్ట్ పెడుతున్నాము. ఆ యాక్ట్ ద్వారా మనం డబ్బు తీసుకొని ప్రతి ప్రాంతాన్ని డెవలప్ చేయాలి. నాలుగు ఉన్నాయి. నాగార్జునసాగర్ రైట్ కెనాల్, లెఫ్ట కెనాల్. శ్రీరామ సాగర్, తుంగభద్ర.

ఈ నాలుగు ప్రాంతాలలో కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అక్కడ పోస్ట్ అయి వారందరికి తాఖీదులు యిచ్చి పరిశీలన చేయమనడం జరిగింది. ఇప్పుడు పంట కాలువ డెవలప్ చేయమని తాఖీదులు యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. పంట కాలువ డెవలప్ చేస్తే ప్రతి రైతుకు వారి చేను దగ్గరకు నీరు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. ఇంతకుముందు అలాంటి అవకాశం లేదు. పంట కాలువ డెవలప్‌మెంట్ అంటే ప్రతి రైతుకు కాలువ త్రవ్వమని కాదు. ఆయన చేను దాకా వెళ్ళేటట్లు ఏ విధంగా వెళుతుందో ఆ విధంగా అందించడానికి పంట కాలువ త్రవ్వడానికి కూడ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ వారు నిర్ణయం తీసుకున్నారు. సిస్టమాటిక్‌గా లాండ్ డెవలప్‌మెంట్ కనుక డీల్‌లో సెస్ యివ్వను అంటే అందు మూలంగా లాండ్ డెవలప్ చేయలేము. దానికి ఒప్పుకోవలసి వున్నది. వెనుకాడవలసిన అవసరం లేదు. వారబంది యింట్రడ్యూస్ చేశాము. ఒక చేలో ఒక వారం నీళ్ళు వస్తే యింకో వారం యింకో చేలో ఆవతలి వారికి నీరు వచ్చేటట్లుగా తగవులు లేని విధంగా చేద్దామని. కె.సి. కెనాల్‌లో కొన్ని ఇబ్బందులు వచ్చినాయి. ఆయకట్టు ఏరియా వారు కాకుండా ఆయకట్టు లేని ఏరియా వారు నీరు తీసుకొని వాడుకుంటున్నారు. ఆయకట్టు రైతాంగం నానా అవస్థ పడుతున్నారు. కనుక వారాబంది యింట్రడ్యూస్ చేస్తే బాగా ఉంటుంది. అన్ని ప్రాంతాలలో వారాబంది యింట్రడ్యూస్ చేయాలని వున్నది. ట్రైనింగ్ అండ్ విజిట్ సిస్టమ్ అని పెట్టాము. 980 కిలోమీటర్స్ రోడ్స్ వేయడానికి వరల్డ్ బ్యాంక్ వారు ఎయిడ్ యిస్తాము అన్నారు. అవి తీసుకుంటూ ఉన్నామని మనవి చేస్తున్నాను. సబ్సిడి గురించి చెప్పినారు. ఇప్పుడు కూడ సబ్సిడి యిస్తున్నామని మనవి చేస్తున్నాను. స్మాల్ ఫార్మర్స్‌కు 25 పర్సెంట్ సబ్సిడి. మార్జినల్ ఫార్మర్స్‌కు 33 పర్సెంట్ సబ్సిడి యిస్తున్నాము. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్‌లో కూడ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ విశ్వవిద్యాలయం గురించి అడుగుతూ ఏమేమి క్రొత్త పద్ధతులు చేసినారని తెలుసుకోడానికి ఉత్సుకులు అయినారు. ఈ యూనివర్శిటి వచ్చినాక 1964, 65 తరువాత మంచి వంగడాలు 1235, 414 రకరకాల ధాన్యాలు వారు చూపించడం జరిగింది. కాలెజెస్, విద్యార్థుల సంఖ్య పెంచుకోవడం, సైంటిస్ట్స్‌కు అవకాశం కల్పించాలనే ప్రభుత్వం ముందుకు పోతున్నదని మనవి చేస్తున్నాను. క్రాప్ పాట్రన్ మారాలి. మన రైతాంగం ఎంత సేపటికి ఒకరు ఏ క్రాప్ వేస్తున్నారో, అందరు అదే క్రాప్ వేయడం మూలంగా కొంత యిబ్బంది, కొంత గ్లట్ జరుగుతూ వున్నది. ఆ గ్లట్ జరగకుండా ఉండడానికి మన క్రాప్ పాట్రన్ మారాలి. ఒక ప్రాంతంలో యిరిగేటెడ్ డ్రై క్రాప్స్ వేస్తే యింకో ప్రాంతంలో జొన్న వేస్తే, యింకో ప్రాంతంలో మొక్కజొన్న, మిరపకాయలు వేస్తే ఈ యిబ్బంది కొంత తగ్గుతుందనే బాధ్యత ప్రభుత్వం గుర్తించింది దాని ప్రకారంగా ఎట్లా పని చేయాలో ఆఫీసర్స్ అంతా కూర్చుని రైతాంగానికి తెలియజేయడానికి అవకాశం చూచుకోవలసిందిగా చెప్పినాము.

క్రాప్ యిన్‌షూరెన్స్ యింట్రడ్యూస్ చేస్తున్నాము. ఏ రాష్ట్రంలో ఎక్కడా చేయనిది ఈ ముఖ్యమంత్రిగారు వచ్చినాక, ఈ ప్రభుత్వం వచ్చినాక క్రాప్ యిన్సూరెన్స్ చేసినదని మనవి చేస్తున్నాను. రైతాంగం పడే యిబ్బందుల నుంచి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో క్రాప్ యిన్సూరెన్స్ పెట్టాము. కోటి 15 లక్షల ఎకరాలకు ఒకసారే స్కీమ్ లేకపోయినప్పటికి పైలట్ స్కీమ్ క్రింద కొన్ని ఎకరాలు యిన్సూరెన్స్ క్రింద తీసుకువస్తే తరువాత అన్నిటిని కలుపుకోడానికి అవకాశం ఉంటుంది. మంచిదని తోచి అది కూడ యింట్రడ్యూస్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.
6-10 p m అంతేకాక ట్రెయినింగ్ అండ్ విజిట్ సిస్టమ్-ఈ కార్యక్రమం కమాండ్ ఏరియాకే కాక, రాష్ట్రమంతటా కూడా ఏర్పాటు చెయ్యాలని చూస్తున్నాం. ఏఏ పంటలు వేస్తే వుపయోగకరంగా ఉంటుందో తెలియజెప్పడానికి కూడా పరిశోధనలు జరుగుతున్నాయి. క్రాప్ పాట్రన్‌మార్చడం, క్రాప్ ఇన్‌ష్యూరెన్స్, సీడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇవన్నీ వున్నాయి. సీడ్ కార్పొరేషన్ వారిని అన్ని జిల్లాలకు ఎక్స్‌టెండ్ చెయ్యవలసిందిగా ఆదేశాలు ఇచ్చాము. రైతాంగము యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విలేజ్ డెవలప్‌మెంటల్ యాక్టివిటీ కమిటీ అని రైతాంగానికి సంబంధించి వెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవి చేస్తున్నాను. ప్రతివారికి వారి సాధకబాధకాలు చెప్పుకోవడానికి, సాధించుకోవడానికి యూనియన్స్, ఆర్గనైజేషన్స్ వున్నాయి. రైతాంగానికి మాత్రం ప్లాట్‌ఫాం లేదు. పెస్టిసైడ్ లేవని, ఫెర్టిలైజర్స్ లేవని నీళ్ళు లేవని, అనేక బాధలు పడుతున్నారు రైతాంగం. వారికి ప్లాట్‌ఫాంలేదు. అందుకని, అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొనేట్లు చెయ్యాలని, వారికి ఉత్సాహం కల్పించాలని, ప్రభుత్వం యీ విలేజ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కమిటీస్ వెయ్యాలని నిర్ణయం తీసుకున్నది. ఆ విషయం ఆలోచనలో ఉన్నది దానిని ముందుకు తీసుకువెళ్ళి, గ్రామ గ్రామాన రైతాంగానికి తోడ్పడాలని కోరుతూ, సభ్యులను తామిచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోమని కోరుతూ ఈ డిమాండును ఆమోదించమని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. మక్చీంద్రరావు:—అధ్యక్షా, క్రాప్ ఇన్‌స్యూరెన్స్ యీ సంవత్సరం ఎన్ని ఎకరాలైనది? తెలంగాణాలో అగ్రికల్చర్ కాలేజి ఓపెన్ చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—బాపట్ల నుంచి వరంగల్లు జిల్లాకు మార్చిన రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌ను తిరిగి బాపట్లకు తరలించడానికి చర్య తీసుకుంటారా? స్టేట్ లెవెల్‌లో టొబాకో బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పుడు టొబాకో గ్రోయెర్స్‌కు ఇవ్వవలసివున్న. ఎరియర్స్ ఇప్పించడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ వడ్డె రంగారావు :— మన వ్యవసాయ శాఖామంత్రిగారు గంభీరోపన్యాసం చేశారు. మా బందరు తాలూకాలో దోమకాటుతో పొలాలు

నాశనమైనాయి. ఒక్కసారైనా అక్కడికొచ్చి చూశారా? వాటిని చూసి వారికి ఏమి రక్షణ చర్యలు తీసుకుంటారో సభాముఖంగా తెలియ పరచండి.

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, మంత్రిగారు సపోర్ట్ ప్రైస్ విషయం ప్రస్తావించారు. రైతు దుర్భిక్ష పరిస్థితికి లోనయినప్పుడు, క్రయ విక్రయాలలో ఇబ్బందులకు లోనయినప్పుడు ప్రభుత్వం కొనుగోలు చేసే విధానాన్ని ప్రభుత్వమే చేపడుతుందా? రెండవది—కమాండ్ ఏరియా డెవలప్ మెంట్ క్రింద లోయర్ రీచెస్‌లో రైతులు దెబ్బతింటున్నారు. నీరు ప్రక్కకు పోతున్నది. దీనికి సంబంధించి కూడా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి కె. ప్రభావతమ్మ:— అగ్రికల్చర్ యూనివర్సిటీ వారి జూరిస్‌డిక్షన్‌లో హైదరాబాదులో ఒక హోంసైన్స్ కాలేజి వున్నది, గరల్స్ కొరకు. అదే విధంగా తిరుపతి, బాపట్లలలో కూడ రెండు హోంసైన్సు కాలేజీలు అగ్రికల్చర్ యూనివర్శిటీ క్రింద స్టార్టు చెయ్యడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ జి. మల్లిఖార్జునరావు:—అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం యిచ్చే సపోర్టు ప్రైస్-ఎఫ్.సి ఐ. వారు కొన్న దానికే కాక, ప్రైవేటు వ్యక్తులు కొన్న ధాన్యానికి కూడా యిస్తారా?

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:— 60 వేల బావులున్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్‌పై చాల వరకు ఆధారపడవలసి వస్తున్నది, మంత్రిగారు డిపార్టుమెంటు ద్వారా లోన్సు యిప్పిస్తారా?

శ్రీ బి. సమ్మయ్య:—వరంగల్లులో అగ్రికల్చరల్ రీసెర్చి సెంటరు ఒకటి వున్నది. అదే విధంగా అక్కడ యూనివర్శిటీ కూడ వున్నది. అక్కడ అగ్రికల్చర్ బి. ఎస్. సి ఏర్పాటు చేయడానికి మంత్రిగారు చర్య తీసుకుంటారా?

శ్రీ కె. ధనరాజు:—ఇప్పుడు మనం రైతులకు సంబంధించి చాలా రాయితీలు అడుగుతున్నాం, అలాగే తినేవారి గురించికూడ ఆలోచిస్తారా?

శ్రీ కె. బి. సిద్దయ్య:—మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లలో రెండు నుంచి నాలుగు వరకు అగ్రికల్చర్ యూనివర్శిటీలున్నాయి. వ్యవసాయమే ప్రధానంగా గల ఆంధ్రప్రదేశ్‌లో కనీసం మూడైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. బాపిరాజు:—అగ్రికల్చరల్ ప్రైస్ కమిషన్‌లో మన రైతుల తరఫున ఎవరినైనా సభ్యులను వెయ్యడానికి ఆలోచిస్తారా?

శ్రీ బి. రామారావు:—ఈ ఫార్మర్స్ వెల్ ఫేర్ ట్రస్టు అనేది వున్నది దానిలో ఎవరు సభ్యులో తెలియదు అగ్రికల్చర్ యూనివర్శిటీకి దానికి పన్ని హిత సంబంధాలున్నాయి. దానిలో రకరకాలైన కుంభకోణాలున్నాయని చెప్పాము.

వెల్ ఫేర్ ట్రస్టులో సభ్యులెవరో మంత్రిగారు చెప్పలేదు ? తరువాత – డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫర్ ఇర్రెగ్యులర్ అన్నారు, ఆ విషయంలో ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ అగ్రికల్చర్ యూనివర్శిటీకి – వరంగల్లు జిల్లా మానుకోట వద్ద గల 150 ఎకరాల మామిడి తోటను అంటబెట్టడానికి జరుగుతున్న కుంభకోణం విషయమై నేను హౌస్ కమిటీ కోరకు డిమాండు చేశాను, అది పరిశీలన చేస్తామంటే, దానిపై యాక్షన్ తీసుకుంటామంటే నేను వారిని విశ్వసిస్తున్నాను, అందువలన దాని గురించి చెప్పాలి. రెండవది–, జనవరి నెలలో ప్రభుత్వం పది రూపాయలు ధాన్యం ధర పెంచడానికి నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వం నిర్ణయించడానికి ముందు ఎఫ్.సి.ఐ. ఏవయితే ధాన్యాలు కొన్నదో దానికి కూడా యీ పది రూపాయలు వర్తింపజేసేందుకు జి. ఓ. జారీ చేస్తారా?

శ్రీ డి. వెంకటరెడ్డి:— మా అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా, రైతులు కోలుకునే పరిస్థితి లేదక్కడ. రైతులకు వేరుశనగ మొదలయిన వాటికి సంబంధించి అప్పుమూలంగా ఇచ్చే పరిస్థితి కలగజేస్తారా ?

శ్రీ బి. నారాయణ స్వామి:— రైతుల గురించి బ్రహ్మాండమైన కృషి చేస్తున్నామని మంత్రిగారు గంభీరోపన్యాసం చేశారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం చాలా విపరీతంగా ఎక్సయిజ్ డ్యూటీ వేస్తున్నది, సామాన్య రైతులు తట్టుకోలేక పోతున్నారు, అందువలన, వాటిని సబ్సిడీ రేటుపై రైతులకు ఇచ్చే వుద్దేశం వుందా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— మన రాష్ట్రంలో అగ్రికల్చర్ డిప్లొమా కోర్సు స్టార్ట్ చేసే ప్రపోజల్ వుందా ? రెండవది– మెక్సికోలో వచ్చే నెల జరగబోయే కేన్ గ్రోయెర్స్ కాన్ఫరెన్సుకు ఇక్కడ నుంచి రైతులనెవరినైనా పంపించే ఏర్పాటు చేస్తారా ? పంపిస్తే బాగుంటుంది.

6.20 p.m శ్రీ ఎల్. ఈశ్వరరావు :— రిసెర్చి ఇన్‌స్టిట్యూషన్సులో వచ్చే ఫలితాలను రైతులకు అందించడానికి మనం చేస్తున్న కృషి ఏమిటి ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— గౌరవ సభ్యులు శోభనాద్రీశ్వరరావుగారు, రామారావుగారు, ఓంకార్ గారు ఒకటే సమస్య గురించి అడిగారు. వరంగల్లు మల్లాల గ్రామం గురించి. అక్కడ ఏమైనా అవకతవకలుంటే ఫైలు తెప్పించి పరిశీలన చేస్తాను. అందులో ఏమైనా లోపం జరిగితే ఎవరైనప్పటికి ఎంత పెద్దవారైనప్పటికి వారిపై చర్య తీసుకుంటాము. బాపట్ల నుంచి వరంగల్లు తెచ్చినట్లు విన్నాను. ఎందుకు తెచ్చారో తెలియదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ వారు పర్మిట్ చేసారు, తెచ్చారు. పూర్తి వివరాలు తీసుకుని ఫైలు పెట్టాలని చెప్పాను. దీనిని గురించి తహతహ చెందవలసిన పని లేదు. టొబాకో డ్యూటీ కేంద్రానికి సంబంధించినది. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు తప్పకుండా మాట్లాడుతాను. రంగారావుగారు మాట్లాడుతూ దోమకాటు వచ్చిన ప్రాంతాన్ని ఎందుకు విజిట్ చేయలేదన్నారు. రెండు రోజులు వెళ్ళి

విజిట్ చేసి వచ్చానని చెబుతున్నాను. బందరు ప్రాంతం వెళ్ళలేదు. అవసరమైతే వెడతాను. ముందుగానే కోయాలని రైతులకు చెప్పాం, ప్రచారం కూడా జరిగింది. వచ్చిగానే కోసుకోవాలని రైతాంగానికి చెప్పడం జరిగింది పూల సుబ్బయ్య గారు మైనరు ఇరిగేషను గురించి అడిగారు. ఆలోచిస్తాం. సపోర్టు ప్రైస్ గురించి చెప్పాను. శోభనాద్రీశ్వరరావు గారు లిఫ్టు గురించి అడిగారు. తప్పకుండా సరుక్యులేట్ చేస్తాము, ప్రభావతమ్మగారు హోంసైన్సు కాలేజీ కావాలి అన్నారు. ఇప్పుడు వెంకటేశ్వర యూనివర్సిటీలో వుంది. హైదరాబాదులో ఉంది.

చైర్మన్ :— యూనివర్సిటీలో ఒక సెక్షను మాత్రమే ఉంది. హోం సైన్సు కాలేజి కాదు

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఫుల్ ఫ్లెడ్జిడ్ హోం సైన్సు కాలేజి పెట్టడానికి తప్పకుండా ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను. మల్లికార్జునరావుగారు సపోర్టు ప్రైస్ ఎఫ్.సి.ఐ. ద్వారా అమ్మిన వారికి యిచ్చారు. ప్రైవేటు వారికి కూడా యివ్వాలని అన్నారు. అది ఎంతవరకు సాధ్యమవుతుందో చెప్పలేను. సమ్మయ్యగారు వరంగల్లులో బి.ఎస్.సి — అగ్రికల్చర్ కావాలి అన్నారు. ఈ కాలేజీలు కావాలన్నా అప్లికేషన్సుఅన్నీ పరిశీలన చేయించి చర్యతీసుకుంటాము. అన్నీ కూలంకషంగా చర్చించి చర్య తీసుకోబడుతుంది. ధనరాజుగారు ఇట్లా ధరలు పెరిగితే తినేవారి సంగతి ఏమిటి అని అడిగారు రైతాంగానికేకాకుండా అన్ని వర్గాల ప్రజలకు పేద ప్రజానీకానికి సేవ చేయాలన్నదే ప్రభుత్వంసంకల్పం. ఏదో ఒక సెక్షను కోసం పనిచేస్తామని కాదు. గత సంవత్సరం ఖరీఫ్ కాలంలో రూ. 10 లు సపోర్ట్ ప్రైస్ ఇస్తే ఎఫ్ సిఐకి ఇచ్చారు, మిగతావారికి ఇస్తారా అన్నారు ఓంకార్ గారు. లేదు. ఫలానా ప్రాంతంలో డ్యూస్ ఇస్తాం అన్నాము. దానిక్రింద 7 లక్షలు మాత్రమే ఖర్చు ఐనది. మిగతా కోటి రూపాయిల్లో మిగిలింది ఉండిపోయింది. రాబీలో రూ. 122 లు క్వింటాలుకు వస్తుంది. అంటే మామూలుగా బస్తాకు రూ. 95 లు. వారం రోజుల్లో మరల ఓపెన్ చేస్తారు రైతాంగానికి చక్కని గిట్టుబాటు ధర దొరుకుతుందని మనవి చేస్తున్నాను. రైతాంగాన్ని రైతు కూలీలను సామాన్య ప్రజలందరిని దృష్టిలో పెట్టుకునే వ్యవహారం చేస్తాము. కె. బి సిద్దయ్య గారు అగ్రికల్చర్ కాలేజి కావాలి అన్నారు.

శ్రీ కె. బి. సిద్ధయ్య :— మూడు ప్రాంతాలకు మూడు అగ్రికల్చర్ యూనివర్శిటీలు—

శ్రీ ఎన్. భాస్కరరావు :— అదికూడా పరిశీలిస్తాం. అగ్రికల్చర్ ప్రైస్ కమిషనులో మన ఆంధ్ర నుంచి రైతు ప్రతినిధి ఒకరు వుండాలని అన్నారు. చక్కని సూచన. అతడు ఆంధ్ర నుంచి కావాలి, రైతు కావాలి, రెండు క్వాలిఫికేషన్లు ఉండాలి. తప్పకుండా రికమెండ్ చేస్తాము. నారాయణస్వామి

గారు సబ్సిడీ గురించి చెప్పారు. ఇప్పుడు ఇస్తున్నాము. గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డి గారు మెక్సికో కాన్ఫరెన్సు గురించి చెప్పారు. అక్కడకు రైతుల నుండి ఎవరినైనా పంపుతారా అన్నారు. ఆ వివరాలు నాకు తెలియవు. నేను తెలుసుకుని తగు చర్య తీసుకుంటాను. పంటల భీమా అన్నది ఇంకా ప్రవేశ పెట్టలేదు. ఇప్పుడు ప్రవేశపెడతాం. ఒకేసారి 325 లక్షల ఎకరాలు పంటల భీమా క్రిందకు వస్తాయని అనుకోవద్దు. ఇది పైలట్ స్కీము. దీనివల్ల ఎంత వరకు ఉపయోగం ఉంటుందో తెలుసుకుని జాగ్రత్తగా అడుగులు వేయాలని మనవి చేస్తున్నాను. కోత తీర్మానాలు ఉపసంహరించుకుని ఈ పద్దులను పాస్ చేయాలని కోరుతున్నాను

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— జనవరి 10 ముందు కొన్న ధాన్యానికి కూడా యిస్తారా ? అందుకు మీరు ఒప్పుకున్నారు.

శ్రీ ఎస్. భాస్కరరావు :—సివిల్ సప్లయిస్ మంత్రి గారికి కూడా దీనితో సంబంధం ఉంది. నాకు మాత్రమే సంబంధించినది కాదు. సంభాషణలు ఆ రోజున జరిగిన మాట నిజమే. ఎంతవరకు వీలుంటుందో చూడాలి.

శ్రీ కె. వరదారెడ్డి:— రైతు కొనుగోలు వస్తువుల పై ప్రైస్ ఇండెక్సు బట్టి ధరలు నిర్ణయించి ఆ ప్రకారం ఇప్పిస్తారా ?

శ్రీ ఎస్. భాస్కరరావు :— రైతాంగానికి ఖర్చులు పెరిగాయి, ఇన్ పుట్స్ పెరిగాయి. అందువల్ల ఏ విధంగా సహాయం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. వివరాలన్నీ ఉపన్యాసంలో చెప్పాను. ఇన్ పుట్స్ పెరిగిన కారణంగా వారికి ఎంతవరకు ధరను పెంచడానికి వీలుంటుంది, కన్ స్యూమర్ తట్టుకోగలడా ఈ బాలెన్సు చూసుకుని చేయవలసి వుంటుంది, అదే మా లక్ష్యం, రైతాంగానికి సేవ చేయాలనే మా లక్ష్యం.

30 p. m. శ్రీ సి. హెచ్. హనుమయ్య :— అధ్యక్షా, మార్కెట్ కమిటీలను గురించి గౌరవ సభ్యులు సలహాలు చెప్పారు. విమర్శ చేయలేదు. చాల సంతోషం ఒక్క శోభనాద్రీశ్వరరావుగారు తప్ప మిగతావారంతా మంచి సలహాలు యిచ్చారు. మార్కెటింగ్ కమిటీలు ఆక్షన్ హాల్స్ పెట్టుకొని వ్యవసాయదారు నికి సరియైన ధర వచ్చే దానికి పని చేస్తున్నాయి. 214 మార్కెట్ కమిటీలు వున్నాయి. ఆక్షన్ ప్లాట్స్ 570 వున్నాయి. ఒకరిద్దరు సభ్యులు మాట్లాడుతూ రూరల్ ఏరియాస్‌లో గోడవున్స్ వుంచే మంచిది అన్నారు. మా దగ్గర 70,000 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలకు సరిపోయిన గోడవున్స్ వున్నాయి అని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం 70 వేల మెట్రిక్ టన్నులకు సరిపోయే గోడౌన్స్‌ని కన్‌స్ట్రక్ట్ చేస్తున్నాం. వాటిపైన 9 కోట్ల వైన ఖర్చు పెడు తున్నాము 1069 కోట్ల రూపాయల విలువగల పంటల అమ్మకాలు ఈ పరిధి లోకి వచ్చాయి. 79-80లో మార్కెటింగ్ కమిటీలకు 10 కోట్ల 53 లక్షల ఆదాయం వచ్చింది. భవిష్యత్తులో రైతులకు ఇంకా సహాయం చేయాలనే ఆలో చనలో వున్నాము. రైతు తాను పండించిన పంటను మార్కెట్ యార్డుకి

తీసుకువచ్చినపుడు సరియైన రేటు రానట్లుగా వుంటే గోడౌన్స్‌లో ఒక నెల వరకు అద్దె లేకుండా పెట్టుకొనవచ్చు 5 శాతం ఇంట్రెస్టుతో 10 వేల వరకు ఇవ్వవచ్చు అనేది వుంది. 90 రోజుల వరకు మార్కెట్ లేకపోతే 6 పర్సెంటు ఇంట్రెస్టుతో అడ్వాన్స్ చేయడానికి సిద్ధముగావున్నాం. పెస్టిసైడ్స్, మెన్యూర్స్ లాభనష్టాలు లేని పద్ధతిమీద 2 లక్షలు ఆదాయం వచ్చే ప్రతి మార్కెటింగ్ కమిటీలు తీసుకువచ్చి రైతులకు సప్లయి చేయడానికి సిద్ధముగా వున్నాయి. మంచి వారిని కమిటీలలోకి తీసుకురావాలని శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పారు. తప్పకుండా తీసుకువస్తాను. గౌరవసభ్యులు వారి వారి పరిసరాలలో వున్న మంచి వారి పేర్లు యిస్తే వారిని తీసుకువచ్చేదానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య :— మార్కెట్ కమిటీలు లేనందువల్ల మార్కెట్ యార్డుల కన్‌స్ట్రక్షన్ చాల తగ్గిపోయింది. తొందరగా మార్కెట్ కమిటీలను వేస్తారా? అనంతపురం జిల్లా విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అక్కడి మార్కెట్ యార్డ్‌కి గేట్స్ లేవు తలుపులు లేవు. మంచి నీటి సౌకర్యం లేదు. అటువంటి చోట్ల వ్యాపారం చేయడం రైతులకు నష్టము కాబట్టి చేయకుండా చూస్తారా ?

శ్రీ ఎల్ ఆంజనేయులు:— మార్కెటింగ్ కమిటీ గిద్దంగులు పెడతామని చెప్పారు. వెనుకబడిన మహబూబ్‌నగర్‌లో పెట్టటానికిపమైనా నిర్ణయించారా?

శ్రీ వడ్డె రంగారావు :—మార్కెటింగ్ కమిటీలు ఎన్ని చోట్ల ఏర్పాటు చేశారు? అక్కడి కావలసిన సౌకర్యాలు లేవు. కమిటీలు తొందరగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—మార్కెట్ కమిటీ వారు కమీషన్ వ్యాపారస్తులకు లైసెన్సు యిస్తారు. వరంగల్లు మార్కెటులో సుమారు 80 లక్షల విలువ గల సరుకు రైతులనుంచి కొన్నారు. రైతులకు డబ్బు చెల్లించలేదు. దివాలా ఎత్తారు. కమీషన్ వ్యాపారస్తులకు లైసెన్సు యిచ్చే అధికారమే కమిటీకి వుంది కాని డబ్బు ఎగవేస్తే మేము ఏమి చేయడానికి అధికారం లేదని అన్నారు. చట్టాన్ని సవరిస్తామన్నారు అది ఏ స్థాయిలో వుందో తెలియచేస్తారా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :— ప్రస్తుత మార్కెట్ కమిటీలు వుండగా కొత్తగా కొన్ని తాలూకాలు ఫారమ్ అయినాయి. వాటికి కూడా కొత్తగా కమిటీలను ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎల్. ఈశ్వరరావు:— పొగాకు రైతులకు వ్యాపారులవల్ల అన్యాయం జరుగుతున్నది. మార్కెట్ యార్డులలో వేలం పెట్టి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేస్తారా?

శ్రీ కె. వరదారెడ్డి :— తెలంగాణా మార్కెట్స్‌లో ఎక్కువగా జీతో బిజినెస్ జరుగుతున్నది. దానిని అరికడతారా? పచ్చి కూరగాయలను

మార్కెట్టు లెక్కల్లోకి లేకుండా అడతీదారులు బయట పెట్టి అమ్ముకొంటున్నారు. దానిమీద చర్య తీసుకొంటారా?

శ్రీ జయరాములు :— వనపర్తి మార్కెట్ యార్డ్‌లో 16,000 ఖర్చు పెట్టి వాటర్ టాంక్ కట్టారు. నీరు లేదు బాగు చేస్తామన్నారు. బోర్ వేయించాము. నీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎ. పరంధాములు:— మార్కెట్ యార్డ్సులో హమాలీలు ఉన్నారు 3 సంవత్సరాలనుంచి పంటలు లేక సూర్యాపేట మార్కెట్ యార్డ్‌లో వ్యాపారం సాగడం లేదు. వారు కేవలము దానిపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. అందువల్ల మార్కెట్ కమిటీ తరఫున సహాయం చేస్తారా?

శ్రీ బి. రామారావు:— పొగాకు ట్రేడర్స్ కోట్ల రూపాయల సెస్ మార్కెట్ యార్డుకి బాకీ వున్న మాట నిజమా? త్వరగా వసూలు చేయించే ప్రయత్నం చేస్తారా? ఏమి చర్యలు తీసుకొంటారు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి: - మార్కెట్ కమిటీలు వున్న చోట్ల గోడౌన్స్ లేవు. కొత్త గోడౌన్స్ కట్టడానికి ఆలోచిస్తారా? మార్కెట్ కమిటీలను ఫారమ్ చేసేటపుడు శాసనసభ్యులు పంపించేవారికి విలువ యిస్తారా?

సి హెచ్. హనుమయ్య:—అనంతపురం మార్కెట్ యార్డులో తక్కెడ లేదు, తలుపులు లేవు. మంచినీటి సౌకర్యం లేదు అని వెంకట్రామయ్యగారు చెప్పారు. వెంటనే చర్య తీసుకొని కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తాము. త్వరగా ఎలక్షన్స్ జరపాలి అంటే కోర్టులో కేసు వుంది. వున్న మార్కెట్ కమిటీలు సరిగా పని చేయడం లేదన్నారు. సరిగా పని చేయడానికి ప్రయత్నం చేస్తాము. కొంతమంది కూలీలకు డబ్బు యిస్తారా అని పరంధాములు గారు అన్నారు. అక్కడున్న కమీషన్ ఏజెంట్ల దగ్గర హమాలీలుగా పని చేస్తారు. కాబట్టి వారినుంచే వసూలు చేసుకోవాలి. శాసనసభ్యులు చెప్పినవారిని కమిటీలలో వేస్తారా అని విఠల్ రెడ్డిగారు అన్నారు డైరెక్టరుగారి ద్వారా వస్తాయి పేర్లు శాసన సభ్యులు చెప్పే దానికి విలువ వుంటుంది. వరంగల్లు మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్లు రైతులకు 66 లక్షలు ఎగవేశారని ఓంకార్ గారు చెప్పారు. అది నాకు తెలియదు. కమీషన్ ఏజంట్లుగా లైసెన్సు తీసుకొనేటప్పుడు బ్యాంక్ గ్యారంటీ కావాలనే నిబంధనను పెట్టాలని ఆలోచిస్తున్నాము. బ్యాంక్ గ్యారంటీ లేకపోతే ఎగకొడతారు. ఆక్షన్‌లో కొన్న సరుకును మార్కెట్ కమిటీనే జవాబు దారీ తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము. మార్కెట్ కమిటీకి రాకుండా బయట అమ్మకాలను అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లను పెట్టడానికి సిద్ధముగా వున్నాము. కొత్తగా తాలూకాలు ఏర్పాటు అయినాయి అన్నారు. అవసరమైన అన్ని చోట్ల మార్కెట్ యార్డులు పెట్టడానికి సిద్ధముగా వున్నాము.

శ్రీ బి. రామ్‌దేవ్ .—అధ్యక్షా, గౌరవ సభ్యులిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ కార్యక్రమాలను నడువుతామని మనవిచేస్తున్నాను. ఓంకార్ గారు మెడిసిన్స్ విషయం చెప్పారు. వెటర్నరీ హాస్పిటల్స్‌లో మెడిసిన్స్ ప్రొవైడ్ చేయడం చాలా తక్కువగా వుంది. ఎక్కువ కావాలి అన్నారు. పోయిన సంవత్సరం 66.95 లక్షలు వుంటే ఈ సంవత్సరం 77.95 లక్షలు సప్లయి చేశాము. రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్‌కి 700 రూపాయలు పెర్ యూనిట్ వుంటే ఈ సంవత్సరం 2,000 చేశాము వెటరినరీ హాస్పిటల్‌కి 1500 నుంచి 6000 చేశాము. ఇది కాకుండా ట్రైబల్ ఏరియాస్‌లో మొబైల్ యూనిట్స్ పెట్టి సహాయం అందించాలని అన్నారు 16 మొబైల్ యూనిట్స్ పని చేస్తున్నవి. దీనిలో 4 ట్రైబల్ బ్లాక్స్ ఇన్‌క్లూడ్ అయినవి. వరంగల్లు, ఖమ్మం, అదిలాబాదు, విశాఖపట్టణంలోని ట్రైబల్ బ్లాక్స్ ఇన్‌క్లూడ్ అయినవి. ప్రివెంటివ్ వాక్సినేషన్ కావాలన్నారు అది కూడా ప్రీ మాన్‌సూన్ వేక్సినేషన్ చేసే పద్ధతి వుంది. ప్రీ మాన్‌సూన్ వేక్సినేషన్ చేయడం జరుగుతున్నది. మందులు తక్కువలేవు. లవరం వున్నదానికన్న ఎక్కువ తయారు చేసి వేక్సినేషన్ కార్యక్రమం కొనసాగించడం జరుగుతున్నది. ఫస్టు ఎయిడ్ యివ్వడానికి గ్రామాలలో వున్న రైతులకు ట్రెయినింగ్ యివ్వాలని సలహాయిచ్చారు. మంచిది ఈ కార్యక్రమాన్ని డిపార్టుమెంటు చేపట్టినది. డెయిరీ డెవలప్‌మెంటు గురించి చెప్పారు. దాని విషయం మాట్లాడినపుడు ఆ విషయాలు చెబుతాను. కొంతమంది యానిమల్ హస్బెండ్రీకి సంబంధించి సూచనలు చేశారు. మన స్టేటులో మేలిరకం యానిమల్ బ్రీడ్ లేదని రావ్ బీరేంద్రసింగ్ గారు చెప్పారని శ్రీ పూల సుబ్బయ్యగారు చెప్పారు. శ్రీ పూల సుబ్బయ్యగారు మేలిరకం గేదెలు ఆంధ్రలో లేవు. పంజాబు హర్యానాలలో వున్నాయని చెప్పారు.

శ్రీ పూల సుబ్బయ్య: – ఆంధ్ర బ్రీడ్ తయారుచేయాలని చెప్పాను.

శ్రీ బి. రామదేవ్:— బనవాసీ మంచి బ్రీడ్ పెడుతున్నాము. అది ఇండియా లోనే మంచిఫారమ్. వేరే ఫారమ్స్‌లో మంచి ముర్రా గేదెలు వున్నాయి. బ్రీడ్ తయారుచేస్తున్నాము రావ్ బీరేంద్రసింగ్ గారికి లెటరు వ్రాశాము. బఫెలో బ్రీడింగ్ రీసెర్చి సెంటరును పెట్టాలని వ్రాశాము. ఫేవరబుల్‌గా కన్సిడర్ చేసినట్లు తెలుస్తున్నది. పశ్చిమగోదావరి జిల్లాలోని ఉంగుటూరు సూటబుల్ స్థలము అని చెప్పారు. అక్కడ రీసెర్చి సెంటరు పెట్టే అవకాశంవుంది. ఎల్లయ్యగారు ఒంగోలు బ్రీడ్ గురించి చెప్పారు. దానికి సంబంధించిన ఫారమ్ మార్చి 1980 లో రామతీర్థంలో స్థాపించాము. అది పని చేస్తున్నది. ఫండ్స్ విషయం చెప్పారు. డి. పి. ఎ. పి. వారు ప్రొవైడ్ చేశారు. ఇప్పుడు యివ్వము అంటున్నారు ఏ కారణము వల్ల ఆపారో తెలియదు దానిని తెలుసుకొని ఎగ్జామిన్ చేస్తాను. ఒంగోలు కేటిల్‌కి సంబంధించి ఒక సెమినార్ ఈ నెల 14, 15 తేదీలలో గుంటూరులో జరిగింది 6 జిల్లాలవారు సమావేశ

మయినారు. 400 స్పెసీస్ వచ్చాయి. బెస్టు ఒంగోల్ బ్రీడ్‌కి ప్రైజ్ యిచ్చారు, విదేశాలనుంచి వచ్చారు. కొంతమంది శాస్త్రజ్ఞుల రికమెండేషన్స్ వచ్చాయి.
6-50 p. m. ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని ఒంగోలు పశువుల అభివృద్ధి గురించి పరిశీలన చేస్తాము. ఇంకొకటి, చెన్నమల్లప్పగారు ధవరాజు గారు పశువుల హాస్పిటల్సు విషయము చెప్పారు. నిజమే, వారు రిప్రజంటు చేశారు అయితే పశువుల హాస్పిటల్స్ స్థాపించడానికి కొన్ని నార్మ్స్ వున్నవి. వారు చాలా రోజుల నుండి అడుగుతున్నారు, ఇంకా కొన్ని రిప్రజంటేషన్సు కూడ వచ్చినవి. అవి అన్ని కూడ యీ సంవత్సరం దృష్టిలో వుంచుకొని, యీ రెండే గాకుండా వేరే హాస్పిటల్స్ స్థాపించాలంటే, వెటర్నరీ రూరల్ లైవ్ స్టాక్ యూనిట్సు స్థాపించాలంటే ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి స్థాపిస్తుందని మనవి చేస్తున్నాను.

ఇక డేరీ డెవలప్‌మెంటుకు సంబంధించి కొన్ని విషయాలు మనవి చేస్తాను. డేరీ డెవలప్‌మెంట్ ఒక కమర్షియల్ ఆర్గనైజేషనే గాకుండా ఒక సోషల్ ఆర్గనైజేషన్ కూడ. కమర్షియల్ యాస్పెక్టు కూడ దానికి వుండాలి. ఎంతో దూరమునుండి ట్రైబల్ ఏరియాస్ నుండి తీసుకురావడానికి ఎక్కువ ట్రాన్సుపోర్టు చార్జెస్‌ను కార్పొరేషను భరిస్తుంది. అన్ ఎకనామికల్ రూట్సు, చిల్లింగ్ అండ్ కూలింగ్ సెంటర్సు వున్నవి. 39 యూనిట్సు వున్నవి. 84 లక్షలు కార్పొరేషనుకు ప్రతి సంవత్సరం నష్టం వస్తున్నది. ఏమైనా దానికి 78–79లో ఓవర్ హెడ్ చార్జెస్ రు. 1–13 పైసలు వుంటే యిప్పుడు 79–80 లో రు. 1–08 లు ఓవర్ హెడ్ చార్జెస్ వస్తున్నవి. అయిదు పైసలు తక్కువ అయినవి. మిల్క్ ప్రొక్యూర్‌మెంటు 74 లో ఎప్పుడైతే కార్పొరేషనుకు అప్పజెప్పబడిందో 82 లక్షల లీటర్సు అవుతూ వుండేదో యిప్పుడు 1500 లక్షల లీటర్సు అవుతుంది. బఫెల్లో మిల్కు కౌ మిల్కు ఒకే రేటుకు యివ్వడం వల్ల కార్పొరేషనుకు నష్టం జరుగుతున్నది. ఉత్పత్తిదారులు రెమ్యునిరేటివ్ ప్రయిస్ దొరకడం లేదని ఆందోళన చేస్తున్నారు. నిజమే. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. నాలుగైదు జిల్లాలకు సంబంధించిన ప్రొడ్యూసర్సు కార్పొరేషను దగ్గర మరి ఎనిమిది రోజుల క్రితం ముఖ్యమంత్రిగారిని కలుసుకొని వారి ఆందోళనను వ్యక్తపరిచారు. దాని గురించి ఒక కమిటీని ఏర్పాటు చేశాము. కమిటీవారు నిర్ణయం తీసుకున్న తరువాత ప్రొడ్యూసర్సుతో కన్సల్ట్ చేసి యీ నెలాఖరులోగా ఏప్రిల్ ఒకటవ తేదీ లోపల ఏదైనా నిర్ణయానికి వస్తామని మనవి చేస్తున్నాను, రేటు నిర్ణయం ఫిక్స్ చేసి ఎనౌన్సు చేస్తామని మనవి చేస్తున్నాను. మిల్క్‌కు రు. 2-70 లు కంజ్యూమర్సునుండి కలక్టు చేస్తున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. పట్టణాలలో రు. 2–20 లే కలక్టు చేస్తున్నాము. ఓంకార్ గారు చెప్పారు. డైరక్టర్సు ఆఫ్ బోర్డు ఆఫ్. ఎ.పి.డి.డి.సి. చైర్మనుగా డిస్ట్రిక్టులో ప్రిసైడ్ చేస్తున్నారని. అది వున్నట్లు నాకు తెలిసింది. That will be dispensed with అది కాకుండా చూస్తాము. ఇకముందు అది జరగదని మనవి

చేస్తున్నాను. ఇంకొక సూచన చేశారు. లాంగ్ స్టాండింగ్ డిమాండ్స్ ఆఫ్ ది వర్కర్స్ సెటిల్ చేయమని చెప్పారు. డి. డి. సి మేనేజింగ్ డైరక్టరుగారికి చెప్పి తొందరగా చేయమని చెబుతాను. అన్ రికగ్నైజ్డు యూనియన్సుతో చర్చించాలని అన్నారు. డిమాండ్స్ పెట్టినప్పుడు వారినికూడ యిన్వయిట్ చేసి వారి డిమాండ్సు గురించి మాట్లాడాలని కూడ చెబుతున్నాను. అంతేగాకుండా Dairy Development Corporation is manufacturing 30,000 tonnes of Milk products. ఆ మిల్క్ ప్రొడక్ట్సును అమ్ముతుంది. దాని మీద పది పైసలు కిలోకు సబ్సిడియిస్తున్నది. డేరీ డెవలప్ మెంట్ యిలాంటి కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నది. అందుకని వారిచ్చిన కట్ మోషన్సును వుపసంహరించుకొని యీ డిమాండును ఏకగ్రీవంగా పాసు చేయాలని కోరుతున్నాను

శ్రీ జి. మల్లిఖార్జున రావు:— తాలూకా హెడ్ క్వార్టర్సులో పశువుల అసుపత్రులున్నవి డాక్టర్సు వున్నారు గాని కాంపౌడర్సు లేరు. కాంపౌండర్స్‌ను వేయడానికి ప్రయత్నం చేస్తారా? ఇంకా హాస్పటల్స్‌ను ఎక్కువ చేసి గ్రామాలలో పశువైద్యం ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. సుబ్బయ్య:— పాలవుత్పత్తి పాలవిప్లవం రావాలనుకున్నప్పుడు 5.5 వెన్న వున్నపుడు రు 2.80 లు యివ్వాలని చెప్పి పాల వుత్పత్తిదారులు డిమాండు పెట్టగా మనవద్ద రెండున్నర రూపాయలు వసూలు చేస్తున్నారు. వారికి రు. 2.80 లు యివ్వకపోతే వారు వుత్పత్తి ఎట్లా చేస్తారు? ప్రభుత్వం తప్పని సరిగా 5.5 వెన్న వున్న పాలకు రు. 2.80 లు యిస్తుందా? అలాగే పశుగ్రాసానికి సబ్సిడి యివ్వాలనే దాని విషయమై ఏమి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ డి. చిన్నమల్లయ్య:— ఆర్. ఎల్. ఎస్. యూనిట్సులో ఇంద్రియాన్ని సరఫరా చేయుడం లేదు. దానిని సరఫరా చేయడానికి కట్టుదిట్టమైనటువంటి చర్య తీసుకుంటారా? కాంపౌండర్స్‌ను యిచ్చారు గాని అటెండర్స్‌ను యివ్వలేదు. దాని గురించి చర్య తీసుకుంటారా?

శ్రీ వి. రంగారావు:— ఇది జాతి సమస్య. కొన్న పాల నుండి వెన్న తీసి అమ్ముతున్నారు. దాని వల్ల జాతి నిర్వీర్యం అయిపోతుంది. పాలను కొన్న విధంగానే అమ్ముతారా? లేకపోతే జాతిని నిర్వీర్యం చేస్తారా?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:— మంత్రిగారు చాలా చోట్ల బిల్డింగ్సు కట్టమని ప్రజలు చేవన్ను వస్తున్నాయన్నారు. 50,60 వేలు వెచ్చించి కట్టిన చోట కూడా మెసెంజర్స్, అటెండర్స్ లేరు. దానికి సంబంధించిన ఫైలు మూడు నాలుగు సంవత్సరాల నుండి పెండింగులో వుంది. మెసెంజర్స్‌ను అటెండర్స్‌ను ఎపాయింట్ చేయడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ బి. రామారావు:— వెటర్నరీ హాస్పటల్స్‌లో సప్లయి చేసే మందులకు టెండర్స్ పిలిచి చేస్తున్నారా? దాని మీద డ్రగ్ యిన్‌స్పెక్టర్స్ వున్నారా?

శ్రీ జయరాములు :—ఐ. సి. డి. ప్రోగ్రాం క్రింద హాస్పిటల్స్ యిస్తామన్నారు, అవి ఎప్పుడు యిస్తారు?

శ్రీ యస్. శ్రీపతిరావు :—ఇది వరకు బ్లాకు హెడ్ క్వార్టర్సులో ఫుల్ ఫ్లెడ్జుడ్ హాస్పటల్స్ వుండేవి. డాక్టరు వుండేవాడు, ఈ స్కీము ప్రకారము అతనిని తీసివేసి కాంపౌండరును పెడుతున్నారు. డాక్టరుకు క్వార్టర్సు వున్నవి. అటువంటి స్థలాల్లో తిరిగి డాక్టర్స్‌ను వేయాలని నిర్ణయించేస్తారా?

శ్రీ బి రాందేవ్:— ఇప్పుడు 3,880 ఇన్స్టిట్యూషన్సు వున్నవి. క్రీఅర్గనైజేషన్‌కు ముందు 3000 వున్నవి. 800 ఎక్కువ అయినవి. ఒక యిన్‌స్టిట్యూషన్‌కు ఒకరే వుండాలి. డాక్టరు గాని కాంపౌండర్ గాని, ఇది ఆర్గనైజేషనులో జరిగింది, మళ్లీ రెవ్యూ చేస్తున్నాము. కాంపౌండర్ వున్న చోట అటెండర్ వుండాలనేది ఆలోచన చేస్తున్నాము. అది తొందరగా నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. శ్రీ శోభనాద్రీశ్వరరావుగారు కాంపౌండర్సు గురించి చెప్పారు. దాని విషయం లోచించి చర్య తీసుకుంటాము.

శ్రీ వి. రంగారావు:—నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. రైతుల దగ్గరనుంచి పాలు తీసుకొని దానినుంచి వెన్న తీసి ప్రజలకు అమ్ముతున్నారు. దానివల్ల పిల్లలకు కాళ్ళలో సత్తువ తగ్గిపోతున్నది. కాబట్టి జాతిని దృష్టిలో ఉంచుకొని రైతుల దగ్గర నుంచి ఏవిధంగా పాలు తీసుకుంటున్నారో అదేవిధంగా ఆ పాలను ప్రజలకు అందజేస్తారా?

7-00 p. m. శ్రీ బి. రాందేవ్ :—ఆ విధంగా చేస్తే ఖర్చులు ఎవరు భరిస్తారు.

చైర్మన్:—వారు మంచి పాలు సప్లయి చేయాలని అంటున్నారు.

శ్రీ బి. రాందేవ్ :— మేము సప్లయి చేసే పాలు మంచివి కావని ఎవరూ కంప్లయింటు చేయలేదు.

శ్రీ వి రంగారావు:—ఇప్పుడు వెన్న తీసి మీరు పాలు అమ్ముతున్నారు. వెన్న తీయకుండా అమ్మాలని కోరుతున్నాను. జాతియొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెన్న తీయకుండా అమ్మాలి. పాలలో నీళ్లు కలిపి అమ్మితే మీరు పట్టుకొని వెయ్యిరూపాయలు జరిమానా, 6 మాసాలు జైలు శిక్ష విధిస్తున్నారు. వెన్న తీసి అమ్ముతున్న మిమ్ములను ఏమి చేయాలి?

శ్రీ బి. రాందేవ్ :—6% ఫ్యాట్ ఉండదు. 3.1% ఉంటే సబ్‌స్టాండర్డు కాదు.

శ్రీ బి. నారాయణస్వామి:—పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. కనుక కనీసం ఆ ఫీడ్‌కు అయినా సబ్సిడీ ఇస్తారా?

Sri B. Ramdev:—For feed, we are giving 10 ps. per K. G. as subsidy.

For failure in providng the Agriculturist with a fair price for his produce.

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

For failing to acheive production targets in Food grains, Mesta Tobacco and Sugar cane

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

For failing in implementing the Soil Conservation Programme in right earnest.

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

వ్యవసాయ విస్తారాణాధికార్లను ప్రతి సంవత్సరం కి. 4 గ్రామాలు ఒక్కొక్కరికి కేటాయించి వ్యవసాయం అభివృద్ధి చెందునట్లు చేయకుండా కేవలం క్లరికల్ జాబ్ మాత్రమే వారితో చేయిస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా -

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

వరంగల్ జిల్లా పర్కాలలో రెవిన్యు డివిజన్ ఏర్పాటు జరిగి 2 సం, లు అయినప్పటికి ఈ వ్యవసాయము డిపార్టుమెంటు యొక్క డివిజన్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా -

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

వరంగల్ జిల్లా పర్కాల తాలూకాలో కల్తీ ఎరువులు, కల్తీ క్రిమిసంహారక మందులు అమ్ముచున్నట్లుగా వ్యవసాయ అధికారులకు పట్టించినప్పటికి వ్యాపారస్థులపై కేసు పెట్టనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 94,28,30,000 for Agriculture by Rs. 100.

ఇందుర్తి నియోజకవర్గములోని పంటల రక్షణకుగాను పాతబావులలో బండలు తొలగించుటకు, లేదా రిగ్గువేసి భూగర్భజలాలను పైకి తీయుటకు, పూడికలు తీయుటకు తగిన లోన్‌లు లేదా గ్రాంట్లు మంజూరు ఇవ్వనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 13,36,16,000 for Animal Husbandry by Rs. 100.

No adequate medical facilities are provided to animals in the rural area in general and the tribal areas in particular. No effective steps are taken to expand the growth of high breed animals speadily.

To reduce the allotment of Rs. 13,36,16,000 for Animal Husbandry by Rs. 100.

వరంగల్ జిల్లా పర్కాల తాలూకాలోని పర్కాల మినహాయించి మిగతా సబ్ సెంటర్సులో పశుగణాభివృద్ధి, కృత్రిమగర్భోత్పత్తి కేంద్రములు స్థాపించి నందుకు నిరసనగా–

To reduce the allotment of Rs. 13,36,16,000 for Animal Husbandry by Rs. 100.

వరంగల్ జిల్లా పర్కాల తాలూకాకు 500 కోళ్ల పెంపకము, 1000 కోళ్ల పెంపకమునకు సబ్సిడి ఇచ్చు విధానము లేనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 13,36,16,000 for animal Husbandry by Rs. 100.

ఇందుర్తి, రామవరం గ్రామాలలో ఆర్ వై.ఎల్.సబ్ సెంటర్లను నెలకొల్ప లేనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 1,00,00,000 for Dairy Development by Rs. 100.

Overhead charges have abnormally been increased. No remunerative price to the milk producer is given and to consumer it is being sold at abnormal rate.

To reduce the allotment of Rs.1,00,00,000 for Dairy Development by Rs. 00.

For failing in providing Semen free of cost for Dairy Development in the State.

To reduce the allotment of Rs.1,00,00,000 for Dairy Development by Rs.100.

సేకరణవద్ద ఉత్పత్తిదారుకు ఇస్తున్న రేటుకు వాడకందారుకు ఇస్తున్న రేటుకు మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించకుండా ఇద్దరినీ నష్ట పరుస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా–

To reduce the allotment of Rs.1,00,00.000 for Dairy Development by Rs.100.

వరంగల్‌లో పర్కాల తాలూకాలో పాల శీతలీకరణ కేంద్రమును పర్కాలలో నేటి వరకు స్థాపించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,12,74,000 for Fisheries by Rs.100.

No adequate modern boats and nets were supplied to fisherman in the costal area. No effective steps are taken to ensure protection to the profession of fisherman in the plain areas by raising the production of fish in sufficient quantity.

To reduce the allotment of Rs.7,12,74.000 for Fisheries by Rs. 100.

For failing to provide a fishing harbour north of Vishkahapatnam in the State.

To reduce the allotment of Rs 7, 12, 74, 000/—for Fisheries by Rs. 100.

For failing in the Supply of Nyolon Yarn to Marine Fishermen in the State

To reduce the allotment of Rs.7,12,74,000-for Fisheries by Rs.100.

For failing in the acquistion of Deep Sea Fishing Trawlers and promoting this technique in the State.

To reduce the allotment of Rs. 7, 12, 74, 000 for Fisheries by Rs.100.

For failing to provide adequate Fisheries Training Institutes in the State.

To reduce the allotment of Rs. 19,25,37,000 for Forests by Rs. 100.

15 Paise wage rate for each bundle of beedi leaves contain 100 leaves has not been fixed. Harassment on tribals is being continued unabatedly. Cultivated lands of tribals are being included in the reserved forest while large scale destruction of forests by contractors and landlords is being allowed for peculiary benefits.

To reduce the allotment of Rs. 19,25,37,000 for Forests by Rs. 100.

For failing in arresting the deforestation which is taking place in the State.

To reduce the allotment of Rs. 19,25.37,000 for Forests by Rs. 100.

అప్పరాజుంపెల్లి గ్రామము, తాలూకా మహబూబాబాద్, జిల్లా వరంగల్ కోయవారి భూములు (పట్టా) అటవీ శాఖవారు తీసుకొని వేల రూపాయల చెకు కర్ర అమ్ముకొని, ఏలాంటి నష్టపరిహారము రూపాయలు కాని భూమి కాని ఇవ్వక పోవడం గురించి-

To reduce the allotment of Rs. 19,25,37,000 for Forest by Rs. 100.

వరంగల్ జిల్లాలో గత 6 మాసముల నుండి వంట చెరుకును బహిరంగ వేలము వేయునందుకు, దాని వలన వంట చెరుకు ధర విపరీతముగా (2 నుండి 4 రూపాయల వరకు టన్నుకు) పెరిగినందుకు నిరసనగా—

The cu motions were lost.

Chairman: Now the question is

That the Government be granted a sum not exceeding Rs.43,81,14, 800 under Demand No. XXXIII- Cooperation.

That the Government be granted a sum not exceeding Rs. 19,25,37,000 under Demand No. XXXIX - Forests.

That the Government be granted a sum not exceed ig Rs. 14,28,3 ,000 under Demand No. XXXIVI Agriculture.

That the Government be granted a sum not exceeding Rs. 13,36, 6,000 under Demand No. XXXVI—Annimal Husbandry.

That the Government be granted a sum not exceeding Rs. 100,00,000 under Demand No. XXXVII - Dairy Development.

That the Government be granted a sum not exceeding Rs. 7,12,74,000 under Demand No. XXXVIII – Fisheries.

·10 p. m. The motions were adopted and the demands were granted.

Chairman:—the House now stands adjourned to meet again at 9.00 A.M. on 19th March, 1981.

(The House then adjourned to meet again at 9.00 A.M. on Friday the 19th March. 1981.)